REGISTER No. M. 111.. చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిప్రతిక 1-కి 0-1-6.

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపఁబడును

Post Box No. 212. Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 27-వ తేదీ సోమవారము
MADRAS, MONDAY, 27th JANUARY 1930.
శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస బహుళ త్రయోదశి

సంచిక ౨౫౦ No. 250

ప్రతికూలురగు భారతీయులకు

గాంధిమహాత్ముని ప్రత్యుత్తరము

రాజప్రతినిధితో రాయబారములకు భంగపరచినవాడను నేనేయని మీరు వాలించియుందురుగాన నాపైని మీరు ఉగ్రులగ్రస్తులై యున్నారని నే నెరుగుదును. దానిని నేను విశ్వస్తము చేసితినని మీరు తలంచెదరు. నే నటుల వేసియుండినచో ఆటుల నిర్బంధింపబడుటవలననే నే నటులచేసితిని. వారితో కలిసి రాజప్రతినిధికడకువెళ్లు నాకిష్టము లేదు గాని [illegible] బలికలదను నపోహమువలననే వారు నన్ను కోరిరి. నేనువెళ్లి నా వ్యాపారములను ప్రేరగనమునరించి మాటలాడితిని. ఆ పరమాత్ముని [illegible] పూర్వకముగా వానిని నెరవేర్చుటకును ఆ సర్వేశ్వరుడు నాకల్పమును శక్తి నొసంగియుండుటవలననే నే నెనుమాత్రముగనైన దేశసేవను చేయగలుగుచున్నాను. ఇక నీవ యసులో నాహృదయంతర్వర్తి ఆజ్ఞలనుగాక మరియొకరి ఆజ్ఞలను నేను పాటింపవలెనని మీ రంతమాత్రమును కోరజాలరు.

ఇంతవరకు నేను పండిత మోతీలాలుగారును చేసిన అతిరాకపెట్టిన కాంగ్రెసు మహాసభవారి ఆజ్ఞలను మేమతిక్రమింపలేదు. ఢిల్లీలో నాయకులందరును కలిసి చేసిన విఖ్యాతమగు ప్రకటనకు విరుద్ధముగా మేము వర్తింపలేదు. ఆ ప్రకటనలో తెలుపబడిన షరతులకు కాంగ్రెసువారందరును బాధ్యులు కావలసినదే. అతి ముఖ్యమగు వధినిజేకత స్వాతంత్ర్యమను స్థాపైనను నేను రాయబారములను భంగపరుపవలసి వచ్చినది. నే నవలంబించినదే సరియైనపద్ధతి దీనివలన దేశమునకు మేలే కలిగిన దనియూడ నేను శంకలేకుండ తెలుపగలను.

బ్రిటిషు మంత్రివర్గమువారు సదుద్దేశముతో కలిగియున్న చో రౌండుటేబిలు సభలో కాంగ్రెసువారు పాలుగొనకపో యినంతమాత్రమున చుట్టి [illegible] దరను నిరభ్యంతరముగా వెళ్లవచ్చును. సంపూర్ణ స్వరాజ్య దృశ్యంనుండి చూచెనువారికిగూడనది దర్శనీయము గనే యున్నచో కాంగ్రెసువారుగూడ తప్పక లొంగిపోయెదరు. అమూల్యములగు ఆటవస్తువుల నిచ్చినంతమాత్రమునకే మురిసి పోయెడు కాలము గడచిపోయినది ఇప్పుడు ఘనప్రదమైన వానికే భారతదేశము కోరుచున్నది

1 బ్రిటిషువారి విజృంభణము తొలగవలెను.

2. బ్రిటిషువారి ధనహరణ మంతరించవలెను.

3. భారతదేశము భరించుట కలవిగానంత దుర్భరవ్యయముతో కూడిన బ్రిటిషు పరిపాలన మెన్నడో కాదు- నేడే- ముగియవలెను.

దేశమునం దిందులకు తగిన పరిస్థితులను కలుగజేసికొని [illegible] భావించుచున్నాము. బ్రిటిషు నియోజకుల కొరకు ఉద్దేశము భారతీయ కృషికులు దరిద్రులగు అర్థము నిచ్చునట్టి రాష్ట్రీయ పరిభాషకలవ భారతదేశము నాశ్నటికిని స్వరాజ్యము లభింపదు. సామ్రాజ్య మంత్రివర్గము దని బ్రిటిషువారు గ్రహింపవలెను. మన ఆశయము కొనసాగించుటకు తగినశక్తిని మనలో మనము కలుగజేసికొనినగాని [illegible] గ్రహింపజాలరు. ఆంగ్లేయులు అనుభవించుచున్న స్వాతంత్ర్యము వారికి సులభముగా లభించలేదు దీనిని బడయుటకు వారు మితిలేని త్యాగముల నొనరించియున్నారు కావున నట్టి మహాత్యాగములను చేయగలవారిని మాత్రమే వారు గౌరవించెదరు. కావున నిజముగ రౌండుటేబిలుసభ మనలో మనకు ఆశాభావమే కాని వారికిని మనకును కాదు.

కావున ప్రతికూలురగు భారతీయులు సంపూర్ణస్వరాజ్య తీర్మానము కాంగ్రెసువారు లేపాయిన పొరపాటుగాని, అయినను వారు దాని నాశ్రయించిపట్టినదేగాని యెంతమాత్రము ద్వేషించుటకు వీలులేదు

ఈ కొనసాగించుటను గురించి అధికారులు ఆక్షేపణ కలదు గాని సంపూర్ణస్వరాజ్య తీర్మానమునుగూర్చి [illegible] నీకి సాధ్యమగునట్లు చిన్నపాటి చేయుచు పొందుటకై కష్టంచు సాధింపవలయునని యేల కోరదగు? కాంగ్రెసు మహాసభలో సంపూర్ణ స్వరాజ్య తీర్మాన మామోదింపబడిన పిమ్మట కాంగ్రెసువారు చేరుట మూడుమూర్తి పూర్ణందరులు. ఇది వట్టి బూటకపు గాదు. ఇది ఈ తరములవారి ప్రజ్ఞలు కావు. ఇది బుద్ధిశాలులకోరికగను నిశ్చితముగను కాంగ్రె

ను మన స్వత్వమున్నదని కలిగింపబడిన మార్పు. కావున స్వాతంత్ర్యమును బడయుటకు తగినసాధనములను నిర్ణయించుటకు ప్రతిపక్షులును సేనకూడ బాధ్యులమే.

దేశమునందు దౌర్జన్యపద్ధతుల నవలంబింపగోరెడు పక్షమొకటి కలదన్న సంగతి నిరాకరింపశక్యము లేదు. మనలో శ్రేష్ఠులగు వారిలో నత్యంత నిరాడంబర దేశభక్తులలో దౌర్జన్యపక్షమువారు కొందరును లేకపోరు. త్యాగముల నొనరించుటలో వారు మనలను మించిపోయియున్నారు. ధైర్యసాహసములలో వారికి మరెవ్వరును సాటిరారు. వారిపక్షమున నానాటికి బలము పెరుగుచున్నదేగాని తరుగుటలేదు. తూలు మాటలతో వారిని నిందించుట కిది సమయముగాదు. వారి త్యాగములవలన వారికి నమ్మకము కలుగుటయు, బద్ధమైన దేశమున చాలమంది వట్టి వాగాడంబరములవలనే దేశభక్తులనిపించుకొనుచున్నారని నేనెరుగుదును. అట్టి దేశభక్తినిగూర్చి నే నిప్పుడు మాటలాడను. ఎట్టి త్యాగమునకైనను సిద్ధపడి దేశమును దాస్యమునుండి తొలగించితీరవలెనను దృఢసంకల్పముతో మానవమాత్రవహించి రహస్యముగా పనిచేయుచున్న యువజనులను (వారిలో కొందరు స్త్రీలుకూడ-కలరని నే నెరుగుదును) గూర్చియే నేను మాటాడుచున్నాను. వారికి భక్తి నేను మనఃపూర్వకముగా ప్రశంసించెదను, ఆరాధించెదను. కాని వారి పద్ధతి యందు నాకు లేశమైనను నమ్మకము లేదు. నేను స్థిరగ్రహీతమువను వారదృఢగ్రహీతమువను యున్నాను. నా పద్ధతికిని వారి పద్ధతికిని స్వర్గనరకముల కున్నంత భేదమున్నది.

దౌర్జన్యమువలన భారతదేశమున కెన్నటికిని స్వాతంత్ర్యము లభింపదు

వారిపద్ధతివలన వారు గ్రహింపగలిగిన దానికంటె మహా ఎక్కువ హింసాకాండ యగునని నే నుచితముగ చెప్పగలను. దానికంటెను కూడ కేవలము వట్టి కొద్దిమంది దౌర్జన్యపద్ధతుల వలన మనదేశమునకు కలిగియున్నదని నాకు గట్టినమ్మకము కలదు. వారి దౌర్జన్యపద్ధతివలననే యీ మాత్రము సంస్కరణములైన మనకు లభించినవిగాని లేకున్న నవికూడ లభించియుండవని వారనుకొన్నారుగదా. వానిని వారు బాగుగా పరీక్షించెదరుగాక. వారి ప్రయోజకత్వమువలననే మనకివి లభించినవని వాదించుటకు మనమంగీకరించినను దేశము వానికియ్యగల మూల్యముకంటె వేయిరెట్లధికముగానే వానికొరకిచ్చినది. కాని ఆపక్షమువారిలో మేటి నాయకులు చేయుటకు సంసిద్ధులైయున్న త్యాగముతో సమానముగ త్యాగము చేయుటకు తగిన అవకాశము గల విధానము నే మనముకూడ సిద్ధపరిచితిమను నమ్మకము వారికి కలిగిననేగాని యట్టి సహేతుకములగు సమాధానములుగూడ వారు చెవిని బెట్టరనిత్తును. మన ప్రసంగములవలనను వ్యాసములవలనను సభలవలనను వారు తమ పద్ధతులను త్యజింపరు. వారి నాకర్షింపగలశక్తి కొంతవరకైన కార్యక్రమమునకే కలుగునుగాని మరి దేనికిని లేదు. వారి నాకర్షింపగలిగినదై యుండియు, అహింసా ప్రధానమే యగు విధానము సాత్త్విక నిరోధ మొక్కటియే కలదు. దేశమున అలముకొనియున్న అరాజకమునుండియును రహస్యదౌర్జన్యకృత్యములనుండియును దేశమును కాపాడజాలినది సాత్త్విక నిరోధమొక్కటియే అని నేను దృఢముగా నమ్ముచున్నాను. సాత్త్విక నిరోధముగూడ విఫలమగుటయును తత్కారణమున దౌర్జన్యవిధానము మరింత శీఘ్రముగనే ప్రారంభమగుటయును గూడ జరుగవచ్చునని నే నెరుగుదును. ఒకవేళ అటుల జరిగినను గూడ పరాజయము సాత్త్వికనిరోధమునకంతమాత్రమును కాదు. సాత్త్విక నిరోధము నవలంబింపబూనినవారికి దానియందు గట్టినమ్మకము లేకపోవుటవలన కలిగెడు అశక్తతవలననే దానికి పరాజయము కలుగును. ఈ సమాధానము కాంగ్రెసుకు యిప్పుడు ప్రతికూలురగు వారికి రుచింపకపోవచ్చును. అది అటులనే జరిగినచో నేను చాల చింతిల్లెదను. అది వారికి రుచింపకపోయినను నేను సద్భావముతోనే పనిచేయుచున్నానని వారంగీకరింతురుగాక.

దౌర్జన్యమునకిక మన మెంతమాత్రమును భయపడరాదు. దౌర్జన్యరాకము లిప్పుడు మనలను దృఢముగా బంధించియుంచలేదా? మనము ప్రశంసించుచున్న శాంతి కేవలము భ్రాంతియే. అన్నవస్త్రములకు లేక నిరాహారము ననుభవించు కోట్లకొలది ప్రజలను బలిగొనుచున్నది. మనము కోరిన స్వాతంత్ర్యమునకీ శాంతి పైన మనము బడయగలుగుచున్నాము. నిర్బంధ నిరంతర నిరాహార వ్యథవలన కోట్లకొలది భారతీయులు చిరకాలము దుర్భర సంతాపము ననుభవించి మృతినొందుచున్నదియును ప్రతిపక్షులు సరిగా గ్రహింపకలిగినచో యీ దారుణ బాధను తొలగించుటకు వారు అరాజకమును మాత్రమేగాక అంతకంటెను దారుణమగు పద్ధతుల నవలంబించ

దవలంబించుట కెంతమాత్రమును జంకరు. దేశ సంపదను హరించుటయే ప్రధానముగాగల యీ ప్రభుత్వవిధానము తొలగిననేగాని యీ దారుణ వ్యథ తొలగదు. బ్రిటిషువారి పరిపాలనమున ప్రజల స్థితిలో క్రమక్రమముగ నత్యల్పమైన అభివృద్ధి యైనను కలుగుచున్నదని నమ్మకముకూడ కలిగియుండినచో నేను ఓరిమితో వేచియుండుట కట్టి యభ్యంతరము లేదు. కాని వారి స్థితి నానాటికి మరింత అధ్వాన్నమగుచున్నదేగాని యీ మాత్రమైన నభివృద్ధి నొందుట లేదను విషయ మందరికిని విదితమే. ఈ విషయము నెరిగియుండియును అరాజకమును గూర్చి సేయికోని భయమును కలిగించుకొని అరాజకమును నిరోధించుటకేగాక నిరాకరించుటకును పనిని దేనిని చేయక యిట్లుండుటకంటె పాపకృత్యము మరేదికలదు? (యంగు యిండియా 23-1-30)

మదరాసు మార్కెట్టు రిపోర్టు

(27-1-30)

సీమబవులి దినుసులు

ఇదునని గజముల పీస్ ధరలు రు.అ.పై

గ్లాస్కోమల్లు:—"మంగినమార్కు" 22 × 22 (బి) రు 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 22 × 22 (బి) రు 7-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 22 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "ఆమెజాను" 22 + 22 (బి) రు 7-11-0

నలువ:—"మంగిన" 22 + 22 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7-15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10-0 "సింహము, పాము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "ఆమెజాను" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-7-0.

అవస ల్లం:—1708 (నెట్) రు 12-0-0 1608 రు 11-8-0 1808 రు 10-10-0 నెం 4 రు 6-7-0 నెం 5 రు 7-8-0 78078 రు 7-9-0 టి. జె. 78 రు 7-10-0 గ్లాస్గో "9000" రు. 12-0-0.

నూలు

40 నెంబరు (సీమ 5 పా కట్టలు)—టాప్ రు 5-6-0 నలువ (రింX) చలువ (ఎనిటిక్రాస్) రు 5-15-0 నలువ(కాగరన్యర) రు 6-0-0 నలువ(గుస్తి) రు 6-4-0 చలువ (గ్రద్దజెండా) రు 6-0-0 పచ్చగుఱ్ఱము (ఎఱ్ఱ) రు 7-6-0 టి. రకే సిక్ స్టిక్ ఆనాని రు 8-6-0.

40 జపాను (పదిపౌనులకట్ట) అయిదు నక్షత్రములు గోల్డ్ బార్ రు 10-10-0. పెమలి రు

20 సీమ (5 పౌనులకట్టలు)— అడకకైర రు

కి. (ఎఱ్ఱ) "ఫాస్టీలుతల" మార్కు రు

కి రగుకారము రు 8-3-6 ఎర్రగడి కారము రు 7-10-0

పాల్లుకల్లు	రు 8-0-0
పెన్నిలు	రు 7-12-0
పిరాబుడ్డి	రు 8-0-0
తెల్ల "బంగారు"	రు 9-13-0
ఇండియా బ్రిటానియామార్కు తెల్ల	రు 9-13-0

2/64's Rs. 8-4-0. 2/81's రు. 12-12-0

ఇత్తడిరేకులు—(డిల్ పేక్)	రు 248-0-0
డిటో (గ్రూపాయక్)	రు 237-0-0
రాగిరేకు	రు 826-0-0
డిటో	రు

1 టెంటుపీపా వెల:—

కిల్ క పేక్ ("చెయ్యి") రు 11-2-0

జర్మను "స్టాగ్" రు జర్మను "టవర్" రు 9-8-0

చక్కెరమూటలయొక్క ధర:—

జావా "కవి" రు 23-15-0, ఫిబ్రవరి 23-13-0, మార్చి రు 23-12-0 ఏప్రెల్ రు 23-12-0

వేరుసెనగ నూనె

పీపాలలో రు 90

ఆముదము

(మిల్ డెలివరి) రు 99.

పదునుచేసినతోలు రతి 1-కి ధరలు

ఆవుతోలు(8 టు 9) "అశకంక్రీన్"	రు 0-14-0 టు 0-14-6
,, (తేలిక) ,,	రు 1-0-9 టు 1-1-4
,, (7-9) బెంగుళూరు	రు 0-14-6 టు 1-0-0
,, (తేలిక)	రు 1-1-8 టు 1-1-6
,, 6½ టు 8½ బెజవాడు	రు 0-14-6 టు 1-0-8
,, (6 టు 7½) విజయనగరము	రు 0-15-8 టు 1-0-6
,, (7 టు 7½) ఏలూరు	రు 0-15-1 టు 0-15-4
గేదతోలు	రు 0-9-8 టు 0-9-6
గొఱుమాదతోలు	రు 1-0-9 టు 1-1-6
ఆత్తుమాదతోలు	రు 1-9-6 టు 1-11-6
మేకతోలు (పదునుచేసినది) "ప్రైము"	రు 2-6-0 టు 2-8-6
,, ,, "మీడియము"	రు 2-5-0 టు 2-6-0
గొర్రెతోలు ,, "ప్రైము"	రు 2-10-0 టు 2-11-0
,, ,, "మీడియము"	రు 2-4-0 టు 2-7-0
,, ,, "మటివాడ మీడియము"	రు 2-0-0 టు 2-2-0

వెండి బంగారముల ధరలు

సవరను 1-కి (టోకుధర)	రు 18-5-11
బంగారము (ఇంగ్లీషుబార్) తులం 1-కి	రు 21-10-0
,, (మింటు బార్) ,,	రు 21-6-0
వెండి బార్ 100 తులములు	రు 49-8-0

ధర్మవరము

(స్వకీయవిలేఖరి)

యోగీశ్వరులు

జనవరి 24 — టి. వి. వెంకటరామ రాయా శాస్త్రులుగారు ఇచటికి విచ్చేసినప్పటినుండియు దేవపూజాదులవలనను, యోగశక్తి ప్రదర్శనమువలనను బురవాసుల శ్రద్ధాభక్తులను ఆకర్షించుచున్నారు. 19-1-30వ తేదీనుండియు నేటివరకు వీరు నిరాహారులై యున్నవారు. వీరు నివసించియున్న రామరావుగారి సత్రములో సదా జనులుండుటచేతను, వీరికి శిష్యులుగాని భక్తులుగాని వీరివెంటరాక వీరొక్కరే వచ్చియుండుటచేత నీ విషయమై యేలాటి సందేహమునకు ఆస్పదము లేదు. ఇన్ని దినములు నిరాహారులుగ నున్నను వీరేమాత్రము బలహీనులైనట్లు లేదు. ముఖ తేజస్సుగూడ నొకింతయు తగ్గక నిండుమిక్కిలి యొప్పుచున్నది. [illegible] (రెండుదినములు) సమాధిలోనుండిరి. సమాధిముగిసిన [illegible] నుండి వీరు ప్రతిసాయంకాలమున 6 గంటలకు క్రమముగా సంధ్యావందనము నిత్యకర్మములు యోగశక్తి అను సంకేతములపై సదుపన్యాసముల నిచ్చుచున్నారు. ఈయుపన్యాసము లందలియంశములు మున్ముందు వ్రాయబడును. ఉపన్యాసములలో వీరి వాగ్ధాటిని యటుండనిచ్చిన శాస్త్రములు వైదిక ప్రమాణములు [illegible] నిత్యసత్యములతో నిర్భీతిగ జెప్పెదరు. ఇట్లు చెప్పుటచే [illegible] కాని యున్నదున్నట్లు నిర్భీతిగ జెప్పుటచేత నేకా యథార్థము [illegible] మద్రాసునుండి వచ్చియున్న [illegible] శ్రీ ఎమ్. వెంకటరావుగారు ఉపన్యాసాగంధమున కొంతకాలమునుండి యొకప్పుడు [illegible] రీడింగ్ రూముల [illegible] ముపన్యసించుటకై [illegible] వీరు గూడ యోగీశ్వరులవారు చెప్పువంశములు ఆరోగ్యమునకు [illegible] యంశముల గమనించి యనుష్ఠానమునకు [illegible] ముఖ్యముగ [illegible] రోగాదులకు మందులుపయోగించి [illegible] విహీనులగుటకంటె ఆసనములనను ప్రాణాయామములను [illegible] యోగీశ్వరులవారి [illegible] వీరు భారతదేశమంతయు, బర్మా [illegible] దేశములోని [illegible] నుపదేశించియున్నారు. ఈ యంశముల [illegible] యోగ్యతాపత్రములు [illegible] కలవు. శ్రీ మోతీలాల్ నెహ్రూగారి కుమారులకును [illegible] శ్రీ చిత్తరంజనదాసు గారికిని స్వస్థత [illegible] యోగముద్వారా [illegible] చేసినట్లును [illegible] విచారించి తెలిసికొనవచ్చుననియు వీరు ఉపన్యాస సందర్భమున [illegible] వీరు ఇరువది నాలుగు [illegible] మైసూరునగరము ప్రక్కనున్న బెంగళూరిలో నివసించుచున్నారు. గృహస్థులు 16 సం॥ మొదలు 75 సం॥ ముల వయసుగల వారికి [illegible] సాధ్యమని వీరి దృఢాభిప్రాయము. అందులో గృహస్థుల [illegible] దీనికి [illegible] యోగశక్తి వ్యాపకమునకు [illegible] శాశ్వతముగా [illegible] స్థాపించి [illegible] బలము [illegible] దీని కై [illegible] సంపాదించియున్నారు. [illegible] భవనమును కట్టింపదలచి [illegible] చేయుచు అనంతపురమునకు వచ్చి [illegible] గూడ [illegible] స్థాపింప నిశ్చయించి, [illegible] వచ్చియున్నారు. అనంతపురములో [illegible] వీరికి [illegible] నిశ్చయించి యున్నవారు.

ప్రమాదము

[illegible] మీద నుండి పెనుగొండ స్టేషను [illegible], [illegible] కుంటకంటి [illegible] [illegible] బండి క్రిందబడి మరణించినట్లు తెలియుచున్నది.

ఉపన్యాసములు

అనంతపురమునుండి వచ్చిన ఎమ్. వెంకటరావుగారు మూడు రోజులనుండి ఎస్వర్ [illegible] రీడింగ్ రూములో "మరణము మరణానంతర [illegible]" అను నంశములు [illegible] ఉపన్యాసముల నొసగుచున్నారు. వీరి యుపన్యాసములు [illegible] శ్రోతలానందింపజేయుచున్నవి. [illegible] శ్రీ రావుగారు [illegible] 20-1-30వ తేదీన "విద్యార్థుల కర్తవ్యములు" అను నంశముపై సుబోధకముగ నుపన్యసించిరి.

నాట్యకళానుబంధము

ఆంధ్రనాటకరంగపూర్వాపరములు

జానపదుడగు నొకనటశేఖరుని యనుభవములు

(వి. యన్. రావు)

అచింత్యాద్భుతశక్తిసంపన్నుడును, సర్వోత్తముడు నగు శ్రీహరి అనంతజీవరాసులలోనుండి కొన్నిటిని మాత్రమే ప్రారబ్ధానుభవమునకు ప్రత్యేకించును. అతనిశక్తు లనంతములు, అతని మహిమ లనంతములు, అతని సంపద లనంతములు, అతని రూపము లనంతములు, అతని నామము లనంతములు. అతని అవతారము లనంతములు. అటులే అతని కధీనములై యున్న జీవరాసులునుగూడ అనంతములు. ప్రతి కల్పాదిని లేక ప్రతి సృష్ట్యాదిని ఈ జీవరాసులలో కొన్నిటిని నిరూపించి మీరు ప్రారబ్ధము ననుభవింపుడని ఆతడాజ్ఞాపించును. అదియే సృష్టి. వెంటనే వానికి భౌతికశరీరము లేర్పడును. జీవులన్నియు సహజముగా చిదాత్మకములే. వానికి జననమరణములు లేవు. అట్టి జీవుడు భౌతికశరీరమునందు ప్రవేశించుట యే జననము. మరల నా భౌతికశరీరమును విడిచి పోవుటయే మరణము. ఈ ప్రవేశనిర్గమనములు రెండును హరియాజ్ఞ ననుసరించియే జరుగుచుండును గాని జీవునకు కణమాత్రమైనను స్వాతంత్ర్యము లేదు. సృష్ట్యాదినుండి బ్రహ్మకల్పాంతమగు లోపల నొక జీవుడెన్నియో జన్మల నెత్తుచుండును. కల్పావసానమున ముక్తియోగ్యుడగు జీవుడు మోక్షమున కేగును. తమోయోగ్యుడు నరకమునకు బోవును. నిత్యసంసారి మరల చిద్రూపమున హరిసన్నిధియందు జీవరాసులలో కలియును.

ఈ కల్పమున ప్రారబ్ధము ననుభవించుటకు నియమింపబడిన జీవులలో నే నొకడను. ఇదివరకెన్ని జన్మముల నెత్తితినో ఇకముందెన్ని జన్మముల నెత్తవలెనో నాకు తెలియదుగాని ఈ సారిమాత్రము శ్రీహరి నాకు ఉత్తమజన్మనే యొసగెనని సంతసించుటకు నా కిప్పటికి కొంత ఆధారము కనబడుచున్నది. జీవోత్తముడును దేవోత్తముడును లక్ష్మీనారాయణులకు నిజపుత్రుడును పరమభక్తుడును, హరియనుగ్రహమున లక్ష్మీనారాయణుల యనంతరమున సర్వేశ్వరుడునగు శ్రీముఖ్యప్రాణ (వాయు) మూర్తికి సాక్షాత్ తృతీయావతార పురుషుడు. ప్రథమావతారము శ్రీమదాంజనేయమూర్తి ద్వితీయావతారము శ్రీభీమసేనమూర్తి, తృతీయావతారము శ్రీమన్మధ్వాచార్యులవారు) నగు శ్రీమదానందతీర్థ భగవత్పాదాచార్యులను వారిశిష్యులగు బ్రాహ్మణుల కుటుంబములో నా యదృష్టమున నాకీసారి జన్మములభించినది. ఈజన్మమున నాకు పితృపితామహాదులైనవారు జగద్గురు శ్రీమదానందతీర్థ భగవత్పాదాచార్యులవారి ఉపదేశములనే భక్తిపూర్వకముగ ననుసరించుచుండిరి. వారిలో నాపినతండ్రి బాల్యమున నా కుపన్యాసము నుపదేశించి భక్తిజ్ఞానవైరాగ్యబీజములను నాహృదయక్షేత్రమున నాటెను. కావున నీ జన్మమున నాకు మొదట తత్త్వభిక్ష యొసగినవాడా పూజ్యుడే. పరమగురుడు శ్రీ జ్ఞానరాయణ రూపాత్మకుడగు శ్రీమన్నారాయణుడే జగద్గురుడు. వాదిగురుడను శ్రీ పూర్ణ సర్వజ్ఞ శ్రీ మన్మధ్వాది బహుశాస్త్రకర్తలైన భాష్యకారులు శ్రీ మదానందతీర్థ భగవత్పాదాచార్యులవారే. ఈ జన్మమున నా జనకుడగు శ్రీ శ్రీనివాసరావుగారు మొదటి గురువు. ఉపనయనము చేసి గాయత్రి నుపదేశించిన శ్రీ మధ్వాచార్యశర్మగారు రెండవ గురువు. మధ్వమతసారమును బోధించిన పినతండ్రి మూడవ గురువు. విధివిధానముగ తప్తముద్రధారణ మొనరించి రామమంత్రము నుపదేశించిన శ్రీ సత్యధీర శ్రీభగవత్పాదాచార్యులవారు (పీఠ) శ్రీ ఉత్తరాదిపీఠమునందిప్పు డధిష్ఠితులై యున్న సత్యధ్యానులకు పూర్వాశ్రమమునందు తండ్రిగారు. శ్రీ సత్యధ్యానుల కాశ్రమమొసగి యా పీఠమున ప్రతిష్ఠించి బృందావనగతులైన శ్రీ సత్యజ్ఞానులను మధ్వపీఠమున ప్రతిష్ఠించినవారు సత్యధీరులే. నాల్గవ గురువు శాంతిసాగరాచార్యకమగ శ్రీమధ్వశాస్త్రము నుపదేశించి నాయింగ్లీషు (?) వత్సరములనుండి నా జీవితమును ధన్యమొనరించుచున్న మధ్వశ్రీ కాలసీ యదునాథాచార్యులవారైదవ గురువు. "తెలిసి యొకింత నేనెయెడ తృప్తుడనై కరిభంగి సర్వమున్ దెలిసితినంచు గర్వమతి గ్రాహించితి తొల్లి యుష్మదు! జ్ఞులమతులైనపండితులసన్నిధి నించుక బోధశాలినై! తెలియనివాడనై మెలగితిన్ గతమయ్యె నితాంత గర్వముల్" అను పద్యమునందలి అర్థమును నే నిప్పుడు సరిగా గ్రహింపగలిగితిని. నేటికైనను నాపై శ్రీహరి కిట్టి కటాక్షము జనించి ఉత్తమగురు సంసేవనమును, సాధుజనసంసర్గమును, నిరంతరసచ్ఛాస్త్ర శ్రవణమును, త్యాగధనుడగు యజమాని కొలువును ఉచితజ్ఞుడగు శాఖాధికారి పరిశీలనమును, గౌరవప్రదమగు సదుద్యోగమును సుఖజీవనమునకు తగిన వేతనమును, సోదరప్రేమ గల సహోద్యోగుల సాహచర్యమును, భక్తిజ్ఞానవైరాగ్యములు వృద్ధినొందుటకును తద్ద్వారా భవబంధవిముక్తియును నాకు కటాక్షించినందులకు నే నాపరమదయాళునకు చేయగలిగిన ప్రతికృతి భక్తిపూర్వకమగు నమస్కృతియే. నా ప్రస్తుతజన్మ ముత్తమమని నేను భావించుటకివియే నాకు గల ఆధారములు

శ్రీ కె. పి. రమణమూర్తిగారు

యౌవనులు, సుందరవిగ్రహులు, హిందూస్థానీ కర్ణాటక గానమునందు చక్కని ప్రవేశము గలవారు. వీరి కంఠస్వరము కోకిలాగానము ధిక్కరింపు అవ్యక్తమాధుర్యము కలిగి శ్రోతల తన్మయుల జేసినదై మను మోహిని యనుట యందును ప్రావీణ్యము గలవారు. చెన్నపురి ఆంధ్రనాటకసభయందును, ప్రస్తుత మాంధ్ర మహాసభయందును నాట్యశాఖకు చెందిన సభ్యులలో ముఖ్యులందొకరు. శ్రీ వల్లూరి జగన్నాథరావు గారితో కలసి గ్రామఫోను రికార్డులకు పాటలు నిచ్చియున్నారు

గోదావరి జిల్లాలో అమలాపురము తాలూకాలో నున్న ముక్తేశ్వరము రేవులో గ్రాప యనునొక జమీందారీగ్రామము నందే నేను మాతృగర్భమునుండి వెలువడితిని. అచట నాజనకుడా జమీందారువిషయమున కానేదారుడుగా నుండెను. నా బాల్యదశయంతయు నచటనే కడచినది. నేనా రెండవ వాడనై యుండగా నాజనకుడు నన్ను పవిత్రుని గావించెను. మరుసటి వత్సరమున నా పితరుడు పితృలోకమున కరుగుటచే పితృప్రార్థనము లొనర్చుటకు తగిన కర్మాధికారమునుగూడ నా బాల్యమునందే లభించినది. పిమ్మట నా పినతండ్రి నన్నును నాజనని యగు శ్రీ లక్ష్మీబాయమ్మను తనచెంత నిడుకొని నాకన్నవస్త్రముల నొసగుచు నాకు స్వధర్మానుష్ఠానమును లౌకికవిద్యనుగూడ నేర్పించెను. పిమ్మట నేను అమలాపురమునందలి హైస్కూలులో ఆంగ్లవిద్య నభ్యసింప నారంభించితిని. 1889 లో నప్పటి మిడిల్ స్కూలు పరీక్షలో కృతార్థుడనైతిని. అప్పుడే తొలిసారి నాటకమును చూచుట భాగ్యము నాకు లభించినది. నా మాతృశ్వశురిమ శ్రీ నరుసబాయమ్మయును మదీయ జ్యేష్ఠసోదరి శ్రీ లక్ష్మీనరసమ్మయు (పల్లాలమ్మ) యును భారత, భాగవత, రామాయణాది ఆంధ్రగ్రంథములను బాగుగా చదువగలిగియుండిరి. ప్రతిదినమును వారు మాయింట పురాణకాలక్షేప మొనరించుచుండిరి. ఆ గ్రామమునందలి కులస్త్రీలు పలువురువచ్చి వినుచుండిరి. కావున బాల్యమునందే నాకు భారతాదిగ్రంథములను వినుట కవకాశములభించినది. క్రమముగా నేనే చదువ నారంభించితిని. తెలియనిచోట నా పెదతల్లియో నా అక్కయో నా కర్థము చెప్పుచుండుటచే నా కపుడే కొంచెము భాషాజ్ఞాన మలవడినది. పిమ్మట అమలాపురమునందలి పాఠశాలలో నప్ప డాంధ్రోపాధ్యాయులుగా నుండిన బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు నాకుగల ఆంధ్రభాషాజ్ఞానమును వృద్ధినొందించి నాకు ఛందో వ్యాకరణాదులనుగూడ బోధించిరి. వారి అనుగ్రహమువలనే కవిత్వమునందుగూడ నాకభిరుచి కలిగినది. తొలిసారి పద్యము వ్రాయుమని నాకు వారాజ్ఞాపించినపుడు నాకది దుర్భరముగానే కనబడెను. వారి ఉపాలంభనములకు గురిగావలసి వచ్చునను భీతిచే నేను భారతమునందలి యొక కందపద్యమును సంగ్రహించి కొంతసవరించి వారికి సమర్పించితిని. నా అదృష్టవశమున వారు దీనిని గుర్తింపజాలకపోయిరి. నేను గ్రంథచౌర్యము నొనరించుట అదే మొదటిసారిమాత్రమే జరిగినది. పిమ్మట శ్రీ వారి అనుగ్రహమున పద్యములను వ్రాయగలశక్తి నా కలవడినది. నే నమలాపురమునకు రాకపూర్వమే ధార్వాడనాటక సమాజమువారు మహారాష్ట్రదేశమునుండి ఆంధ్రదేశమునకు వచ్చి హిందీభాషలో నాటకములను ప్రదర్శించియుండిరి గాని వానిని చూడగల అదృష్టము నాకు కలుగలేదు. నాజననము భావసంవత్సరము. అది హూణశకమున 1874-75 వత్సరమగును. జ్యేష్ఠమాసాంత్యదినముననో ఆషాఢమాసప్రథమదినముననో నేను జన్మించితిని గాని రాత్రియో పగలో నాకు సరిగా తెలియదు. ధార్వాడవా రాంధ్రదేశమునందమలాపురము వంటి చిన్నపట్టణములలో గూడ నాటకములు ప్రదర్శించియుండిరి. అపుడు తెరలు దిగుటయును లేచుటయునే ప్రేక్షకులను దిగ్భ్రమ నొందింప జాలియుండెను. ఆకసమునుండి దిగుట (వైకుంఠ-) పాతాళమునుండి లేచుట (నిట్టనిలువు) భయంకర రాక్షస వేషములు, రాక్షసుల నోటనుండి అగ్నిజ్వాలలు వెడలుట, రాక్షసవేషధారులు పసిబిడ్డల నెండెలివియున ట్లతిదారుణముగ గర్జించుట దేవదానవసమరములలో కడు లాఘవముతో రెండుచేతుల తోను కత్తులను త్రిప్పుచు జంట జంటలుగ వేషధారులు రంగస్థలమున కత్తిసాము నొనరించుట మున్నగు దానిని ఆంధ్రదేశీయు లిదివరకెన్నడును కనివిని యుండక పోవుటచే పరిసరగ్రామములనుండి ప్రజలు వేలకొలదిగ వచ్చి వారి నాటకములను చూచుచుండిరి. వారి భాష హిందీ మహారాష్ట్రపద మిశ్రిత మగుటచే నది ఆంధ్రులకు కొంచమైనను తెలియక పోయినను గూడ వారి నాటకములు ప్రజ లత్యధికముగనే పోవుచుండిరి. తత్పూర్వ మాంధ్రదేశమున నీ పద్ధతిగల నాటకములు లేనేలేవు. వీధి నాటకములు తోలుబొమ్మలు, భాగవతభామాక్రాంతమును, పగటివేషములు మున్నగునవి మాత్రమే జరుగుచుండెను. చాకలివారి కాగడాలు, పరంగిపోము తెరగుడ్డలును ధూపములు, తెరచాటునే అరచర పుబాతతోను గానము సామాన్యబడు కర్రనగలమోతతో సత్యభామన్పత్యము, కుంకరకొండని మోటుహాస్యము, మున్నగు వాటిని మాత్రమే ఆంధ్రులప్పటికి చూడగలిగియుండిరి. జాతీయమనబడు పంతులవేషము పఠానివేషము సాతానివేషము, కోమటివేషము, మధ్వాచార్యుని వేషము, మున్నగు వేషములను పగటివేషధారులు వేయుచుండెడివారు. భామకలాపము మున్నగువానికంటె నీ పగటివేషములు కొంత సహజముగను నాజూకుగాను యుండెడివి. నాటకశాలకొరకు పెద్ద తాటాకుల పాకవేయుట దానిలో తెరలుకట్టుట గోతిలో కుర్చీలు బల్లలు పైభాగమున చాపలు, పింగిలులైటు డబ్బులు లైట్లు చిమ్నీల దీపముల వరుసలు, గులాబులతో రూములు, మున్నగునవన్నియును ధార్వాడవారు దయచేయువరకును ఆంధ్రు లపరిచితములే. తత్పూర్వము వీధులలోనే నాటకముల నాడుటయును నాటకముల క్వారో యొకరు కట్టించుటయును చమురుఖర్చును వారు భరించుటయును నాటకాంతమున నా వేషములతోనే భాగవతులు ప్రతి యింటికిని పోవుటయును గృహస్థులు వారికి రూకలను వస్త్రము నొసగుటయును మాత్రమే ఆదివరకు జరుగుచుండెను. కాని టిక్కెట్ల నమ్ముట నాటకశాలకమ్మములలో టిక్కెట్లు వసూలుచేయుట మున్నగు నవేవియును లేవు. ధార్వాడవారుగూడ రెండణాలే అధిక టిక్కెట్టు ధరగా నేర్పరచిరి. రెండణాలిచ్చిన చాపమీదను నాల్గణాలిచ్చిన బల్లమీదను అర్ధరూపాయిచ్చిన కుర్చీమీదను కూర్చుండవచ్చును. నాటకమునో టేసులు మున్నగుఖర్చులుగూడ చాల తక్కువయే. ఒకపలకను డప్పులును ఒకటి, రెండు హార్మోనియములుండినచో కావలసినంత ప్రకటన జరుగుచుండెడిది. ఏ నాటక మాడబడినను దేవేంద్రనాటకమనియే చెప్పుచుండిరి. ఒక కాగితముపై వ్రాసి ఒక బల్లకతికించి దాని నొక కర్రకటకించి దానిని చేతబట్టుకొని యొకడు డప్పుల మేళముతో వీధులవెంట తిరుగుటవలననే ప్రజలకందరికిని తెలిసిపోవుచుండెను. పోస్టరులు, హాండుబిల్సు ట్రాముకారు ఎన్వల్సు(?) మెంటలు, స్పెషలుకారుల ప్రాసెషనులు మున్నగునవన్నియును నేటి వింతయులు కావు. ఈ

తిగా నీనూతన నాటకకంపెనీ ఆంధ్రదేశమున మొదట ప్రవేశపెట్టినవారు ధార్వాడ నాటకమునకు యజమానుడగు కృష్ణాజీపంతు గారు. అటుపిమ్మట వారి పద్ధతిపైని ఆంధ్రులలో కొందరు నాటకకంపెనీలు చేర్పరుప నారంభించిరి గాని ఆడుటకు వారికి తెలుగునాటకములు లేవు. కాళిదాసాదులు వ్రాసిన గీర్వాణ నాటకములు మాత్రమే కలవుగాన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు మున్నగువా రాంగ్లేయుల షేక్స్పియరు కాళిదాసుని శాకుంతలాది నాటకముల పద్ధతిని అంకవిభజనతో వచన నాటకములను వ్రాయ నారంభించిరి. మొదటిసారి వచ్చినప్పుడో రెండవసారి వచ్చినప్పుడో గాని యీ ధార్వాడ నాటక సమాజముకూడ ఆంధ్రదేశమునందే చీలిపోయినది. వారిలో ప్రధానుడైన వామనభట్జోషీగారు ఆంధ్రయువకులను కొందరిని చేరదీసి వారిచే హిందీ నాటకముల నాడించుట కారంభించిరి. అది రేపల్లెవారి నాటకకంపెనీ యని పిలువబడుచుండెను. గోరిపతి వెన్నెగా రప్పాయి, దినవహి కృష్ణమూర్తి, కోట్రూరాం, మున్నగువారలు పాత్రధారులుగా నుండిరి. ఒకటి రెండేండ్లయినపిమ్మట జోషీ ప్రభృతులు వెడలిపోయినను ఆంధ్రయువకులే కొంతకాలము దానిని సాగించిరిగాని కట్టుబాటు లేని కారణమున మద్యపానాది దుర్వ్యసనములు ప్రబలి అది అంతరించినది. అపుడు నర్సాపురమునందుగూడ హిందూనాటకముల నాడెడు సమాజమొకటి యేర్పడినది. ఈ రీతిగనే అంకాశీపేట వాస్తవ్యులగు కురుమద్దాల శేషయ్యగారొక నాటక సమాజము నేర్పరచి అమలాపురమునందు నాటకము లాడ నారంభించిరి. అది యే నేను మొదటచూచిన కంపెనీ నాటకములు. వారు తెలుగులోను హిందూస్థానీలోనుగూడ నాటకముల నాడిరి. సూత్రధారుడు విదూషకుడు, నటి, విఘ్నేశ్వర సందర్శనము, సరస్వతీ ప్రసన్నము మున్నగువానితోనే మొదట నొక గంటకాలము గడచుచుండెడిది. ముఖము కనపడకుండ వేపరొట్ట కట్టుకొని వచ్చిన విదూషకుడే ప్రేక్షకుల నధికముగ నాకర్షింపగలుగుచుండెను. చక్కగా అర్థమగునటుల విడివిడిగా మాటలను చెప్పగలిగిన వాడే నటశేఖరుడగుచుండెను. ఆడవేషము వేయువారికప్పుడుండెడి ఘోషాయే అంతఃపుర కాంతలకునుగూడ నుండెడిదికాదు. నాటక రంగస్థలమునందు తప్ప వారు వరుని కంటబడెడువారు కారు. అపుడు నాకు 13, 14 ఏండ్లుండును. 5, 6 నాటకములను చూచితిని. అటుపిమ్మట నా పట్టణమునందే విద్యార్థులు మహాధ్యాయులును కలసి పాఠశాలా భవనమున వీరేశలింగం గారు వ్రాసిన వ్యర్థదశ నాటకమును ప్రహసనము ప్రదర్శించిరి. అపుడు నేనొక స్త్రీదళము గుమాస్తాగా నటించితిని. అదియే విఘ్నేశ్వరపూజ.

1891 లో నేను కాకినాడలో శ్రీ పిఠాపురము రాజావారి కళాశాలలో ప్రవేశ పరీక్షకు చదువ నారంభించితిని. అపుడు నా పెద్ద తండ్రి కుమారుడును నాకు జేష్టసోదరుడునగు శ్రీ రామారావు పంతులు బి. ఎ. గారు కళాశాలలో ఉపాధ్యాయుడుగా నుండెను. అతని యింట నే నుండి చదువుచుంటిని. అప్పటి కప్పుడే కాకినాడలో శ్రీ దినవహి హనుమంతరావు పంతులు గారి ధన సహాయమున నొక నాటక సమాజ మేర్పడినది. దానికి పప్పు పానకాలరావు పంతులు బి. ఏ. గారు మొదట మేనేజరుగా నుండెను. పిమ్మట శ్రీ కొంగిరెడ్డి వెంకటరావు (అబ్బాయి) పంతులుగారు సర్వాధికారియైరి. అప్పుడే రాజమహేంద్రవరమున శ్రీ యిమ్మానేని హనుమంతరావునాయుడు శ్రీ ఒంగటూరి ప్రకాశం, శ్రీ వల్లూరి సూర్యప్రకాశరావు, శ్రీ చిల్లకమర్తి లక్ష్మీనృసింహంగార్లు మున్నగువారొక నాటకసమాజము నేర్పరచిరి. గుంటూరులో శ్రీ హరి ప్రసాదరావుగారు మున్నగువారు మరియొక నాటకసమాజము నేర్పరచిరి. బందరులో శ్రీ యామని లక్ష్మణస్వామిగారు మున్నగువారు కొన్ని నాటకసమాజముల నేర్పరచిరి. విజయనగరమున శ్రీ మదానందగజపతి మహారాజావారి పోషణక్రింద సంస్కృత నాటక సమాజమేర్పడెను. గీర్వాణభాషాపారంగతులును సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులును నాసమాజమున పాత్రధారులుగా నుండిరి. మహారాజా పోషకుడుగ నుండుటచే అది చాలప్రసిద్ధముగా నుండెను. నేను పేర్కొనిన మూడు నాలుగు సమాజములును గూడ గౌరవప్రదములుగానే యుండెను. కేవలము వచన నాటకములనే వారప్పటికి ప్రదర్శించుచుండిరిగాని క్రమముగా పద్యములనుకూడ చేర్ప నారంభించిరి. పద్యములను చదువుగలవారికి మాత్రమవటవట కొన్ని పద్యములను చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు వ్రాసి యిచ్చుచుండిరి. పద్యములను చదువగలవారికి కొంత అధిక్యత కలుగసాగెను. కాకినాడలో శ్రీ జయంతి భావనారాయణ, శ్రీ కొల్లూరి నారాయణరావు, శ్రీ పందలివాడ కేశవరావు ప్రభృతులును రాజమహేంద్రవరమున శ్రీ వల్లూరి సూర్యప్రకాశరావు ప్రభృతులును గుంటూరులో శ్రీహరిప్రసాదరావు ప్రభృతులును వచనారు కొద్దిమంది మాత్రమే పద్యములను చదువుచుండిరిగాని హెచ్చుమంది వచనమునందే ప్రదర్శించుచుండిరి.

కేశీసంహారమునందలి మందరకపాత్ర నభినయించుటలో రాజమహేంద్రవరమున శ్రీ హనుమంతరావునాయుడుగారును కాకినాడలో శ్రీ యనంతరావు అబ్బాయిరావుపంతులుగారును నాల విఖ్యాతులుగా నుండిరి. బళ్ళారిలో శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యులవారు గూడ నీ సమయముననే నాటకములను ప్రారంభించిరని వక్కాణము. మొత్తముమీద నదియే ఆంధ్రదేశమున అభినవనాటకకళమునకు ప్రారంభదశ (సశేషము)

శ్రీ॥ శే॥ సి. వి. స్వామినాథ అయ్యర్ గారు

భారతదేశ పత్రికానిర్వహణ కార్యమునకు మార్గదర్శులలో నొకరగు సి. వి. స్వామినాథ అయ్యర్ గారు చనిపోయిరని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వీరు పత్రికానిర్వహణ కార్యమునందు శ్రీ॥ శే॥ జి. సుబ్రహ్మణ్య అయ్యర్ గారితో చాలపాటుపడిరి. వీరు 1892 సం॥ వివేకచింతామణియను మాసపత్రికను స్థాపించి 1922 వరకు నిర్వహించుచూవచ్చిరి. 1922వ సంవత్సరమున వీరు వయస్సుమీరుటచే యీ కార్యమునందలి శ్రద్ధ తగ్గినను కొనిరి. వీరి సలహాపైననే 1905 సం॥ మద్రాసునందలి ప్లాకటవును నామమున జార్జిటవునుయని మార్చబడెను. వీరు యిరువురు పుత్రులను యిరువురు కుమార్తెలను విడనాడి చనిపోయిరి. శ్రీ ప్రెసుసకు సంబంధించిన సదానంద్ గారు వీరి జ్యేష్ఠపుత్రులు. (శ్రీ ప్రె.)

శ్రీరామ బాలభక్త పుస్తకభాండాగారము
రాజమహేంద్రవరము

ది 29-1-1930, అమావాస్య, బుధవారం సాయంకాలము 4-30 గంటలకు పందిరి వీరన్నగారి మార్కెట్టు హాలులో పైభాండాగారపంచమ వార్షికోత్సవము జరుపబడును.

శ్రీయుత దేవత శ్రీరామమూర్తి, బి. యె. బి. యల్ వారగ్రాసనాధిపత్య వహించెదరు.

కారుమూరి సర్వేశలింగం,
(సం కార్యదర్శి)

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పోటీలు

పి యస్ వెంకట్రామన్ జట్టు, సి కే లక్ష్మణన్ వెంకటరామానుజలుగార్ల నోడించుట

సాంబశివరావు మాధవరావుగార్ల ప్రశస్తమగు ఆట

పోటీలు మిగుల ఉత్సాహజనకముగ నుండెను

ఎస్ ఐ ఏ ఏ యాజమాన్యమున గత సోమవారము జరిగిన టెన్నిసుపోటీ పెక్కుమంది ప్రేక్షకుల నాకర్షించెను. శుక్రవారమునాడు చీకటిపడుటచే ఆపుదలచేయబడిన సి కే లక్ష్మణన్ వెంకటరామానుజులు గార్లకును యం నారాయణన్ వెంకటరామన్ గార్లకును జరిగిన పోటీ శనివారమునాడు జరుప బడెను. శుక్రవారమునాడు సి కె లక్ష్మణన్, వెంకటరామానుజులుగార్లు మొదటి సెట్టు గెలిచియుండిరి. రెండవ సెట్టులో యిరుజట్టులు సమానముగ 15 గేములు గెలిచిరి. శనివారమునాడు వీరలపోటీ మిగుల ఆకర్షణీయముగ నుండెను. రెండవ సెట్టులో 18 గేములవరకు ఆటజరిగెను. తుదకు రెండవ సెట్టును పి యస్ వెంకటరామన్ యం నారాయణన్ గార్లు గెలుచుకొనిరి. పి యస్ వెంకట్రామన్ గారు ప్రశాంతవేగముతో డ్రైవులు, వాలీలుకొట్టి ప్రత్యర్థులకు చీకాకు కలుగజేసిరి. వీరు యిచ్చిన ప్రోత్సాహముచే రెండవ సెట్టు కూడ గెలిచిరి. సి కె లక్ష్మణన్, వెంకటరామానుజులు గార్ల ఆటయందు తగినంత నిపుణత కనబడలేదు. పురుషుల సింగిల్సు పోటీ కృష్ణస్వామి, వెంకటరావు గార్లకు జరిగెను. కృష్ణస్వామి గారు, వెంకటరావు గారిని రెండు సెట్టులలోనే ఓడింప గలిగిరి. పిదప ఏ సాంబశివరావు, వి మాధవరావుగార్లకును ఎం నారాయణన్, పి యస్ వెంకటరామన్ గార్లకును పోటీ జరిగెను. సాంబశివరావు మాధవరావుగార్లు తమనిరుపమానమైన ఆటలతో ప్రేక్షకుల నానందింపజేసిరి. వీరియుభయుల అద్భుతముగ వాడి సి కె లక్ష్మణన్, వెంకటరామానుజులు గార్ల నోడించిన జట్టును వీరు నోడింప గలుగుట మిగుల ప్రశంసనీయము. వీరు మొదటి సెట్టున మొదటి గేమునుండియే తమ ప్రత్యర్థులకు పైచేయిగా నుండిరి. పి యస్ వెంకటరామన్ ఎం నారాయణన్ గార్ల ప్రయత్నములు నిష్ప్రయోజనము లాయెను. ప్రశస్తమగు వీరియుభయుల ఆట ప్రేక్షకుల కరతాళధ్వనులకు మెప్పుదల బడసెను. రెండు సెట్టులలోనే వీరు తమ ప్రత్యర్థులను ఓడింపగలిగిరి. శనివారము ప్రారంభింపబడి ఆరోజున చీకటి పడుటచే ఆదివారమునాడు మరల ఆడబడెను.

టి వి గోపాలన్, యస్ వెంకటరావుగార్లు కృష్ణస్వామిగారిజట్టుతో నాడిరి. గోపాలన్ వెంకటరావుగార్లు కృష్ణస్వామిగారిజట్టును సులభముగ నోడింపజాలరి. కృష్ణస్వామిగారు కొన్ని సమయములందు బాగుగ ఆడలేదు. మొదటి సెట్టునందు 3 గేములవరకు వీరు గోపాలన్ జట్టుకు పైచేయిగ నుండిరి. తుదకు సెట్టును గోల్పోయిరి. కృష్ణస్వామిగారి కొన్ని సమయములందు బాగుగ నాడినను పొరపాటులు చాల గలవు. రెండవ సెట్టులో వీరు మొదటి సెట్టులో ఆడిన విధముగానైనను ఆడలేదు. గోపాలన్ గారు అద్భుతముగ నాడిరి. వీరి ఆట కనుల పండువుగ నుండెను. వీరు రెండు సెట్టులలోనే కృష్ణస్వామిజట్టును ఓడించిరి.

25,26 తేదీల ఫలితములు

పురుషుల డబుల్సు

యం నారాయణన్, పి యస్ వెంకటరామన్ గార్లు, సి కె లక్ష్మణన్, వెంకటరామానుజులుగార్ల నోడించిరి 7-5, 15-13, 6-3

ఏ సాంబశివరావు, వి మాధవరావుగార్లు యం నారాయణన్, వెంకటరామన్ గార్ల నోడించిరి 6-4-6-3

టి వి గోపాలన్ వెంకటరావుగారు కృష్ణస్వామి జట్టును ఓడించిరి 7-5 6-3

పురుషుల సింగిల్సు

యస్ కృష్ణస్వామిగారు, యస్ వెంకటరావుగారిని ఓడించిరి 6-1, 7-5

స్త్రీల డబుల్సు

శ్రీమతి రాక్స్మిత్, మార్లెక్ కన్యగార్లు, కన్నెకుంటి, గ్రాంటుసతిగార్ల నోడించిరి 6-0, 7-9 6-4

శ్రీమతి రాక్స్మిత్, మార్లెక్ కన్యగార్లు శ్రీమతి, శ్రీమతి కన్యగార్ల నోడించిరి 6-1, 6-2.

శాసనసభా ప్రశ్నోత్తరములు

(28-1-30 తేది నుండి వేళము)

పోలవరంలో అగ్నిచే తగులబడిన గృహములు

పునర్నిర్మాణము

శ్రీయుత కె. వి ఆర్ స్వామిగారు

ప్రశ్న — ఏ తూర్పుగోదావరి జిల్లాయందలి పోలవరం గ్రామములో 1928 సం॥ వేసవికాలమందు కొన్ని పెంకుటిండ్లును, ఇతర గృహములును అగ్నిచే తగులబడియుండెనా?

బి వీటిలో అనేకగృహములు నింతవరకుకూడ పునర్నిర్మింప బడకపోవుట నిజమేనా? సి ఒక గృహనిర్మాణ సంఘమును స్థాపించు సూచన ప్రభుత్వమువారియెదుట పెట్టబడెనా? డి అందుకు సంబంధించిన డిపార్టుమెంటులచే సదరు సూచన సిఫార్సు చేయబడెనా? ఇ ఈసూచనను ప్రభుత్వమువారు నిరాకరించుట నిజమేనా? ఎఫ్ అట్లయినచో, ఎందుచేత?

జవాబు —(ఏ) అవును (బి) ప్రభుత్వమువారికి తెలియ లేదు (సి) లేదు (డి) (ఇ) (ఎఫ్) ఈ ప్రశ్న అనవసరము

గవర్నమెంటు పరిశ్రమిక పాఠశాలలందు

నేర్పబడు విషయములు

కె వి ఆర్ స్వామిగారు

ప్రశ్న —(ఏ) గవర్నమెంటు పరిశ్రమిక పాఠశాలలలో వెనుకటందయినను యీ క్రింది పరిశ్రమలలో వేనియైన నేర్పబడుచున్నవా? 1 కమ్మరిపని 2 కొబ్బరితాళ్లనుపేనుట 3 గాజులు, పూసలు 4 ఆటవస్తువులు

(బి) అట్లయినచో ఏయే పాఠశాలలందు

(సి) లేనిచో ఎందుచేత?

జవాబు —(ఏ) (బి) (సి) ప్రశ్నయొక్క (ఏ) క్లాజులో వివరింపబడిన పరిశ్రమలేవియును గవర్నమెంటు పరిశ్రమ పాఠశాలలందు నేర్పబడుటలేదు. విద్యార్థులు తమ ఉద్యోగమును సంపాదించుకొనగల శక్తిని కలుగజేయుటకును నరివారి వృత్తులందు దక్షతను కలుగజేయుటకును తగినట్టి విషయములు మాత్రమే యీ పాఠశాలలందు బోధింపబడుచున్నవి. పై ప్రశ్నలో వివరింపబడిన వానికి సంబంధించిన పరిశ్రమలు నేర్పబడుట ప్రస్తుతస్థితిలో పై యుద్దేశములకు తోడ్పడునని ప్రభుత్వమువారు తలంపరు.

మద్రాసునగరములోనున్న శిలావిగ్రహములు

సి ఎస్ గోవిందరాజు మొదలియారుగారు

ప్రశ్న —(ఏ) 1850 సం॥ మొదలుకొని మద్రాసునగరములో (1) పబ్లికుసందర్శనస్థలములందును, (2) ప్రైవేటుసంఘములు లేక వ్యక్తులచేతను స్థాపింపబడిన శిలావిగ్రహములెవ్వి?

(బి) ఏయే సంవత్సరములో యెవరెవరిచేతను అవి నిర్మింపబడెను? ఎవరిచేత బహిరంగపరుపబడెను

(సి) వీటిని యెవరెవరిచే పోషింపబడుచున్నవి?

(డి) ఇవి పోషింపబడుటకు ప్రభుత్వమువారు ఏమయిన ద్రవ్యసహాయము చేయుచున్నారా?


(ఇ) వీటిలో కొన్ని ప్రభుత్వమువారిచే పోషింపబడుచున్నచో అట్లు పోషింపబడుటకు కారణమేమి?

జవాబు —(ఏ) (బి) (సి)

(1) పబ్లికు సందర్శనస్థలమున నిర్మింపబడిన

విగ్రహము పేరు	నిర్మింపబడిన సం॥	బహిరంగ పరచినవారు	పోషించుచున్న వారు
1 జనరలు నీలు (మౌంటురోడ్డు)	1860 సం॥	తెలియదు	ప్రభుత్వము వారు (పబ్లికు వర్క్సు శాఖ)
2 సర్ టి ముత్తుస్వామయ్యరు (హైకోర్టు)	1898 సం॥ జనవరి 3	డిటో	డిటో
3 గౌ॥ జస్టిస్ లోర్డు (మౌంటురోడ్డు)	1911 సం॥ అక్టోబరు 26	డిటో	డిటో
4 రిప్పను ప్రభువు (మౌంటురోడ్డు)	1912	డిటో	డిటో
5 ది విక్టర్ (ప్రెసిడెన్సీ కాలేజి)	1878	డిటో	డిటో
6 విక్టోరియారాణి (చేపాకు)	1887 జూను 20	డిటో	డిటో
7 ఏడవ ఎడ్వర్డు చక్రవర్తి	1901 జనవరి 1	డిటో	డిటో
8 ఎడ్వర్డు చక్రవర్తి (మౌంటురోడ్డు)	1903	ఏ ప్రిలు ప్రభువుచే 1903 సం॥ ఏప్రిలు 3 వ తేదీ	డిటో
9 గౌ॥ ఐ కృష్ణస్వామయ్యరు (చేపాకు)	1915	తెలియదు	డిటో
10 జార్జి చక్రవర్తి (చినబజారు రోడ్డు)	1920	డిటో	కార్పొరేషను

ఇప్పుడు కన్నిమరా గ్రంథాలయమునందున్న గార్నవాలిస్ ప్రభువు విగ్రహముకూడ ప్రభుత్వమువారిచే పోషింపబడుచున్నది



ఆర్. యమ్ హోలింగ్స్‌హెడ్ కంపెనీచే తయారుచేయబడినది

కామ్‌డెన్ యన్. జె, యు. ఎస్. ఎ.

మదరాసులో నరకుగల వారు మార్టిన్ అండు హారిస్ కంపెనీ లిమిటెడ్.

సంపూర్ణ స్వరాజ్య మహోత్సవము

సేతుశీతనగపర్యంతము భారతజాతీయ స్వాతంత్ర్యమహాసంకల్పము బహిరంగముగా ప్రకటింపబడినది.

కలకత్తా కార్పొరేషన్ భవనముమీద పతాక ప్రతిష్ఠింపబడెను

'మనజాతీయపతాక యితరపతాకలన్నిటికంటె మనకు గౌరవనీయమైనది. మన ప్రాణముల నర్పించియైన దానికి అగౌరవము రాకుండ గాపాడవలయును.' (సేనుగుప్తా)

జపాన్ దేశమునందలి భారతీయులు స్వాతంత్ర్యోత్సవము జరిపిరి

మదరాసు

కాంగ్రెసువర్క

శ్రీ కా. నాగేశ్వరరావుపంతులుగారు జాతీయ ధ్వజారోహణము గావించుట

వీధులలో పతాకోత్సవము జరుపబడుట

కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారి ఆదేశము ననుసరించి నిన్నటి ఉదయము చెన్నపట్టణమున వివిధ స్థలములలోను జాతీయ పతాకోత్సవమును, నగర సంకీర్తనమును, సాయంకాలము సభలున్ను జరిగెను. ఆంధ్ర పత్రికా కార్యాలయ భవనమున నిన్న ఉదయము 8 గంటలకు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారిచే జాతీయ ధ్వజారోహణము గావింపబడెను. చిత్తూరునందు న్యాయవాద వృత్తియందుండి ప్రస్తుతము కాంగ్రెసు ఉద్యమమునకై తమ కాలమునంతయు వినియోగింప సంకల్పించిన శ్రీ యస్. కృష్ణస్వామి అయ్యంగారు, శ్రీమతి యామినీ పూర్ణ తిలకమ్మగారు వారి శారదాలయ విద్యార్థినులు ఆంధ్రపత్రికా కార్యాలయోద్యోగులు, మరియు ఆంధ్రవిద్యార్థులనేకులు హాజరైరి.

శ్రీ కా. నాగేశ్వరరావుపంతులుగారు ధ్వజారోహణానంతరము వాడేమి యుపన్యాసములు గావింపక స్వాతంత్ర్య [illegible] ప్రతిజ్ఞ [illegible] కార్యనిర్వాహకవర్గము [illegible] పించిరనియు, [illegible] లాహోరు కాంగ్రెసును తిలకించినయెడల [illegible] వ్యక్తమైన స్వాతంత్ర్యోత్సాహమును [illegible] చెప్పదలచితినని పల్కిరి. "భారతదేశము [illegible] ఇప్పటికి [illegible] సంవత్సరములనుండి రాజకీయముగ స్వపరిపాలన [illegible] జరుగుచున్నప్పటికిని, ఇంతవరకు [illegible] సంబంధ [illegible] తీర్మానములతోను జరుపుచు వచ్చెననియు, [illegible] ప్రకటించి పని జేయుటమాత్రము లేదండె [illegible] కార్యరంగమున [illegible] మహాత్ముడు కార్యరంగములో ప్రవేశించిన [illegible] గాంధి [illegible] సంవత్సరము దేశము [illegible] ఉండుటచే కార్యోత్సాహము పురికొల్పబడుచున్నదనియు, స్వాతంత్ర్యోద్యమమును నిర్వహించవలసిన భారము ప్రజలపై [illegible] సంకల్పమును [illegible] చేయవలసియున్నదనియు, వారు జాతీయపతాక [illegible] ప్రతిసించి ప్రపంచమునకంతటికిని భారతీయుల [illegible] స్వాతంత్ర్యేచ్ఛను ప్రకటింపుచున్నామనియు, పూర్వము [illegible] వర్తమానకాలమందు మనదేశము స్వాతంత్ర్యము [illegible] కాలములో బలహీనులను [illegible] ధైర్యము తమకు కలుగుచున్నదని [illegible] పెద్దలు పిన్నలు, స్త్రీలు పురుషులు, సర్వజనులును స్వాతంత్ర్య స్మరణ గావించుచున్నారనియు, [illegible] యువకులు [illegible] గర్వరమును [illegible] రనియు, లాహోరునందు యువకులు [illegible] కారాగారములకు [illegible] పోవుటకును, తమ ప్రాణముల గోల్పోవుటకును [illegible] అపరిమితోత్సాహము గన్పరచిరనియు, దృఢమగు సంకల్పమునందిన ఎట్టిపనినైనను చేయగలుగుదుమని తెలియగలరనియు, [illegible] కొనుటకు చాలా కష్టకాలము రానున్నదనియు, [illegible] ధర్మములన్నియు త్యాగశీలు వహించి, త్యాగముననై [illegible] సంతోషము కలుగజేయవలెనని పల్కిరి.

(వార్తాధ్వనులు)

నగరసంకీర్తనము

పిదప శారదాలయ విద్యార్థినులు నగరవీధులలో ఊరేగుచు జాతీయగీతములను పాడిరి.

అనంతరము శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి నాయకత్వమున జార్జిటౌను, పార్కుటౌను ప్రధానవీధులవెంట నగరసంకీర్తనము జరిగెను. శ్రీయుతులు గంటి సూర్యనారాయణశాస్త్రి, యస్. కృష్ణస్వామి అయ్యంగారు శ్రీమతి యామినీ పూర్ణతిలకమ్మ శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య, ప్రతివాది భయంకరం రంగాచార్యులు, నరసింహారావు, ఆవుల సాంబశివనాయుడు, రాజమాణిక్యం మొదలి, బి యస్. శర్మ, కే. కృష్ణస్వామిశర్మగారలును మరియు ఇతర ఆంధ్ర విద్యార్థులు పౌరులు ఉత్సవమందు పాల్గొని, జాతీయగీతములను పాడుచు ఎస్ప్లనేడు, మింటువీధి, గోవిందప్పనాయకునివీధి, కొత్వాలు బజారు మొదలగువీధులవెంట తిరిగి ఆంధ్రపత్రికా కార్యాలయమునకు తిరిగి వచ్చి మంగళాశీర్వచనములతో ఉత్సవమును ముగించిరి.

హైకోర్టు సముద్రతీరమున గొప్ప సభ

ఆంధ్ర కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున జరిగెను

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహించిరి

నిన్నటి సాయంత్రము "పూర్ణస్వరాజ్యోత్సవ" సందర్భమున కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘమువారి యాదేశానుసారము చెన్నపురి ఆంధ్ర కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున చెన్నపురి హైకోర్టు సముద్రతీరమందు గొప్పసభ జరుపబడెను. శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు సభకు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. వేల సంఖ్యాకులచే సభనిండెను. జాతీయప్రార్థనలతో సభ ప్రారంభింపబడెను. పిదప అధ్యక్షుల కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారి యాదేశమును సభ్యులందరకును వినిపించి, నాడు ఉపన్యాసము లేమియు గావింపక, స్వాతంత్ర్య తీర్మానమును చదివి ఆమోదింపవలెనని కార్యనిర్వాహకవర్గమువారు ఆజ్ఞాపించిరనియు, ఆ యాదేశము ననుసరించి శేర్వాణి భావములను స్వాతంత్ర్యతీర్మానము చదువబడునవియు, వాడు కాంగ్రెసువారు ప్రతిపాదించుట గాని సంపూర్ణస్వాతంత్ర్యమును ప్రకటించుటగాని చేయుటలేదనియు, దానిని ప్రకటించుట కెట్టివారము ననలంబింపవలెనో ఆందులకుగల కారణములను, స్థితిగతులను మాత్రము తెలుపుటకేయును, మన సంకల్పమును దెలియజేయుటయే యనియు పల్కిరి.

పిదప తెలుగు, అరవము, హిందీ, ఆంగ్లభాషలలో తీర్మానము చదువబడెను. సభ్యులెల్లరు నిశ్శబ్దముగ, కరతాళధ్వనులతో తమ మామోదమును తెలియజేసిరి

సభకు దయచేసిన ప్రముఖులలో శ్రీయుతులు వేమవరపు రామదాసు పంతులుగారు, వి. యల్. శాస్త్రిగారు, నల్లా శేషగిరిరావు పంతులుగారు శ్రీమతి ఆనంట రుక్మిణమ్మగారు, శ్రీమతి కుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు, గంటి సూర్యనారాయణశాస్త్రిగారు, పండిత హృషీకేశ శర్మగారు, శ్రీ బులుసు సాంబమూర్తి రావుగారు, వోగేటి వెంకటసుబ్బయ్యశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, కృష్ణస్వామిశర్మ, ప్రతివాది భయంకరం రంగాచార్యులు, కొండపల్లి జనార్దనరావు ప్రభృతులు పెక్కండ్రు గలరు.

తిరువల్లిక్కేణి

సంపూర్ణ స్వాతంత్ర్యార్థమై నిన్నటిదినమున చెన్నపట్టణమునకు దక్షిణభాగమున, ఆంధ్ర కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యము క్రింద, కొన్ని యూరేగింపులు, బహిరంగ సభయును, తమిళ కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున దక్షిణభాగమున కొన్ని యూరేగింపులును, బహిరంగసభయును జరిగెను. సంపూర్ణ స్వాతంత్ర్య దినోత్సవము నూహించి, అధికారులు నగరమునందంతటను, అందు ముఖ్యముగా, ఊరేగింపులు బహిరంగసభలు జరుగుప్రాంతములందును విశేషముగా పోలీసుబందోబస్తు చేసిరి.

జాతీయపతాకోత్సవము

తమిళ కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యముక్రింద, జాతీయ పతాకములతో పెద్ద యూరేగింపు, గంగైకొండాన్ మండపము నుండి ప్రారంభమై జాతీయ గీతములు పాడుకొనుచు ముఖ్యములగు వీధులందు నూరేగెను. ఆయుధపాణులగు 15 గురు అశ్వదళపు యూరోపియను పోలీసు అధికారులును, సుమారు 50 మంది పోలీసు దళము నలుగుల ధరించి యూరేగింపు వెంట నడిచెను. యూరేగింపు వెళ్లినకొలదిని వందలకొలది ప్రజలందుచేరి, ఉత్సాహమును వెల్లడించిరి. యూరేగింపు జరిగిన వీధులన్నియు జాతీయపతాకములతో నలంకరింపబడి, పర్వదినముగ శోభిల్లుచుండెను.

గంగైకొండాన్ మంటపమున ఉదయమున సరిగా 7 గంటలకు బయలుదేరిన యూరేగింపు, 8 గంటలకు, తిరువల్లిక్కేణి సముద్రతీరమునకు చేరెను. డిప్లమందివచ్చిన, శ్రద్ధానందుని బ్యాండు మ్రోగుచుండ హిందూస్థానీ సేవాదళ సైనికులు బారులు తీరి అభివందనము లర్పింప, జయజయధ్వనులమధ్య కె. భాష్యముగారు జాతీపతాకోత్సవమును జరిపిరి.

శ్రీనివాస అయ్యంగారి సందేశము

శ్రీనివాస అయ్యంగారు దేహాస్వస్థతచేత స్వయముగ రాజాలక ఈ క్రింది సందేశమును పంపిరి:—

"నేటితో భారతావనియందు నూతనశకమారంభమైనది. ఇదివరకు కూడ నూతనశకమారంభమైనదని అనేకు లనేకసమయములందు పలికిరి. కాని అవన్నియు, పదగాంభీర్యము కొరకును అలంకారము కొరకును నుపయోగింప బడినవేగాని నిజముగాదు. శరీరాస్వస్థతచే, ఈ యుదయము హిందూస్థానీ సేవాదళమువారు జరుపుచున్న జాతీయ పతాకోత్సవమునందు స్వయముగ పాల్గొనజాలనైతిని. ఇందుల కెంతయు విచారించుచున్నాను.

"ఈ రోజు రిక్త ప్రసంగముల కుపయోగింప దగినది గాదు. అందుచే మన నిస్పృక్తముల గురించి కొక్కి చెప్ప నవసరము లేదు. జాతీయమహాసభ, సంపూర్ణ స్వాతంత్ర్యమును తన ధ్యేయముగ ప్రకటించుటలోను, రౌండుటేబిలు సమావేశమును బహిష్కరించుటకును చాలవివేకముగ, పరిస్థితులకనుగుణముగ నెంచి పరిగ ప్రవర్తించెనని దేశము చెప్పుట [illegible], నిన్నటిదినమున భారతదేశమునందలి [illegible] ప్రతినిధి గావించిన ప్రకటనమే సాక్షి. యీ యుత్సవము విజయప్రదమగుగాక!

జాతీయ పతాకోత్సవానంతరము, ఎవరిగృహములకు వారు జనిరి.

బహిరంగసభ-గరుడభగవానుని ఆశీర్వాదము

నిన్న సాయంకాలము తమిళనాడు కాంగ్రెసుసంఘము వారి యాజమాన్యమున సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును గావించుటకు జరిగిన బహిరంగసభయందు జరిగిన విచిత్రవృత్తము సభ్యులలో నపరిమితోత్సాహమును గలుగజేసెను. సరిగా సాయంత్రము 5 గంటలకుపరికి ఇంకను ఎండవేడిమి పూర్తిగా తగ్గకపోయినను, వేలకొలది పౌరులు, తిరువల్లిక్కేణి సముద్రతీరమున జాతీయపతాక ధ్వజమునొద్ద చేరిరి. శ్రీమాన్ ఎస్. శ్రీనివాసఅయ్యంగారు అస్వస్థతగనున్నను సభకు దయచేసిరి. సి. ఎన్. ముత్తురంగ మొదలియారు, కె. భాష్యముగార్లు మొదలగు ప్రముఖులును పర్వత మహమ్మదీయులును వేలకొలది ప్రజలును సభయందు పాల్గొనిరి.

సభా కార్యక్రమోపక్రమముగాను, జాతీయ గీతము ప్రారంభించినతోడనే ఒక గరుడపక్షివచ్చి వేదిక ప్రక్కన నాటబడి జాతీయ పతాకము నెగురవేయుచున్న ధ్వజస్తంభముపై నిలచి, కొన్ని నిమిషములవరకు కూర్చునియుండెను. అట్టి మహోన్నత శకునమును గాంచి పరమానందభరితులైన సభ్యులు ఆనందముచే గావించిన కరతాళ ధ్వనుల ప్రతిశేషముగ వెలసినటులచే నా ధ్వనికి, గరుడపక్షి ఎగిరిపోయెను. కాని సత్యమూర్తియుత్తరంగ మొదలియారుగారు సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము చదివి సభ్యుల ఆమోదమును గైకొనునప్పుడు కూడ నదరు గరుడపక్షి సభారంగముపైననే రెండుమూడు సార్లు తిరిగి తిరుగుట వెడలిపోయెను.

సభాకార్యక్రమము చాలక్లుప్తముగ పదినిమిషములలో ముగిసిపోయెను. జాతీయగీతముల యనంతరము అధ్యక్షులగు ముత్తురంగ మొదలియారుగారు జాతీయమహాసభ కార్యనిర్వాహకవర్గమువారు ప్రకటించిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును తమిళభాషయందు చదివి సభ్యులకు వినిపించగా సభవారేకగ్రీవముగ నాతీర్మానము నామోదించిరి. అంతటితో సభ ముగిసెను.

ఆంధ్రదేశము

(తంతివార్తలు)

రాజమహేంద్రవరము

(స్వకీయ విలేఖరి)

సంపూర్ణ స్వరాజ్య మహోత్సవము మిక్కిలి వైభవముతో రాజమహేంద్రవరమునందు జరుపబడినది. ఉదయము 8 గంటలకు పాలచెర్లనందు కాంగ్రెసు కమిటీ కార్యదర్శియగు పాలకోడేటి మార్కండేయశాస్త్రి బి. ఏ. గారిచే స్వరాజ్య పతాకము ప్రదర్శింపబడెను. పతాకమును ప్రతిష్ఠించుచు మార్కండేయశాస్త్రిగారు ఉపన్యసించిరి. జాతీయ పతాక ప్రతిష్ఠను గావించుటకై ఆగ్రహము లేనందున సంపూర్ణ స్వాతంత్ర్యోద్యమమునకు మార్గదర్శకులైన బాలుడు పొంబమూర్తి గారిని ప్రార్థించిరి.

పతాక ప్రతిష్ఠాపన ముగిసిన తోడనే జిల్లా కలెక్టరుగారు క్షేమముగా రాకపోవుటచేత స్వరాజ్య పతాకము యొక్క ప్రాముఖ్యము వర్ణింపబడెను.

అటు పిమ్మట గర్ల్సు హైస్కూలు గారి పాఠశాల విద్యార్థినులలో ఒకరు అనసూయమ్మగారిచే జాతీయ పతాకము ప్రతిష్ఠింపబడెను.

అటు పిమ్మట జనసమూహము రాజవీధుల గుండా జాతీయ పాటలను పాడుచు ఊరేగెను. అచట హాస్పిటలు వద్ద బి. రామారావుగారిచే జాతీయపతాకము ప్రతిష్ఠింపబడెను. సుమారు వేయిమందికిపైగా పాల్గొనిరి. మిక్కిలి ఉత్సాహముతో ఊరేగి 8 వేలమంది జనులు హాజరైరి. తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు బి. వెంకట సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి. జైన ప్రార్థనం జరిగిన పిమ్మట జాతీయ గీతములు పాడబడెను. కొందరు వక్తలు ఉపన్యసించిరి. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము సభలో చదివి ప్రజలు లేచి నిలిచి తీర్మానము ఆమోదింపబడెను.

ఊరేగింపు ఉత్సవము యొక్క ఫోటోగ్రాఫులు పలువురు తీసికొనిరి. ఊరేగింపు కాలినడకనే కొంతదూరము కలెక్టరుగారు స్వయముగా చూచిరి.

వర్తకులు కూడ నేకగ్రీవముగా ధరించిరి. దుకాణములను తెరువలేదు. (తంతివార్త)

కొవ్వూరు

పశ్చిమ గోదావరి జిల్లాలోని కొవ్వూరునందు సంపూర్ణ స్వరాజ్యోత్సవము జరుపబడెను. జాతీయపతాక ఊరేగింపు జరుపబడెను. జాతీయపతాకమును శాశ్వతముగా, స్థిరముగా నిలుపుటకు ప్రతిష్ఠించుటకై రెవెన్యూ డిపార్టుమెంటువారు స్థలమును నిరాకరించిరి. సాయంకాలము జరిగిన బహిరంగసభకు పల్లూరి సూర్యనారాయణ రావు (ప్లీడరుగారు) అధ్యక్షత వహించిరి. కాంగ్రెసు తీర్మానము సభలో చదువబడెను. సభకు వచ్చిన వారికి తీర్మానము వివరించబడెను. సభలో తీర్మానము చేయబడెను. అనుమోలు వెంకటరామయ్యగారు (వకీలు) చార్దుపల్లి నరసింహారావుగారు, శివుడు శివరావుగారు, కరిణం ధూళిపాళ్ల సీతారామశాస్త్రిగారు, పిల్లలమర్రి రామలింగయ్యగారు, కవివారక సుబ్బారావుగారు మొదలగు ప్రముఖులు సభలో పాల్గొనిరి. (తంతివార్త)

నెల్లూరు

నెల్లూరులో నిన్న ఉదయము జాతీయపతాకము తిక్కవరపు రామిరెడ్డిగారిచే ప్రతిష్ఠింపబడెను. జాతీయపతాకము యొక్క పరమార్థమును బోధించుచు రాఘవయ్యగారు ఉపన్యసించిరి. మంగళవాద్యములతో ఊరేగింపు జరిగెను. అన్ని పురవీధులలో అమ్మబడెను.

సాయంకాలము బాపా సుబ్బారావు బి. ఏ. బి. ఎల్. ఎల్. టి గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. వేయిమందికి పైగా సభకు వచ్చిరి. గూడురు శేషాద్రిగారు సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానమును ప్రతిపాదించిరి. సభవారందరు ఆమోదించిరి. (తంతివార్త)

తిరుపతి

తిరుపతిలో సత్యాగ్రహోత్సవము పెద్దయెత్తున నిన్న జరిగెను. జాతీయపతాకము శ్రీనివాసాచారిగారిచే ప్రతిష్ఠింపబడెను. ఉపన్యాసములు మొదలగు కార్యక్రమములు జరిగెను. వర్కింగుకమిటీ వారి తీర్మానము బహిరంగసభలో చదువబడెను. సభకు శ్రీ ఎ. శ్రీనివాసులు శెట్టిగారు అధ్యక్షత వహించిరి. సభలో పండితులు శెట్టిగారు తెలుగుతీర్మానము ప్రజలు శ్రద్ధతో వినిరి. వారు లేచి నిలిచి ఆమోదించిరి. (తంతివార్త.)

కాకినాడ

మా ప్రత్యేక విలేఖరిగారు కాకినాడనుండి యిట్లు తంతివార్త పంపిరి:—కాకినాడ నగరములోను కాకినాడ తాలూకాలోను సంపూర్ణ స్వాతంత్ర్య దినమహోత్సవము ప్రజలు కేవలము ఉత్సాహముతో జరిపిరి. ఉదయమునుండి సాయంకాలమువరకును పెద్ద యూరేగింపులు జరిగెను. కాకినాడ కాంగ్రెసు కార్యాలయము వద్దనుండి యూరేగింపు బయలుదేరెను. పూర్ణస్వరాజ్య జెండా, లతోను "విప్లవము వర్ధిల్లుగాక" యను మాటలుగల పతాకములతోను గాంధీగారి పటముతోను ఊరేగింపు జరుపబడెను. "వందేమాతరము" అను కేకలును "సామ్రాజ్యతత్వము నశించుగాక" యను కేకలును మిన్నుముట్టెను.

కాంగ్రెసు కమిటీవారి ఉత్తరువు లేకయే ఆపీసులు కట్టివేయబడి సమ్మె జరిగెను. దుకాణములన్నియు విధ్యుక్తముగా మూసివేయబడెను. మధ్యాహ్నము కొన్ని దుకాణములు మూసివేయబడెను. తెల్లదొరల కార్యాలయములు ధనపుమిద్దెలను పోలుచుండెను. స్వరాజ్య జెండాలు నిలబెట్టబడెను. పురమందిరావరణములో ప్రాతఃకాలము 8 గంటలకు ఒకగొప్ప స్వరాజ్యపతాకము మంచికంటి రంగయ్యనాయుడుగారిచే ప్రతిష్ఠింపబడెను. పురవీధులలో ఖద్దరు వస్త్రములు అమ్మబడెను.

సాయంకాలము సరిగా 5 గంటలకు టౌనుహాలు మైదానమువద్ద బహిరంగసభలో 20 వేలమంది జనులు సమావేశమైరి. పొలుసూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి. అఖిలభారత వర్కింగు కమిటీవారి పూర్ణస్వరాజ్య ప్రకటన తీర్మానము సభలో చదువబడెను. వందేమాతరం అను కేకలతో జయజయధ్వానములతో తీర్మానము ఆమోదింపబడెను. ఒక్కరైనను సభలో ప్రతికూలముగా లేచి నిలువలేదు. (తంతివార్త)

గుంటూరు

(స్వకీయ విలేఖరి)

గుంటూరులో నిన్న నిరవధికము సంపూర్ణస్వాతంత్ర్య మహోత్సవము జరిగెను. సేవాశ్రమమునొద్దనుండి కాంగ్రెసు కార్యాలయమువరకును ఊరేగింపు జరిగెను. యువక దళమువారు వెంటవచ్చిరి. నాగమ్మగారి నాగస్వర మేళము మంగళవాద్యములతో వెంటనడచెను. నడింపల్లి నరసింహారావుగారు జాతీయ పతాకము ప్రతిష్ఠించిరి. విశేషజనసమూహము సమావేశమాయెను. నరసింహారావుగారు ఉపన్యసించుచు నిట్లు చెప్పిరి:—జాతీయ స్వాతంత్ర్యపతాక మొకసారి ప్రతిష్ఠింపబడిన పిమ్మట తిరిగి దానిని దింపకుండ చూడవలెను. అట్టిపతనము దానికి కలుగకుండ ప్రజలు అపారమైనత్యాగములు చేయవలసియున్నది. అట్టి త్యాగములకు ప్రజలు సంసిద్ధులై పతాకమును కాపాడవలెను.

అంతట ఊరేగింపు ఉత్సవమును దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు నాయకత్వము వహించి నడిపించిరి. రాజవీధుల గుండ నాగమ్మ గారి నాగస్వరముతో పతాక ఊరేగింపు జరిగెను.

ఇంతటి యూరేగింపు పైనను బహిష్కరణమునకు తప్ప తగ్గినట్టు చెప్పదగిన ఉదాహరణ లేదు. సాయంకాలము 4 గంటలకు నాలు పదకొండు మున్సిపలు హైస్కూలు ఆవరణములో జరిగెను. బహిరంగసభకు సుమారు 2 వేలమంది జనులు హాజరైరి. సభాప్రదేశమంతయు పచ్చతోరణములతో అలంకరింపబడెను. సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానమును దేశభక్త వెంకటప్పయ్యగారు ప్రతిపాదించిరి. సభలో సందేశము వీరగ్రేసరులగా ఆమోదించిరి. సభ ప్రశాంతముగా ముగిసెను. (తంతివార్త)

మచిలీపట్నం

జనవరి 26:—జాతీయపతాకము ఉదయము 8 గంటలకు ఆంధ్రజాతీయ విద్యాపీఠ కార్యాలయమునందు జరిగెను. అంతట నోట ఊరేగింపు పురవీధులలో ఉదయం 10 గంటలకు జరిగెను. సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము ఆ కార్యాలయావరణలోనే సమావేశమైన సభయందు నాటి సాయంకాలము చదువబడి ఆమోదింపబడెను. (ఆ. ప్రె.)

గోదావరిజిల్లా

కాకినాడ, జనవరి 27:—పొంబమూర్తి గారి నాయకత్వమున సంపూర్ణస్వాతంత్ర్యదర్శనమునకు మార్గదర్శకులైన ప్రత్తిపాడు పెద్దాపురము గోదావరిజిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరము, సామర్లకోట, పిఠాపురము, అమలాపురము, ముమ్మిడివరము పట్టణములలో సంపూర్ణ స్వాతంత్ర్య మహోత్సవము జరుపబడెను.

సాయంకాలము 5 గంటలకు కాకినాడలో బహిరంగ సభ జరుపబడి అందులో స్వాతంత్ర్యతీర్మానము చేయబడెను.

రాత్రి 8—30 గంటలకు మహాసభ జరిగెను. ఈ రెండవ సభలో సుభాసు చంద్రబోసుగారి కఠినశిక్షకై వారిని అభినందించుచు శోకతీర్మానము ప్రతిపాదింపబడెను. హైకోర్టు వారి అపీలు యొక్క నిర్ణయమును గూర్చి తీవ్రవిమర్శనము గావింపబడెను. (శ్రీ ప్రె.)

బెజవాడ

జాతీయపతాకము

అఖిలభారత జాతీయమహాసభవారి వర్కింగుకమిటీ తీర్మానము ననుసరించి నేడు పట్టణకాంగ్రెసు సంఘము యొక్క యాజమాన్యమున ప్రాతఃకాలం 8 గంటలకు గాంధి పుణ్యావనమునకు గొప్ప బహిరంగసభ సమావేశమైనది. సభకు శ్రీ నారాయణానంద సరస్వతి స్వామివారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులు ప్రారంభమున ఉపన్యసించుచూ నేటి సభాసమావేశమును గురించి యుపన్యసించి ఆ తరువాత పురవాసుల సమ్మానపాత్రులగు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారిని జాతీయ పతాకము ఎగురవేయవలసినదిగా కోరబడెను. శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు జాతీయ పతాకావశ్యకతను గురించి అరగంటసేపు ఉపన్యసించిన తరువాత శ్రీ సుంద్రవాడి వెంకటరత్నంగారు జాతీయ పతాకగీతమును పాడిన పిమ్మట భరతమాతకు జై, గాంధి మహాత్మునకు జై, జవహర్లాలునకు జై వందేమాతరం, అను కేకలు చెలరేగుచుండ శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు జాతీయ పతాకము నెగురవేసిరి. ఎల్లరు నిలువబడి పతాకమునకు నమస్కరించిరి. తర్వాత మహాత్ముని పటముతో పురవీధులగుండా గొప్ప యూరేగింపు జరుగబడెను. అపుడ్రస్వమున శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు, పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు డాక్టరు శివలెంక మల్లికార్జునరావుగారు, కోటి వెంకటేశ్వర్లుగారు, గోపరాజు బ్రహ్మానందంగారు మొదలగు ప్రముఖులు పాదచారులై నడచిరి. ఉత్సవములో పతాకములు చేత పట్టిన యువకులు ఉత్సాహపూరితులై గాంధీకి జై, జవహర్లాలునకు జై, సుభాసు బోసుకు జై, సాంబమూర్తికి జై అను స్వాతంత్ర్య మాటలను కేకలతో పురప్రజలు ఆనందించిరి. పట్టణ కాంగ్రెసు సంఘ యాజమాన్యమున ఖద్దరు ధుల వెంట అమ్మబడెను. కాంగ్రెసునందు చాలామందిని ధ్వజము చేర్పించుచున్నారు. సాయంత్రం 5 గంటలకు గాంధీ పార్కులో బహిరంగసభలో వర్కింగు కమిటీవారి ఆజ్ఞానుసారము సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము చదువబడును.

మల్లెల శ్రీరామమూర్తి.

సహాయకార్యదర్శి, పట్టణ కాంగ్రెసు సంఘము.

* *

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జనవరి 26—కాంగ్రెసు ఆదేశానుసారముగ నేడు బెజవాడ పట్టణ కాంగ్రెసు సంఘమువారు పూర్ణ స్వరాజ్య మహోత్సవమును జరిపిరి. నేటి ఉదయం 8 గంటలకు స్వామి నారాయణానంద సరస్వతి స్వాముల అధ్యక్షత క్రింద గాంధి పుణ్యావనమునందు జరిగిన సభలో శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ఈ పతాక మహోత్సవమును జరిపి జాతీయ పతాక ప్రాముఖ్యమును గూర్చి యుపన్యసించిరి.

పిమ్మట గాంధి గీతములను జాతీయ గీతములను కోటి వెంకటేశ్వర్లు, సుంద్రవాడి వెంకటరత్నం గారలు పాడుచుండగ జనులనేకులు వెంట నడచుచుండగ జాతీయ పతాకముతోను, గాంధిమహాత్ముని పటములతోను ఊరేగింపు పురవీధుల గుండ బయలుదేరెను. శ్రీయుతులు కాకుమాను లక్ష్మయ్యగారు, అయ్యదేవర కాళేశ్వరరావు, డాక్టరు శివలెంక మల్లికార్జునరావు మున్నగువారు ఊరేగింపు సాగించిరి. ఊరేగింపు తిరిగివచ్చిన పిమ్మట ఖద్దరు అమ్మకము జరిగెను. ఉదయము నుండియు కాంగ్రెసు సభ్యులుగ అనేకమంది చేర్చబడిరి.

సాయంత్రం సరిగా 5 గంటలకు గాంధి పుణ్యావనమునందు పౌరసభ జరిగెను. వెయ్యమందికి పైగా సభికులు వచ్చిరి. శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహించిరి. కాంగ్రెసు కమిటీవారు ఆమోదించిన పూర్ణస్వరాజ్య తీర్మానమును శ్రీయుత కాకుమాను లక్ష్మయ్యగారు ప్రతిపాదించిరి. పలువురు బలపరచిరి. సభ్యులెల్లరు నిలబడి తీర్మానమునకు సంపూర్ణాంగీకారము ప్రకటించిరి. అంతటితో సభ ముగిసెను.

బెంగాలునాయకులు నభినందించుట

'పూర్ణస్వరాజ్య' సభ ముగిసినపిదప అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షత క్రింద జరిగినసభలో శ్రీయుత కాకుమాను లక్ష్మయ్యగారు శిక్షింపబడిన బెంగాలు నాయకులగు సుభాసుచంద్రబోసు, కిరణశంకర రాయి మున్నగువారిని అభినందించుచు ప్రభుత్వ దమననీతిని ఖండించు తీర్మానము నుపపాదించిరి. శ్రీ రాముల పరసురామదాసుగారు, నారాయణానంద సరస్వతి స్వాములు మున్నగువారు బలపరచిన పిమ్మట తీర్మానము ఏకగ్రీవముగ అంగీకరింపబడెను.

కలకత్తా

(శ్రీ ప్రెస్ ఏంజెన్సీ వార్త)

కలకత్తా, జనవరి 26 — కలకత్తా నగరము స్వాతంత్ర్యోత్సవము [illegible] భారతదేశమునందు దినమునుండియు యీ మహానగరము అలంకరించిన యగ్రస్థానమును నిలబెట్టుకొనినది. ప్రొద్దుపొడిచినది మొదలు సాయంత్రము వరకు యీ మహానగరము ఉత్సాహతరంగములచే సంచలింపబడెను. అత్యంత మనోహరముగా నలంకరింపబడిన సౌధరాజములు త్రివర్ణ జాతీయపతాకలతో కాంతియుతముగ శోభించుచుండెను. నగరములో నన్ని భాగములయందలి ప్రముఖాలయములను, జాతీయ ప్రతిష్ఠాపనలను [illegible] పతాకా [illegible] అలంకరింపబడి [illegible] కలకత్తాయందలి [illegible] బెంగాలు దేశము [illegible] ప్రమాణము [illegible] జాతీయపతాకకు అభివాదము గావించిరి. పుర పాలకసంఘాధ్యక్షుడగు డే యుస్. సేన్ గుప్తాగారు [illegible] నుండి వచ్చి [illegible] జాతీయ పతాకమును ప్రతిష్ఠించిరి. శ్రీమతి సేన్ గుప్తా, సుభాస్ చంద్రబోసు గారిద్దరు, లతికాబోసులను పురస్కరించుకొని అసంఖ్యాకముగ జనులు [illegible]

జాతీయపతాకను ప్రతిష్ఠించుటకు పూర్వము శ్రీయుత సేన్ గుప్తాగారిట్లు చెప్పిరి — "ఈ జాతీయపతాకను ప్రకటించుచున్నది [illegible] భారతీయులు స్వాతంత్ర్యమును గడించుటకు [illegible] సంసిద్ధులై యున్నారనియు, స్వాతంత్ర్యమునకై [illegible] భారతీయులందరు [illegible] ఈ జాతీయతకు వందనమర్పించునప్పుడు, ఒక్కొక్క భారతీయుడును ప్రాణములతో ప్రతిష్ఠించవలెను. ఈ పతాకకు అగౌరవము జరుగకుండునటుల జ్ఞాపకముంచుకొనవలెను గాక! ఈ పతాకను [illegible] చేయుటకు మన ప్రాణములైన [illegible]"

బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యాలయము [illegible] బజారు [illegible] కార్యాలయములను పుష్పములతో [illegible] నలంకరింపబడి యుండెను. అప్పుడు గూడ జాతీయపతాకను ప్రతిష్ఠించు సందర్భమున అధికోత్సాహము ప్రకటింప [illegible]

కలకత్తా కార్పొరేషను భవనములపై పతాక స్థాపింపబడుట

కలకత్తా, జనవరి 26 — కలకత్తా కార్పొరేషను యొక్క చరిత్రలో నిప్పటికి కార్పొరేషను భవనముల మీద జాతీయ పతాక [illegible] కలకత్తా కార్పొరేషను [illegible] సభ [illegible] మునిసిపల్ కార్యాలయము [illegible] జాతీయపతాకను ప్రతిష్ఠింపవలెనని తీర్మానించిరి. [illegible] డిప్యూటీ మేయరగు [illegible] జాతీయ పతాకోత్సవము [illegible] పతాకను [illegible] స్వాతంత్ర్యము గడించుటకు [illegible] స్థిర సంకల్పము, నిశ్చయ భావమును ఈ జాతీయపతాక ప్రకటించుచున్నది. [illegible] ఈ నగరము యొక్క [illegible] మీద నీ పతాకను ఎగురవేయుటవలన, పౌరుల [illegible] సంపాదనా తత్పరత్వము [illegible] ప్రకటమగుచున్న [illegible] ప్రజలు ఉత్సాహ [illegible] ఈ నగర పురపాలక సంఘము [illegible] ఈ పతాక ప్రకటించుచున్నది. [illegible] పురపాలక సంఘమువారు జాతీయపతాకను ప్రతిష్ఠించి యితర పురపాలకసంఘములకు మార్గదర్శులై [illegible] గర్వపడవలసియున్నది. [illegible] ఈ పురపాలక సంఘము యొక్క గౌరవ ప్రతిష్ఠలు [illegible] నేను నిశ్చయముగా చెప్పగలను."

ఈ ఉదయము కార్పొరేషను భవనములలో జరిగిన [illegible] గంభీరతరముగాను, చిత్తాకర్షకముగాను నుండెను. [illegible] పురపాలక సంఘము యొక్క [illegible] గంభీరముగాను [illegible] మేయరు [illegible] జనసమూహము [illegible] ఎంతయు [illegible] ఈ జాతీయపతాక క్రింద [illegible] ప్రజలు [illegible] మేయరు పతాకను [illegible] పైనిలచి [illegible] మేయరుగారు [illegible] ప్రజలు [illegible] మేయరు సేన్ గుప్తాగారు [illegible] నుండి [illegible]

కార్పొరేషన్ సభలో మేయరుగారి యుపన్యాసము

26 తారీఖు ఆదివారము ఉదయము 9 గంటలకు కార్పొరేషను [illegible] శ్రీయుత [illegible] సభయందు జాతీయ పతాకను ప్రతిష్ఠించ [illegible]

[illegible] గలుగునని తీర్మానము ప్రతిపాదించుచు [illegible] మనదేశ జాతీయ ప్రతిష్ఠాపనలు [illegible] ప్రతిష్ఠింపబడుటవలన జాతీయ పతాకకు గలుగుచున్న అగౌరవము [illegible] యూనియన్ జాకు ప్రతిష్ఠించుట [illegible] కష్టముగా నున్నది. ఆంగ్లేయుల [illegible] ఆంగ్లేయ పతాకను [illegible] ప్రకటించుట లేదు. కాని ఇతరుల పతాకకంటె [illegible] గౌరవము [illegible] వారియెడల ఉదాసీనత వహించుచున్నారని తలపరాదు."

తీర్మానమునకు 7 మహమ్మదీయులు మాత్రమే వ్యతిరేకులుగానుండిరి. 86 గురు అనుకూలముగనుండిరి. అధిక సంఖ్యాకులచే తీర్మానము ఆమోదింపబడెను.

[illegible] ఉత్సాహము

సంపూర్ణ స్వాతంత్ర్య [illegible] [illegible] శ్రీయుత [illegible] సభయందు [illegible] నగరము యొక్క నానా భాగములలో శ్రీ [illegible] కీర్తనలు గావించిరి. [illegible] బ్రహ్మాండమైన జనసమూహము, నగర కీర్తనము గావించెను. ఒక్కొక్కమైలు [illegible] ఊరేగింపు ప్రధాన రాజమార్గములగుండ పోయి, [illegible] సభ గావించెను. [illegible] గారు అధ్యక్షత వహించియుండిరి. దాదాపు 25 వేల ప్రజలు సభకు వచ్చియుండిరి. సభలో [illegible] స్వాతంత్ర్య తీర్మానము [illegible] ఏకగ్రీవముగా నామోదింపబడెను.

అన్సారీ జాతీయ పతాకను ప్రతిష్ఠించుట

అంతకు పూర్వము [illegible] డాక్టరు అన్సారీగారు జాతీయ పతాకను ప్రతిష్ఠించిరి. జాతీయ పతాకను ప్రతిష్ఠించుచు [illegible] ఏకమైనగాని [illegible] కార్యక్రమము [illegible] ఈ [illegible] భారత్ [illegible] [illegible] శ్రీ గాంధి [illegible] నుండిరి.

స్త్రీల సభ

ఆర్యసమాజభవనమున నొక స్త్రీల సభ జరిగెను. [illegible] గారు అధ్యక్షత వహించిరి. దాదాపు రెండు వేలమంది స్త్రీలు సభకు వచ్చిరి. స్వాతంత్ర్య తీర్మానము ఆమోదింపబడెను. స్త్రీలు జాతీయ స్వాతంత్ర్యోద్యమమున పురుషులతో పాటు ప్రయత్నము చేయవలసినదని [illegible] గావింపబడెను.

(ఫ్రీ ప్రెస్)

అహమ్మదాబాదు ఉత్సవము 1921 సంవత్సరమును జ్ఞాపకము చేసినది

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమ్మదాబాదు, జనవరి 26 — [illegible] జరిగిన ఉత్సవము [illegible] ఉత్సవము [illegible] శ్రీయుత వల్లభభాయి పటేల్ గారి నాయకత్వమున [illegible] జరిగెను. [illegible] జాతీయగీతములను పాడుకొనుచు, వందేమాతరము మొదలగు కేకలను వేసికొనుచు [illegible] బయలుదేరి నగరమునందలి ప్రధాన రాజమార్గముల గుండా [illegible] చేరి సభగా సమావేశమైరి. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము శ్రీయుత వల్లభభాయి పటేల్ గారిచే [illegible] ఏకగ్రీవముగా సంగీకరింపబడెను. [illegible] పోలీసులు [illegible] గావించి, [illegible] గాంధి [illegible] స్వాతంత్ర్య తీర్మానమును గావించిరి. ఈ ఊరేగింపును, ఉత్సవమును చూచుటకు చాలమంది మహమ్మదీయులు వచ్చిరిగాని, వారు ఉత్సవములో చేరలేదు. మధ్యాహ్నము హిందు దుకాణదారులు దుకాణములను మూసివేసిరి.

వల్లభభాయి పటేలు జాతీయ పతాకోత్సవము నెరపుట

జాతీయ పతాక ప్రతిష్ఠాపనముతో సీరోజు అహమ్మదాబాదులో స్వాతంత్ర్య వారము ప్రారంభమయ్యెను. [illegible] రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ ఆవరణలో పతాకను ప్రతిష్ఠించుచు జాతీయ పతాకయొక్క గౌరవమును కాపాడుటకు [illegible] సిద్ధముగా నుండవలెనని [illegible] వల్లభభాయిగారు బోధించిరి.

సహాయ నిరాకరణోద్యమములో పాల్గొని మహమ్మదీయులు [illegible] సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవములో [illegible] పాల్గొనవలెనని కరపత్రములు పంచిపెట్టబడెను.

బెంగుళూరు మేజిస్ట్రేటు నిషేధపు ఉత్తరువులు

25 తారీఖు సాయంత్రము సభజరిపి ప్రజలు తీర్మానము నామోదించుట

బెంగుళూరు, జనవరి 26 — తారీఖునుండి 31 తారీఖు వరకు బెంగుళూరు జిల్లాలో [illegible] సభలుగాని, నగరసంకీర్తనలుగాని, సమావేశములుగాని జరుగరాదని బెంగుళూరు మేజిస్ట్రేటు ఉత్తరువులను జారీచేసిరి. కనుక బెంగుళూరు పౌరులు 26 తారీఖు ఉదయమునకే గాంధి మైదానమందు సభ గావించి స్వాతంత్ర్య [illegible] [illegible] ప్రతిపాదనోత్సవము [illegible] కాంగ్రెస్ [illegible] [illegible] నిషేధపు ఉత్తరువులు [illegible] రాత్రి 12 గంటలు దాటినవరువాత [illegible] సభ [illegible] గంటలకు సమావేశమైరి.

బొంబాయిలో ప్రదర్శనములు

[illegible] ప్రయత్నించుట

బొంబాయి, జనవరి 26 — బొంబాయిలో స్వాతంత్ర్యోత్సవము [illegible] పతాకను [illegible] బొంబాయి కాంగ్రెసు [illegible] ప్రజలు [illegible] దేశము యొక్క అస్వాతంత్ర్యము [illegible] స్వాతంత్ర్యము [illegible] ప్రబోధం [illegible] ఒక్కొక్కరు [illegible] స్వాతంత్ర్య సంబంధమగు [illegible] నగరములో హిందూ [illegible] కష్టము [illegible]

చౌపత్తిలో మహాసభ

చౌపత్తిలో మహాసభ సమావేశమయ్యెను. [illegible] అధ్యక్షత వహించెను. [illegible] తరువాత [illegible] శ్రీ [illegible] తీర్మానమును [illegible] జమునాలాల్ [illegible] దానిని [illegible] మిల్లు పనివారు, [illegible] సంఘము [illegible] కాంగ్రెస్ తీర్మానము [illegible] స్వాతంత్ర్యము [illegible] సభనుండి కొందరు వెడలిపోయిరి. అంతట [illegible] పాండేగారిని [illegible] కార్మికులు [illegible] జాతీయ పతాకను [illegible] ప్రయత్నించిరి. ఒక [illegible] జాతీయ పతాకను చించివేయ [illegible] కాని దానిని [illegible] ఇంతలో [illegible] కార్మికులు [illegible] బొంబాయి కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి [illegible] మోహం [illegible] ఇంతలో కార్మికులు [illegible] పలాయితులై [illegible] కాంగ్రెసు తీర్మానమును [illegible]

అలహాబాదులో ఉత్సవములు

[illegible] పతాకను [illegible]

అలహాబాదు, జనవరి 26 — ఈ నగరమున స్వాతంత్ర్యోత్సవములు ఉత్సాహకరముగా జరిగినవి. సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవములో [illegible] విశ్వవిద్యాలయోపాధ్యాయుడు [illegible] జాతీయజెండాలను ప్రతిష్ఠించుటకు ఉదయమునుండి ప్రయత్నములు జరుగుచుండెను. [illegible] భవనముపై ఒకజెండా ప్రతిష్ఠింపబడెను. ఆ భవనము [illegible] విద్యార్థులు [illegible] జెండాను ప్రతిష్ఠింపగలిగిరి.

[illegible] పండిత జవాహర్లాల్ [illegible] ప్రవేశించిరి. సాయంత్రము పండిత మోతీలాల్ [illegible] సభ జరిగెను. తీర్మానము పండిత జవాహర్లాల్ గారిచే నుపపాదింపబడెను. [illegible] నామోదింపబడెను. [illegible] ఉపన్యాసము [illegible]



రౌండుటేబిలు సమావేశము

రౌండుటేబిలు సమావేశము పట్ల నింతకు పూర్వ మేమైన ఆశలున్నవారికి రాజప్రతినిధిగారు సగిన ప్రసంగముతో ఆశలన్నియు చల్లారగలవు! శాసనసభలలో నిలిచియుండి, స్వారాజ్యమును సాధింప దలచిన జాతీయపక్ష సభ్యులు తమ ఆశాభంగమును స్పష్టముగ తెలిపిరి. ఈ పక్షము వందు ముఖ్యులగు ఆనీగారు "రాజప్రతినిధి ప్రసంగము ఆశాభంగకరముగ నుండుటయే గాక, దేశాభివృద్ధికి ప్రతిబంధకముగగూడ నున్న"దని చాటిరి. హిందూస్థాన్ టైమ్సు పత్రిక సూచించినటుల రస్సెలు ప్రభువు ప్రసంగమునకును దీనికిని ఎంచదగిన భేదము గనుపింపదు. శబ్దప్రయోగమునందు కొంత భేద మున్నను, పర్యవసాన మొక్కటే యయ్యెను. గాంధి మహాత్ముడు రాజప్రతినిధిగారితో జరిగిన సమావేశములో అడుగదగిన ముఖ్యప్రశ్నల నడిగి, రౌండుటేబిలు సమావేశముతో తమకు సంబంధ మక్కర లేదని నిశ్చయించిరి. తామును, పండిత మోతీలాల్ నెహ్రూగారును అవలంబించిన పద్ధతివలన, దేశమునకు లాభమే చేకూరె నని, మహాత్ముడు చాటుచున్నాడు. ఇంకను రౌండుటేబిలు సమావేశమునందు నమ్మకమున్నవారు అక్కడకు వెడలి, స్వాతంత్ర్యము విషయమున ఎంచదగిన లాభమును చేకూర్చిరో, అట్టివారికి కాంగ్రెసు కింకరాగతురాలగు నని, మహాత్ముడు చెప్పుచున్నాడు.

సహకారవాదులు రౌండుటేబిలు సమావేశమునకు వెడలివచ్చువరకు, శాసనోల్లంఘనము కూడదనియు, ఆసమావేశములో నెట్టి యనుకూలఫలము గలుగనిచో, తాము గాంధి మహాత్మునకు తోడ్పడెద మనియు, ఐయ్యరుగారు వాగ్దానము చేయుచున్నారు. గౌరవప్రద మగు సమాధానమున కవకాశమున్నచో, మహాత్ము డందు కిష్టుండని, ఐయ్యరుగారు గుర్తించుటమేలు కాని, వీరి ఆశల కెట్టి యవకాశము గనుపింపదు. రౌండుటేబిలు సమావేశ మనిన, ప్రజాప్రతినిధులును ప్రభుత్వప్రతినిధులును సమానస్థాన మాక్రమించి, సంప్రతింపవలెను. వీరు గావించెడి నిర్ణయము ననుసరించి, శాసనము నిర్మింపబడవలయును. రాజప్రతినిధి ప్రసంగముప్రకారము, అట్టి తీర్మానము జరుగుట గాని, దానిని ప్రభుత్వమువారుగాని, పార్లమెంటు సభవారుగాని ఆమోదించి శాసనము గావించుట గాని, కట్టడి చేయబడదు. ఈసంగతినే మహాత్ముడు రాజప్రతినిధిగారిని అడుగగోరెను. రాజప్రతినిధిగారి ప్రసంగము మహాత్ముని ప్రశ్నకు జవా బని చెప్పవచ్చును. ఇట్టి పద్ధతి ఆచరణ యోగ్యము గాదనియు, అసంభవ మనియు, ఇర్విను ప్రభువుగారు దెలిపిరి. అటు లగుచో, ఇంత కాలమునుండియు జరిగిన అట్టహాసమునకు ఫల మేమి? సైమను కమిషనును బహిష్కరించినవారు, రౌండుటేబిలు సమావేశమునందు తమ మొరను వెల్లడిచేయవచ్చును.

అంతకన్నను వేరులాభ ముండదు. సైమను కమిషను రిపోర్టు కుండు విలువ, వీరి మొరల కుండజాలదు. సైమను కమిషను రిపోర్టు సూచన లెట్టులుండునో, తెలుపనక్కర లేదు. ఇందునుగూర్చి వెలువడుచున్న వదంతుల బట్టి, అధినివేశస్వాతంత్ర్యమున కవి తోడ్పడవనుట నిశ్చయము. రాజప్రతినిధి ప్రకటనము గమ్యస్థానమును మాత్రమే సూచించెనట. "నిరంతర లాభ మేమి? గమ్యస్థాన మిది వరకే ప్రకటింపబడెను. సర్ మాల్కాం హెయిలీ గారి అవస్థను లేకున్నచో, దీని విషయమై ఎట్టి సందియము గలిగియుండదు. భారతీయు లింత కాలము నుండియు గోరుచున్నది, తక్షణ అధినివేశస్వాతంత్ర్యముగాని, దూరాదర్శము గాజాలదు. రౌండుటేబిలు సమావేశము, తక్షణ స్వాతంత్ర్య సిద్ధికి తోడ్పడినచో లాభకరముగాని, దూరాదర్శమును నిరూపించిన నేమిఫల ముండును? ఇందువలన వ్యయప్రయాసలు గలుగుట దప్ప వేరు ప్రయోజన ముండదు. గమ్యస్థానమును తెలిపినమాత్రాన, దానిని జేరుటులనే ఎంచవలయునని తా మెన్నడును హిందూదేశమును భ్రమపెట్టలేదని, రాజప్రతినిధిగారు నుడివిరి. వీరియుద్దేశ్య మేది యయినను, భ్రమపడినవారు పలువురు కలరని నుడువవచ్చును. మితవాదు లిట్టి కోటిలో చేరియున్నారు. తక్షణ అధినివేశస్వాతంత్ర్యము వాగ్దానము చేయబడినటులనే, వీరిలో పెక్కుగారు భావించిరి.

రాజప్రతినిధి ప్రసంగమువలన, హిందూదేశ మింకను చాలదూరము ప్రయాణము చేయవలసి యున్నదని, వారు అభిప్రాయపడుచున్నటుల గ్రహింపవచ్చును. రౌండుటేబిలు సమావేశమునందు అధికసంఖ్యాకుల యభిప్రాయము ప్రకారము నిర్ణయము జరుగదని, స్పష్టము గావింపబడినది. పార్లమెంటు సభపైనను, బ్రిటీషు ప్రభుత్వముపైనను మాత్రమే, సంపూర్ణబాధ్యత గల దని సూచింపబడెను. రౌండుటేబిలు సమావేశము సలహాసంఘముగ నయినను పనికివచ్చునని తోచదు. ఇట్టి యేర్పాటును రౌండుటేబిలు సమావేశ మనుట కన్నను హాస్యాస్పదమగు విషయము వేరుండదు. దీనియందు గూడెడి వివిధజాతులవారును, వివిధమతములవారును, వివిధ రాజకీయపక్షములవారును, ఇచ్చవచ్చిన రీతిని మొరపెట్టుకొనవచ్చును. అంతియగాని, వీరందరు గలసి యొక నిర్ణయమునకు వచ్చుటకు వీలుండదు. సర్ సప్రూగారుగూడ రాజప్రతినిధి ప్రసంగమువలన ఉత్సాహము జెందజాలరయిరి. అధినివేశస్వాతంత్ర్యము లభింపకపోగ, రాజప్రతినిధిగారి ప్రసంగమువలన తేలిన దేమి? లా-ఆర్డరులను కాపాడు నెపముతో, తీవ్రనిర్బంధప్రయోగము గావింపబడు నని వెల్లడియగుచున్నది. శాసనోల్లంఘనము సత్యాగ్రహాందోళనలో తీవ్రపద్ధతి యయినను, దీనిని అక్రమ మని, ఎంతెంగ గేవలను దలచియుండలేము.

గాంధిమహాత్ముడు దక్షిణాఫ్రికాలో నవలంబించిన శాసనోల్లంఘనము సక్రమమయినమార్గ మని, స్మట్సు ప్రభువుగారు వెనుక సూచించియుండిరి. ఇర్విను ప్రభువు ఇందుకు విరుద్ధముగ ప్రసంగించెను. ఆనీగారు దెలిపినటుల, శాంతిసహిత శాసనోల్లంఘనము సక్రమమాందోళనపద్ధతి యని నాగరిక దేశములన్నిటిలో గుర్తింపబడెను. అట్టితరి, నిర్బంధప్రయోగమువలన, రాజప్రతినిధిగారిసంకల్పము నెరవేరజాలదని, ఆనీగారు సూచించుటలో, సత్యమునే వచించిరి. రాజకీయనిర్బంధితుల విడుదల గూర్చి రాజప్రతినిధిగారు అసలే ఎత్తుకొనరయిరి. ఇట్టిసందర్భములలో మితవాదులయినను, రౌండుటేబిలుసమావేశమునందు గౌరవముతో నెట్లు పాల్గొనగలరో తెలియకున్నది. ఇకనయినను, జాతీయపక్షమువారు శాసనసభ్యత్వములకు రాజీనామా నిచ్చి, కాంగ్రెసు ప్రయత్నములకు తోడ్పడుట యవసరము గాదా? ఊరక యాశాభంగమును తెలిపినమాత్రాన నేమి ప్రయోజన ముండును? నిర్బంధవిధానమువలన పరిస్థితులు చక్కబడ వని, జాతీయపక్షమువారు తెలుపరచిరి. వీరింకను శాసనసభలలో నిలిచియుండుచో, నిర్బంధవిధానమునకు తోడ్పడుట దప్ప వేరులాభమును సమకూర్పజాలరు. ఏ దేశమునను అవకాశముల నుపయోగించిన విషయమును, పోయినవిధమును చరిత్ర వివరించు నని, రాజప్రతినిధిగారు చాటిరి.

కాని, బ్రిటిషువారు అమూల్యావకాశమును కోల్పోయిరని, చరిత్ర కాకడు లిఖింపదా? కలకత్తా కాంగ్రెసు సభవా రిచ్చిన అవకాశమును ఇంగ్లండు జారవిడిచి యుండలేదా? భారతీయులు రౌండుటేబిలు సమావేశావకాశమును విడుచుటలో, పరదృష్టినే చూపిరి వలన, ఎండమావుల గాంచి, నీరని భ్రమింపరయిరి. అటుల భ్రమించినచో, దేశమునకు మితిలేని కాలహరణము జరిగెడిది. దేశము సందిగ్ధస్థితిలోనుండి ఏమి చేయుటకును వీలు లేకపోయెడిది. ప్రస్తుతస్థితిలో, భారతీయులు తమ బాధ్యతను విధ్యుక్తముగ నిర్వహించిరని, చరిత్రకారులు తేటపరుపకమానరు. భావిపరిణామమునకు, వారిపై నెట్టి బాధ్యత యుండజాలదు. అనుకూలావకాశమును కోల్పోయిన ఇంగ్లండే, భావిపరిణామమునకు బాధ్యత వహింపవలయును. అధినివేశ స్వాతంత్ర్యమును పొందుటకు, చాల ఇబ్బందులు గలవని, రాజప్రతినిధిగారు చాటిరి. కస్సర్వా(?) ముఖ్యులు యిట్టి ఇబ్బందులను గొరంతలు కొండంతల జేయుట సామాన్య మయినది. జాతిమతకలహములు, విద్యావిహీనత, మున్నగు ఆటంకములను జూపుట యాచారమయినది. రాజప్రతినిధిగారును ఈ మార్గమునే అనుసరించిరి.

స్వరాజ్యసిద్ధివలన గాని, యిట్టి యిబ్బందులన్నియు తీరవని, తెలిసినవిషయమే. రౌండుటేబిలు సమావేశము యిట్టి ఇబ్బందులను గూర్చి చర్చించుటతోనే కాలము గడపవచ్చును. ఇందుకు దోడుగ వివిధసంఘముల ప్రతినిధులు తమ తమ లాభములకై పోరాడుటతో, సమావేశము పరిసమాప్తి జెందుట సహజము. అంతియు గాని, స్వాతంత్ర్యమున కేది ముఖ్యమో, ఆ విషయమును నిర్ణయించుటకు, రౌండుటేబిలు సమావేశము పూనదని, ఊహింపవచ్చును. సమావేశములో పెక్కు సమస్యల విషయమై తమతో సంప్రతింపవచ్చు నని, రాజప్రతినిధిగారు నుడివిరి. వివిధసంఘములవారును

తమ తమ హక్కులను ప్రతిపాదించుచు, తమకు ప్రాతినిధ్య ముండితీరవలయు నని తెలుపకమానరు ఇంగ్లండుకు బోవుటకు అహమహమికను జూపక మానరు. రాజప్రతినిధిగారి ప్రసంగమునందు ఒక్క విషయము మాత్రము సత్యమును దెలుపుచున్నది. హిందూదేశపు భావ్యాభివృద్ధి హిందూదేశముపైననే ఆధారపడునని వీరు దెల్పిరి. ఈసంగతిని మితవాదులును ఇతర సహకారవాదులును గుర్తించునెడల, రౌండు టేబిలు సమావేశముపై నాధారపడక, స్వశక్తిపై నాధారపడి స్వరాజ్యసిద్ధి గాంచుట, సుకరమని ఎంచగలరు. సత్వర అధినివేశ స్వాతంత్ర్యసిద్ధికి, రౌండు టేబిలు సమావేశము తోడ్పడ దని ఎరిగియు, వారు దాని యందు ప్రవేశించుచో, దేశగౌరవమునకును ఆత్మ గౌరవమునకును గూడ, హానిని గలిగించెదరు. రాజప్రతినిధి ప్రసంగము వలన, రౌండు టేబిలు సమావేశము విషయమై గల సందియము లన్నియు తీరె నవి. దిస్సాంసీపు సహకారవాదుల ఆశలుగూడ అంత రించినవి. మాలవ్యాగారికి గూడ నిరాశ గలిగినది. వీ రికముం దేమి చేసెదరు? కాంగ్రెసు ప్రయత్నము లకు చేయూత నొసగక, వీరి కనీసధర్మ మని తెలుపనక్కరలేదు. ఇతఃపటిము లేటుల మొగి నను, కాంగ్రెసు సభ్యుల ధర్మము స్పష్టమే. కాంగ్రెసు సభ్యులు రౌండుటేబిలు సమావేశము మున్నగు నిరర్థకసమావేశములపై నాశ బెట్టికొనక, స్వశక్తిద్వారా స్వరాజ్యము బడయుట యత్యవసరము. వేరొకమార్గముతో బని యుండదు. ఏట్టి సందర్భములలో నయినను శాంతిపథమును విడనాడకుండుట ముఖ్యావశ్యకము

లాహోరు కాంగ్రెసుసభ : బ్రిటీషు పత్రికలు

ఈవారం మందిన బ్రిటీషుపత్రికలు లాహోరు కాంగ్రెసు తీర్మానములపట్ల ఆగ్రహము జూపుచు, మితవాదసమావేశతీర్మానములను కొనియాడు చున్నవి. లండను టైమ్సుపత్రిక మండిపడినది అయి నను, కాంగ్రెసు పలుకుబడిని చులకన జేయుటకు వీలు లేదని, యీపత్రిక భావించుచున్నది. కాంగ్రెసు సలిపెడి ప్రచారమును, మరియొక సంస్థ జరుపదని, ఈపత్రిక చాటుచున్నది. దేశభాషా పత్రికలు కాంగ్రెసు సందేశమును వ్యాపింపజేయు టకు ప్రబలాధారముగ నున్నవని, ఈపత్రిక గోల పెట్టుచున్నది. బర్కెన్‌హెడ్డు ప్రభువుగారి దేశ భాషా పత్రికా నిరసనమునకు కారణ మెద్దియో, దీనినిబట్టి గ్రహింపవచ్చును. రౌండుటేబిలు సమావేశమును కాంగ్రెసు సంఘము వారు బహిష్కరించినందుకు మాత్రము ఈ పత్రిక చింతింపక, ఇతరపక్షములవారు ఈ సమావేశము నకు వచ్చిన చాలునను చున్నది. కారణము విదితమే. అధినివేశస్వాతంత్ర్యప్రదానముతో నిమిత్తము దప్పి పోవును. ఏట్టి నిస్సారమగు సంస్కరణముల నొసగి నను, సరిపోవును. ఇకమీఁద కాంగ్రెసు ప్రచారమును సహింపగూడదని, ఈ పత్రిక ప్రభుత్వమునకు సలహా నిచ్చుచున్నది. మితవాద సినిమియమున స్థైర్యము వహించి, కాంగ్రెసు నెదరింపవలయు ననియు, నిష్క్రమిలిన చాలదనియు, టైమ్సు పత్రిక ఎచ్చరించుచు న్నది. చెన్నపురిలో గూడిన మితవాదసమావేశ మువారు అధినివేశస్వాతంత్ర్యమునకు సూచించిన మినహాయింపు లీ పత్రికకు సమంజసముగ నున్నవి. ఇట్టి మినహాయింపుల గూర్చియే పట్టుదల జూపి, స్వాతంత్ర్యసిద్ధి కాటంకము గలిగించుటకు టైమ్సు పత్రికకు సందు చిక్కకమానదు. నేషను పత్రిక, కాంగ్రెసు సభ్యులు రౌండుటేబిలు సమావేశము నకు రాని విచారము జూపినను, మితవాద నాయకులు వచ్చి, వారు లేని లోపమును తీర్పవలె నని కోరుచున్నది. లిబరలు పక్ష పత్రిక యగు మాంచెస్టరు గార్డియను పత్రికను, లాహోరు కాంగ్రెసు నిర్ణయము తలక్రిందుల జేసెను. కన్సర్వేటివు పత్రికల కన్నను ఈ పత్రిక మరింత కారులరచుచున్నది. మాంచెస్టరు గార్డియను పత్రిక, సత్యమును దెలిపి వందలకు మాత్రము, ఈ పత్రిక నభినందింప వచ్చును. కాంగ్రెసు సభ వారు బెదరించి విశాలసంస్కరణములను సంపాదింప దలచిరట. అధినివేశస్వాతంత్ర్యమును ప్రసాదించుచో, బ్రిటీషువారి స్వలాభమునకు భంగము కలుగు నని ఈ పత్రిక స్పష్టపరచుచున్నది. భూప్రపంచమున తన పలుకుబడిని నిలుపుకొనుటకుగాను, హిందూ దేశమునుండి ఇంగ్లండు సైన్యమును ఇతర సౌకర్యములను సంపాదింప వలయు ననియు, అధినివేశస్వాతంత్ర్యమునకు పిమ్మట అట్టియవకాశ మంతరించు ననియు, ఈ పత్రిక విచారించుచున్నది. హిందూ దేశము, ఇంగ్లండుకు శ్రేష్ఠమగు మార్కెట్టుగ నున్నదట. అందుచే హిందూదేశము నేటిరుస నయి నను, ఇంగ్లండు తన వశమునం దుంచుకొనవలయు నని, ఈ పత్రిక దెలుపుచున్నది. దీనిబట్టి చూడ, బ్రిటీషువారు హిందూదేశమునకు అధినివేశస్వాతంత్ర్యమును త్వరలో నొసగుటకు సమ్మతింపరని స్పష్టమగును. వీరికి స్వలాభమే ముఖ్యముగ ప్రేరేపించును. హిందూదేశ రాజకీయనాయకులు రాష్ట్రీయ స్వాతంత్ర్యము ప్రసాదింపబడు ననితలచి, కేంద్ర ప్రభుత్వమున బాధ్యతను ప్రవేశ పెట్టకుండ రాష్ట్రీయస్వాతంత్ర్యము నొసగి ప్రయోజనము లేదని, చాటుచున్నారట. రాష్ట్రముల కయినను స్వపరిపాలన మిచ్చుట అపాయ మనియే, ఈపత్రిక తలంచుచున్నది. లా ఆర్డినెన్సుల ట్రాన్స్ఫరు విషయమై ఈపత్రిక భయము జూపుచున్నది. మితవాదులను బుజ్జగించునపుడు గూడ, ఈ పత్రికలు అధినివేశస్వాతంత్ర్యప్రదానము నామోదింపకున్నవి

పూర్ణస్వరాజ్యదినోత్సవములు

నిన్నటిదినము ఆసేతుహిమాచలపర్యంతము జరిగిన పూర్ణస్వరాజ్యదినోత్సవములు, శాంతము గను, జయప్రదముగను నిర్వహింపబడినందుల కెంతయు సంతసించెదము. చెన్నపురిలో తమిళనాడు కాంగ్రెసు సంఘమువారును, ఆంధ్ర కాంగ్రెసు సంఘమువారును స్వాతంత్ర్య దినోత్సవమును చక్కగ నిర్వర్తించిరి. ప్రధానపట్టణములలోను, గ్రామములలోను గూడ ఉత్సవములు బాగుగ నిర్వహింపబడినటుల, వార్తలు దెలుపుచున్నవి. కాంగ్రెసు ఆదేశమును భారతీయులు నిర్వహించి, కాంగ్రెసుపట్ల గల భక్తిని కనుపఱచిరి. పూర్ణస్వరాజ్యమే దేశలక్ష్య మని ప్రపంచమునకు నిరూపించిరి ఈ లక్ష్యమును జేరుటకుగాను ప్రజలు కృతనిశ్చయులై యున్నటుల వెల్లడి యయ్యెను. స్వాతంత్ర్య పతాకము దేశమం దంతటను వెల్లివిరిసెను. హిందూదేశ ప్రధానసగర మగు ఢిల్లీలో జాతీయ పతాకమును డాక్టరు అన్సారీగారు నెలకొల్పి, దీని ప్రాముఖ్యమును తెలుపరచిరి. కలకత్తా కార్పొరేషను భవనముపై జాతీయపతాకము స్థాపింపబడెను. కలకత్తా కార్పొరేషను సంఘము దేశములోని స్థానిక సంఘముల కన్నిటికిని మార్గము జూపినది. కాంగ్రెసు నాయకులు నిర్బంధింపబడినను, స్వాతంత్ర్య పతాకమును దేశము విడనాడదని, నిరూపింపబడెను. ఇకముందు పతాకమునకు అగౌరవమగు నెట్టికార్యమును భారతీయులు జరుపరని విశ్వసింపవచ్చును. ఆంధ్రదేశముకూడ నిరుపమానోత్సాహము జూపుచున్నది. దేశస్వాతంత్ర్యసిద్ధికై పాటుబడుటలో ఆంధ్రదేశము ఇతరరాష్ట్రములకు దీసిపోవనుట, కెట్టి సందియము ముండజాలదు. దేశమం దంతటను పూర్ణ స్వరాజ్యవాదము మారుమ్రోగుచున్నపుడు, దీని నణచివైచుటకు సాధ్యపడజాలదు. నిర్బంధము లీయుద్యమమును మరింత యధికముగ వ్యాపింప జేయునుగాని, తగ్గింపజాలవు. 26 తేదిని భారతీయులు కాంగ్రెసు ఆజ్ఞలను నిర్వహించినరీతిని, యిక ముందు గూడ నిర్వహించెదరుగాక!

రాజప్రతినిధి యుపన్యాసము

పత్రికాభిప్రాయములు

కూతెన ఢిల్లీ, జన 26 — రాజప్రతినిధిగారి యుపన్యాసమును విమర్శించుచు, 'తేజ్' పత్రిక యిటుల వ్రాయుచున్నది — "రౌండు టేబిలు సమావేశమును గురించి యేమేమో యాశలను గల్పించుకొని యున్నవారలయొక్క కండ్లను తెరచినదులకు రాజప్రతినిధిగారిని అభినందింప వచ్చును. ప్రభుత్వమువారి యధికారము వదలాయింపబడుటనుగూర్చి రాజప్రతినిధిగారు ప్రసంగించుట యనవసరము, యీసందర్భమునకు తూచాను ఇందుకు ఫలితముగా, రాజప్రతినిధిగారి ప్రకటనవలన గలిగిన నిస్పృహాభావము నశింపగలదు"

'హిందూస్థాన్ టైమ్సు'

పత్రిక ప్రధానవ్యాసములో నిటుల వ్రాయుచున్నది — "హిందూస్థానమందలి స్థితిగతులను రాజప్రతినిధి బాగుగా గ్రహించలేదని చెప్పవలసియున్నది. అధినివేశప్రతిపత్తిని గూర్చి వారు వాడిన మాటలకును, ఇటీవల రష్యాలు ప్రభువు నిర్లక్ష్యముగా వాడినమాటలకును వ్యత్యాస మెక్కువ లేదు. మితవాదులుగూడా తమనమ్మకమును గోల్పోయిరని మనము స్పష్టీకరింపవలసియున్నది" (శ్రీ ప్రె)

పటేలుగారితో వైస్రాయిగారు మాటాడరు

అసెంబ్లీసభలో ప్రేక్షకజనమును గ్యాలరీలనుండి వెడలగొట్టుట న్యాయమా? అన్యాయమా?

నిర్ధారణ చేయబడును

ఢిల్లీ, జనవరి 25 — వైస్రాయిగారు రేపు (అనగా 26-1-30 తేదిని) పటేలుగారితో మాటలాడుటకు అనుమతించిరి. అసెంబ్లీ సభాధ్యక్షునియందుండి ప్రేక్షకులను పటేలుగారు వెడలగొట్టయుండుటలో గల న్యాయాన్యాయములను గూర్చి మాటాడరు (అ ప్రె)

వి యస్ శ్రీనివాస శాస్త్రిగారి స్వస్థత

బెంగుళూరులో సుఖముగానున్నారు

బెంగుళూరు, జనవరి 25 — వి యస్ శ్రీనివాస శాస్త్రిగారు కొన్నాళ్ల క్రిందట దేహములోని అస్వస్థతవలన చికిత్సపొందుచుండిరి. ఇప్పుడు స్వస్థతగానున్నారు. ప్రస్తుత రాజకీయ విషయములగూర్చి వాదప్రతివాదములను చేయుటకువారిప్పుడు అంగీకరించుట లేదు (అ ప్రె.)

చెన్నపురి శాసనసభ

రాజప్రతినిధిగారి ప్రకటనకు ఆమోదము

ఢిల్లీ నాయకుల ప్రకటనలోని షరతులను నిరాకరించుట.

శ్రీ ఏ. రంగనాథ ముదలియారుగారి సవరణ

నేడు ఉదయము 11 గంటలకు చెన్నపురి శాసనసభ డిప్యూటీ ప్రెసిడెంటు శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మి రెడ్డిగారి అగ్రాసనాధిపత్యము క్రింద సమావేశమాయెను. సభకు హాజరైన సభ్యుల సంఖ్య చాలా స్వల్పముగనే యుండెను. జస్టిసు పక్షమువారికి కాంగ్రెసువారిచే ఖాళీ చేయబడిన ప్రతికూల పక్షపు స్థానములందు ఆసనము లమర్చబడెను. ప్రతికూల పక్ష నాయకులగు సి. వెంకటపతిరాజుగారు కూర్చుండు స్థానములో ప్రస్తుతము జస్టిసుపక్ష నాయకులగు దీ॥ బ॥ మునిస్వామి నాయుడుగారికి వసతి యేర్పరుపబడినది. వారికి ప్రక్కన మామూలుగా శ్రీ ఏ. రంగనాథ ముదలియారుగారి స్వతంత్ర జాతీయ పక్షము వారు కూర్చుండిరి.

ప్రశ్నోత్తరములు ముగిసినవెంటనే శ్రీ గోకా పి. వి. యస్. నరసింహరాజుగారు అగ్రాసనము వహించిరి. దీ॥ బ॥ పి. కేశవ పిళ్లెగారు రాజప్రతినిధిగారి ప్రకటనను గూర్చి తీర్మానమును సభలో ప్రతిపాదించిరి.

తీర్మానము

"1929 సం॥ అక్టోబరు 31వ తేదీయందు రాజప్రతినిధిగారు అధినివేశ ప్రతిపత్తి, రౌండుటేబిలు సమావేశములను గూర్చి గావించిన సమయానుకూలమును, రాజ్య దక్షతను సూచించెడి ప్రకటన సభవారు హర్షించుచున్నది. సదరు ప్రకటన అన్ని పక్షములయొక్క సంతృప్తి పాత్రముగునట్లు అమలు జరుపబడునని విశ్వసించుచున్నారు."

దీ॥ బ॥ పి. కేశవపిళ్లెగారు పై తీర్మానము ప్రతిపాదించుచు భారతీయులు బ్రిటిషు సామ్రాజ్యమునకు ఎల్లప్పుడు తోడ్పడిరనియు, విశ్వమహాసంగ్రామమునందు భారతీయులు ప్రభుభక్తి పరాయణులై ధన ప్రాణముల నర్పించి బ్రిటిషు రాజ్యాంగవేత్తలచేతనే మెప్పుల గాంచియుండిరనియు, ఆ సమయముననే బ్రిటిషు ప్రభుత్వమువారి మాన్యులెల్లరు భారతదేశమునకు స్వయంపాలనము క్రమముగా వాగ్దానము గావించియుండిరనియు, ఢిల్లీయందు సింహాసనాధిపులై పట్టాభిషిక్తులైనప్పుడు చక్రవర్తిగారును భారతీయులకును బ్రిటిషు దేశమునకును యుండవలసిన సమాన ప్రతిపత్తిని, రెండు జాతులకు మధ్యనుండదగిన సమరస భావమును విశదీకరించియుండిరనియు, భారతదేశమున కరుదెంచిన ఉన్నతులగు రాజప్రతినిధులలో ఇర్విన్ ప్రభువుగారొకరనియు, వారి నిరాడంబరత, నిర్మల భావములచే భారతీయ ప్రజాహృదయమును వెంటనే యాకర్షించిరనియు, అధినివేశ పరిపాలనకై మొదటినుండియు భారతీయులందు పెక్కు పక్షములవారును అభిలషించుచుండిరనియు, రాజప్రతినిధిగారి ప్రకటనకు భారతీయులెంతయు కృతజ్ఞులై యున్నారనియు, రౌండుటేబిలు సమావేశమునందు పాల్గొనగల సర్వపక్షముల భారతీయ నాయకులు గలరనియు, ఇట్లుగా భారతీయులందు గల సమస్యలన్నియు పరిష్కరింపబడగలవనియు పల్కిరి.

దీ॥ బ॥ సి. మునిస్వామి నాయుడుగారు తీర్మానమును బలపరచుచు, అక్టోబరు 31వ తేదీయందు రాజప్రతినిధి ఇర్విను ప్రభువుగారు గావించిన ప్రకటనవలన భారతదేశము యొక్క గమ్యస్థానము అధినివేశ స్వాతంత్ర్యమని విదితమాయెననియు, ఈ ప్రకటన గావింపబడిన వెంటనే ఢిల్లీయందు వివిధ పక్ష నాయకులును, రాజ్యాంగవేత్తలును సమావేశమై రౌండుటేబిలు సమావేశమందు పాల్గొనెదమని తెల్పుచు కొన్ని షరతులతో నొక ప్రకటనము గావించియుండిరనియు, కాని గాంధి, నెహ్రూలకును రాజప్రతినిధిగారికిని జరిగిన సంప్రతింపులు దురదృష్టవశమున సమాధానము కుదురక భగ్నమాయెననియు, రౌండుటేబిలు సమావేశమునందు అధినివేశ పరిపాలనా విధానమే చర్చింపబడుననియు, బ్రిటిషు పార్లమెంటువారు సమావేశ నిర్ణయములను మార్పులేకుండగ అంగీకరింతురనియు రాజప్రతినిధిగారుగాని, బ్రిటిషు ప్రభుత్వముగాని వాగ్దానము గావించుటకు గల కష్టములను తాము గుర్తించుచున్నను, రౌండుటేబిలు సమావేశమునందు పాల్గొనదలచిన తదితర రాజకీయపక్షముల వారందరును ఎట్టి రాజ్యాంగ విధానమందైనను అధినివేశ పరిపాలన సుస్థిరముగ నింతకాలములో ఏర్పడునని ప్రకటింపబడుట ఆవశ్యకమనియు, కార్మిక ప్రభుత్వముగాని, ఇర్విను ప్రభువుగారుగాని అట్టి నిర్ణీతమగు వాగ్దానములు గావింపజాలకున్నను రౌండుటేబిలు సమావేశమందు ఏకగ్రీవముగా ఆమోదింపబడిన సూచనలు పార్లమెంటు సభయం దంగీకరింపబడి, రాజ్యాంగవిధానమందు చేర్పబడునట్లు మాత్రమని చెప్పు వాక్యమును విశ్వసించుచున్నామనియు, ఇకముందు భారతీయుల పరిపాలనాశక్తిని పరీక్షించుటకై కమీషనులు నియమింపబడరాదని సర్వపక్షములవారు ఏకాభిప్రాయులై యున్నారనియు, కల్కత్తా మితవాద నాయకులు జిన్నా, సప్రూగార్లు అధినివేశపరిపాలనపై నొసంగిన యభిప్రాయముల వివరించిరి.

"25వ తేదియందు రాజప్రతినిధిగారు అసెంబ్లీ సభయందు గావించిన ప్రసంగము వలన కడపటి ప్రకటనలమందలి విమర్శ అణగిపోయినట్లు తెలుపజేయుచున్నావనియు, (వినుడు, వినుడు) రాజప్రతినిధిగారి యభిప్రాయ మట్లు మార్పు చెందియుండలేదని యింకను తాము తలంచుచున్నామనియు, సదరు ప్రకటనము నందు రాజకీయనాయకులలో కలిగిన అనుమానములు నిరాధారములుగా చేయగలదని తలంచుచున్నామనియు, అభివృద్ధికరములగు రాజకీయ పక్షముల యాశయములు ఫలప్రదములు కాగలవనియు, పార్లమెంటువారిచే నీయాశయములు ఆమోదింపబడగలవనియు విశ్వసించుచున్నామనియు, కేంద్ర శాసనసంఘమునకు అధినివేశస్వాతంత్ర్యము ఇంతవరకు లేదు గాక వెంటనే అమలులో పెట్టవలెనని వాదించిరనియు, అవసరమగు సంరక్షణలతో అధినివేశ రాజ్యాంగ విధానమును నిర్మించి అమలులో పెట్టవలెననియు, ఇట్టి ఆశయముతోడనే ప్రస్తుతము తామందరమును రౌండుటేబిలు సమావేశమందు పాల్గొన నిశ్చయించితిమనియు, ప్రభుత్వమువారు దేశమందలి వివిధ రాజకీయ పక్షములనుండి ప్రతినిధుల నెన్నుకొనినచో అంతరంగిక పరిపాలనా సమస్యలపై ఏకీభావము కుదురగలదనియు, భారతీయుల యావశ్యకములను గ్రహింపవలెననియు, భారతదేశము తనసామ్రాజ్యమున నొక అన్యోన్యాశ్రిత భాగస్వామిగ నుంచుకొనదలంచినచో బ్రిటిషువారు ఉదారదృష్టితో విశాల భావమును ప్రదర్శింపవలెననియు, భారత జాతికి సంపూర్ణస్వాతంత్ర్యకాంక్షయే తప్ప గత్యంతరము లేకుండ స్థితిని బ్రిటిషు ప్రభుత్వము తప్పింపవలెననియు, ప్రతినిధుల నెన్నుకొను విషయములో దేశమునందున్న పక్షములవారును తమ తమ ప్రతినిధుల నెన్నుకొని సమావేశమున కంపుటకు అవకాశము నొసగవలెననియు, ఏ మైనారిటీ సంఘమువారు గాని మతపక్షమువారు గాని అధినివేశస్వాతంత్ర్యము మక్కరలేదనినచో తమకు కొన్ని సంరక్షణలుండవలెనని కోరుచున్నారేగాని భారతీయ ఆశయమునకు విరుద్ధముగ తెలుపరాదనియు, సగౌరవములగు షరతులపైననే తాము రౌండుటేబిలు సమావేశమందు పాల్గొనగలరేగాని మరొకవిధముగా గాదనియు, భారతదేశమునకు అధినివేశముతోపాటు సమానప్రతిపత్తి వాంఛించిరేని రాయబారమునకు వెడలెదరనియు పల్కిరి.

ఢిల్లీ ప్రకటన షరతులు

"రౌండుటేబిలు సమావేశమునకు అనుకూల వాతావరణమును కలుగజేయుటకై, రాజప్రతినిధిగారి ప్రకటన యనంతరము ఢిల్లీనుండి భారత ప్రజానాయకులు గావించిన ప్రకటనయందలి షరతులు వెంటనే సంతృప్తి పరుపబడవలెను" అను భాగమును తీర్మానాంతమున చేర్పవలెను.

శ్రీ కె. ఏ. సత్యమూర్తిగారు పై సవరణ ప్రతిపాదించుచు ఢిల్లీ నాయకుల ప్రకటన కేవలము కాంగ్రెసుపక్ష నాయకులు మాత్రమే గావించియుండలేదనియు భారతదేశమందలి సర్వ రాజకీయ పక్ష నాయకులును ఇందు పాల్గొని, ఏకగ్రీవముగా నీ ప్రకటనము గావించియుండిరనియు, రాజప్రతినిధిగారిటీవల అసెంబ్లీయందు గావించిన కడపటి యుపన్యాసము అంతకు పూర్వపు ప్రకటనలకు భిన్నముగా నుండెననియు, ఇంగ్లండునందు జరుగబోవు రౌండుటేబిలు సమావేశము సమాన ప్రతిపత్తి కలిగిన సమావేశము గాక మామూలు రాయబారముగా నుండగలదను అభిప్రాయమును జనింపజేయుచున్నదనియు, ఈ సమావేశము కేవలము సైమను సంఘమువారిదేనను వ్యాఖ్యానప్రదముగ పరిగణింపబడగలదనియు, ఢిల్లీ నాయకుల ప్రకటనయందు మూడు షరతులు గలవనియు, అందు మొదటిదైన అభివృద్ధికరములగు రాజకీయ పక్షములకు ఎక్కువ ప్రాతినిధ్యముండవలెననునది యొకటి యనియు, కాని కాంగ్రెసువారు ఈ సమావేశమును బహిష్కరించుటకు తీర్మానించుకొనిన కారణముచే రాజకీయ నిర్బంధితుల విడుదల, సత్వర అధినివేశ స్వాతంత్ర్య సంస్థాపనము అను రెండు షరతులను అంగీకరింపవలెననియు, భారత జాతీయ మితవాద పక్షమువారుగూడ సత్వర అధినివేశ పరిపాలనా సంస్థాపన కంగీకరించిరనియు, భారతదేశమునకు అధినివేశ స్వాతంత్ర్యము వెంటనే ఇవ్వబడుట కెట్టి యభ్యంతరమునుగాని ఎవరును చూపెట్టజాలరనియు, అవిద్యగాని సైన్య రక్షణ సమస్యగాని అభ్యంతరముగా నుండజాలదనియు, రాజప్రతినిధిగారి 25వ తేదీ నాటి ప్రసంగమునందు భారతీయుల కూరట పొడగిన విషయమేమియు లేదనియు, అందుచే ఢిల్లీయందు ప్రముఖులగు నాయకులు గావించిన ప్రకటనకు ఆమోదించి ఈ సవరణను తీర్మానమునందు చేర్చుకొనవలెనని పల్కిరి.

శ్రీ ఏ. పి. పార్థసారథి అయ్యంగారు సవరణను బలపరచుచు మన యభిప్రాయభేదాల నిత్యము జరుగుచున్నదనియు, సత్వర అధినివేశ పరిపాలన సంస్థాపన గావింపబడవలెననియు దేశమునందల్ల పక్షములవారును ఏకాభిప్రాయముతో నున్నారనియు, రాజప్రతినిధిగారి కడపటి యుపన్యాసము ఎంతయో సంతృప్తికరముగ నుండినను వారింతకు పూర్వము గావించిన ప్రకటనలు సందిగ్ధముగ నుండినందున సంశయింపవలసి వచ్చెననియు, దేశములో యువకులు, పెద్దలు, రాజ్యాంగవేత్తలు, విద్యార్థులు ఎల్లరును స్వపరిపాలనకై ఆతురము కలిగియున్నారనియు, కావున రౌండుటేబిలు సమావేశము జరుగకపూర్వమే బ్రిటిషు ప్రభుత్వమువారు తమ సద్భావమును కనబరచుట ఆవశ్యకమనియు, దేశమునందింకను ప్రాసిక్యూషనులు విరివిగా జరుగుచునే యున్నవనియు, రాజకీయ నిర్బంధితులను వెంటనే విడుదల చేయుట ఆవశ్యకమనియు, భారతీయాశయములను బ్రిటిషువా రాదరించినచో ఉభయ జాతులకును శాంతి చేకూరగలదని పల్కిరి.

సవరణ వీగిపోవుట

పిదప శ్రీ సత్యమూర్తిగారి యుపపాదన వోటుకు పెట్టబడి నిరాకరింపబడెను. వోటుకై కొనవలసినదిగా సత్యమూర్తిగారు కోరిరి. వోటుకై కొనగా శ్రీ సత్యమూర్తి, పార్థసారథి అయ్యంగారు, ఏ. రంగనాథ ముదలియారు గార్లు మాత్రము అనుకూలముగ నుండిరి.

"మరొక సవరణ"

"అన్ని పక్షములయొక్క సంతృప్తి పాత్రముగునట్లు" అను పదములకు బదులుగా క్రింది పదములను చేర్పవలెనని శ్రీ ఏ. రంగనాథ మొదలియారుగారు సవరణ ప్రతిపాదించిరి. "రౌండుటేబిలు సమావేశమును సాధ్యమైనంత శీఘ్రముగా నీ సంవత్సరమునందే సమావేశపరచియు, దేశమందలి అభివృద్ధికరములగు పక్షములందు ఎక్కువ ప్రాతినిధ్యమొసంగియు, సాధ్యమగునంతవరకు అన్ని పక్షములయొక్క సంతృప్తికి పాత్రమగునట్లు" అని చేర్పవలెనని సవరణ.

శ్రీ ఏ. రంగనాథ ముదలియారుగారు పై సవరణ ప్రతిపాదించుచు 25-వ తేదీ రాజప్రతినిధిగారొసంగిన యుపన్యాసమందు కొంతభాగము చదివి భారతీయులు బ్రిటిషువారు గావించిన వాగ్దానములను, పెద్ద ప్రతిజ్ఞాభంగములను ఎరింగియే యున్నారనియు, ప్రస్తుత మీ దేశమున బ్రిటిషు ప్రభుత్వమునందు విశ్వాసము గలవారెందరుండిరో అందులకు కారణము బ్రిటిషువారు ఇదివరలో భారతీయుల కష్టములను గుర్తింపకుండుటయే యనియు, ఈ సమావేశము శీఘ్రకాలములో జరుగనిపక్షమున ప్రస్తుతమిందుల కనుకూలముగ నుండెడువారు సైతము దూరముగ తొలగిపోవచ్చుననియు, రాజప్రతినిధిగారిటీవల గావించిన ప్రకటనబట్టి చూచిన 1930 సం॥ లో నీ సమావేశము జరుగనట్లు తోచుననియు, అట్టి సంశయమున కవకాశము రాదనియు, యుద్ధసమయమందు గావించిన స్వయంనిర్ణయ మాత్ర వాగ్దానము లన్నియు భగ్నమొనర్పబడెననియు, కొలది మాసములలో భారతదేశము మరొక అధినివేశముగా సామ్రాజ్యమునందంతర్భాగముగ చేర్పబడగలదని రామ్సే మెక్డొనాల్డుగారు కార్మిక మహాసభయందు నుడివిన వాక్యము లెంతవరకు పాలింపబడునో చూడవలసియున్నదనియు, బ్రిటిషువారితో కలిసియుండుటవలన భారతీయులకు లాభము గలదని నమ్మువారిలో తామొకరగుటచే ఇందుల కనుకూలముగా నున్నామనియు, ఎట్టి స్వాతంత్ర్యము నొసంగినను అప్పటికి అభివృద్ధికరములగు పక్షములన్నిటికిని ఎక్కువ ప్రాతినిధ్యమొసంగబడవలెననియు పల్కిరి.

దీ॥ బ॥ కే. పి. రామునిమేనన్‌గారు సవరణను బలపరచుచు రౌండుటేబిలు సమావేశమునందు పాల్గొని, అది పరిహాసాస్పదమని తెలిసికొనినచో నిమ్మళముగ వెడలిపోవుటను ఆలోచింపవచ్చుననియు, కాని రౌండుటేబిలు సమావేశము ఫలప్రదము కాగలదని తమకు సంపూర్ణ విశ్వాసము గలదనియు పల్కిరి.

శ్రీ యఫ్. ఈ. జేమ్సుగారు (యూరోపియను ప్రతినిధి) మాట్లాడుచు ఈ సమావేశము సాధ్యమైనంత త్వరలో నీ సంవత్సరాంతములోపలనే జరుపబడవలెనని యూరోపియను సంఘమువారును అంగీకరించియే యున్నారనియు, కాని సమావేశమందభివృద్ధికరములగు పక్షములకెక్కువ ప్రాతినిధ్యముండవలెనను విషయము నామోదింపజాలమనియు, ఏ పక్షము అభివృద్ధికరమో ఏదికాదో నిర్ణయింపజాలుట కష్టమనియు, దురదృష్టవశమున నీదేశమందలి ప్రధానపక్షమొకటి సహకారమును విడిపోయెననియు, కావున యితర పక్షముల వారలందరును తమలో నైకమత్యమును కుదుర్చుకొనవలెననియు, సవరణయందలి పై వరుసను తీసివేసిన అన్ని పక్షములవారు ఏకగ్రీవముగా తీర్మానము నామోదింప వీలగుననియు పల్కిరి.

శ్రీ పిఠాపురం మహారాజాగారు తీర్మానమును బలపరచుచు రాజప్రతినిధిగారు గావించిన యుపన్యాసమును స్వాగతించుచున్నామనియు, మైనారిటీ సంఘములయొక్క హక్కులు సంరక్షింపబడుట యత్యంతావశ్యకమనియు, రాజప్రతినిధిగారును, బ్రిటిషు ప్రభుత్వమువారును భారతీయులయెడ సానుభూతిని వహించియున్నారనియు, ఇట్టి తరుణమున భారతీయులీ సదవకాశమును కోల్పోరాదనియు పల్కిరి.

సర్ పరశురామ పాత్రోగారు మాట్లాడుచు శ్రీ ఏ. రంగనాథ ముదలియారుగారి సవరణను విమర్శించుచు వారి సవ

రణ తీర్మానముకు ఔషధి రెండు ఓబిలించమాటేశమునందు శాల్గొ
న దలచినవారి స్వాతంత్ర్యమును సంకుచితపరచు చున్నందునను
ఈ సంవత్సరములోపలనే కాన్ఫరెన్సు జరుగుట బ్రిటిషువారికి
సాధ్యమైనను, కాన్ఫరెన్సు దీనికొక మరకుగా నిర్ణయింప
రాదనియు, యాడిన భాగమునంగు అభిప్రాయికరములకు పక్ష
ములకును యితర పక్షములకును భేదము సృష్టింపరాదనియు,
భారత దేశమునందన్ని పక్షములును సాధ్యమైనంత త్వరలో
అధినివేశ పరిపాలనా సంస్థాపన కంగీకరించియున్నారనియు,
అధినివేశ స్వాతంత్ర్యమును సమ్మతానముగా నామోదించుట,
దానిని వెంటనే చేబట్టుట కాదని తెల్పుటచే రాజప్రతినిధిగా
రీ దేశమునకు మహోపకారము చేసిరనియు, ఏ దేశమైనను క్రమము
గ నిటులనే యభివృద్ధినందగలదనియు, కావున రంగనాథ మొదలియా
రుగారి సవరణ నామోదింపవలసినవస్తున్నదనియు పల్కిరి

శ్రీ అయ్యంగారు సామి సవరణ నాక్షేపించు
చు మొదటితీర్మానమును బలపరచుచు అధినివేశ స్వాతంత్ర్య సం
స్థాపనా కాలనిర్ణయము మనావశ్యకమనియు, రాజప్రతినిధిగారి
ప్రకటనయే భారతీయులను సంతృప్తి పరుపగలదనియు, వారి
పద్మానాథను శంకింపబనిలేదనియు, కావున నిట్టి నిర్బంధనము
ను ప్రభుత్వముపై విధింపరాదనియు పల్కిరి

అంతట సభవారు భోజనార్థము లేచిరి

భోజనానంతరము దివాన్ కేశవపిళ్లెగారి తీర్మానమా
మోదింపబడెను "రౌండు టేబిలు సభ యీ సంవత్సరాంత్యము
లోగానే జరుగవలెను" అను వాక్యము చేర్పబడి తీర్మానము
సవరింపబడెను సవరింపబడిన తీర్మానమే ఆమోదింపబడెను

* * * *

బాల్యవివాహశాసనము

ప్రచారము కావించుటకు మద్రాసు ప్రభుత్వమువారి యేర్పాట్లు

మద్రాసు శాసనసభయొక్క 27-1-30 తేది సమావేశ
మునందు శ్రీయుత్ విశ్వనాథదాసు మహాశయుగారు యీక్రింది
ప్రశ్నలడిగిరి —

(ఏ) బాల్యవివాహ శాసనముయొక్క నిబంధనలను
నగరేతర ప్రాంతములందలి ప్రజలకు బోధించుటకు ప్రభుత్వము
— ఏమి చర్యతీసికొనిరి?

(బి) సదరు చట్టముయొక్క నిబంధనలను యీ రాజ
ధాని యందలి అయిదు ముఖ్యమాతృభాషలలో ప్రకటించి
ప్రతిగ్రామమునందును పంచిపెట్టవలసినదని సదరు
ప్రభుత్వము వారాలోచించినారా?

పై ప్రశ్నలకు యీక్రింది జవాబొసగబడెను —

చట్టముయొక్క ముఖ్యనిబంధనలను బోధించు
కరపత్రములు ఆంగ్లభాషలోను, అన్ని మాతృభాషల
లోను తయారుచేయబడియున్నవి ఈ కరపత్రములు
రాజధానిలోనున్న ముఖ్యగ్రామము లన్నిటియందు
ను పంచిపెట్టుటకు అన్ని పోస్టాఫీసులందును, పాఠ
శాలలందును, పోస్టర్లను (పెద్దయక్షరములతో అ
చ్చొత్తింపబడిన పత్రములు) అంటించు విషయము
గూడ విచారింపబడుచున్నది.

జాతీయపక్ష సమావేశము

రాజప్రతినిధి యుపన్యాసమునుగూర్చి చర్చజరుగుట

న్యూఢిల్లీ, జనవరి — భారతశాసనసభయందలి జాతీయ
పక్షమువారు శ్రీపండిత మదనమోహన మాలవ్యాగారి యధ్యక్ష
తను సమావేశమయి, మూడుగంటలసేపు పైగా రాజప్రతినిధిగా
రి యుపన్యాసమునుగూర్చి చర్చజరిపిరి శాసనోల్లంఘనము శాసన
విరోధము, అక్రమమును యనినుడువు రాజప్రతినిధి యుప
న్యాసభాగమే ముఖ్యముగా చర్చింపబడెనని దెలియుచున్నది
1921 సంవత్సరములో శాసనోల్లంఘనమును కనుకూలముగా నుం
డిన సహకార ప్రతిసహకారవాదులు, రాజప్రతినిధిగారిటుల
శాసనోల్లంఘనమును ఖండించుట నేరవాటుపట్లరియని యభిప్రా
యపడుచున్నారు అధినివేశప్రతిపత్తి నగురించి కొన్ని సంగతుల
నడుగవలెనని రాజప్రతినిధి ఖండించుటయేగాని,
నిర్బంధవిధానమును ఖండించవలయునని
విశ్వాసపూర్తిగా నీ వ్యాపారము నందరును వక్కాణించు రాజీకి
రావలెనని తలచిరి

ఇదివరకు రాజప్రతినిధిగా నుండిన హార్డింజి ప్రభువు చెన్నపురి
లో కావించియుండిన యుపన్యాసమునకు నేడు ఇర్విన్ ప్రభువు
శాసనోల్లంఘనమును గురించి నుడివినసంగతులు కేవలము విరోధ
ముగానున్నవని మాలవ్యాపండితు లభిప్రాయపడిరి

(అ. ప్రె)

భారతశాసనసభ

నేడు 25 నిమిషములే సమావేశము జరుగుట

న్యూఢిల్లీ, జనవరి 27 — సెలెక్టు కమిటీవారు గావిం
చియున్న నివేదిక నందుకొని, ఇంకను పేటెంటు అండు
డిజైన్సు ఆక్టు (వ్యాపారకర్తులకు సంబంధించినది) ను ఇంకను
సవరించుటకై కొనిరాబడిన బిల్లునుగూర్చి చర్చించుటకై నేడు
భారతశాసనసభ యిరువదియైదు నిమిషములవరకు సమావేశ
మయ్యెను.

తమ సోదరులకు సైజాదా హంసరాజ్ గారి స్థానే భారత
శాసనసభ కెన్నుకొనబడియున్న సైజాదా భగత్ రామ్‌గారు
రాజభక్తి ప్రమాణము నొసగిరి

ఇదివరకు కాతీనామాల నొసంగియున్నవారి స్థానే,
వ్యాపారకర్తృ శాసనసభ నరగట్టము ను
పరిశీలించుటకై నియమింపబడిన సెలె
క్టు కమిటీకి అరెక్జాండరు గిడ్నీ, ఆనే, అబ్దుల్ మటిన్ చౌ
ద్రీగార్లను ఎన్నుకొనవలయునని నియోగిగారు ప్రతిపాదించిరి
పిదప సర్ భూపేంద్రనాథమిత్రగారు ఇండియన్ పేటెం
ట్సు అండు డిజైన్సు ఆక్టును సవరించిన చట్టమును గూర్చి
రిపోర్టు ప్రతిపాదించిరి సెలెక్టుకమిటీలో సభ్యులుగా నుండిన సర్
పురుషోత్తమదాస్ ఠాకూర్‌దాస్‌గారు చట్టమునుగూర్చి ప్రసం
గించుచు, ... రిపోర్టు, మూడవ రిపోర్టుగారాలను
వర్తకసభ్యు ... పత్రికలలో
ప్రకటించుటకు ...
పత్రికలు ...
ములోను, ...
వారికి గలుగుచున్న కష్టములను
... కారణముచేతనే విదేశములలో భా
రత వర్తకుల పేటెంటు హక్కులు తగినవిధమున సంరక్షింప
బడుచుండుట లేదు

సర్ జార్జి రెయినీగారు జవాబొసంగుచు, సెలెక్టు కమిటీ
వారి సిఫార్సులను సావధానముగా పరీక్షించెదమని నుడివిరి

ఉపన్యాసములు లేకయే యీచట్టము మూడవసారి
యామోదింపబడెను

కార్యక్రమపట్టికలో ప్రమేయము లేవందులను,
నేటి సమావేశము ముగిసెను తిరుగా రేపటిదినమున 11
గంటలకు భారతశాసనసభ సమావేశమగును. (శ్రీ ప్రె)

ఆఫ్ఘనుల కృతఘ్నత

అమానుల్లాగారి ఆవేదన

రోమునగరమునుండి

అమానుల్లాగారు పంపినతంతివార్త

ఢిల్లీ, జనవరి 26 పెషావరులో నున్న ఆఫ్ఘను వర్తక
ప్రతినిధిగారికి రోములోనున్న అమానుల్లాగారీ క్రింది తంతి
వార్తను పంపిరి "ఆఫ్ఘనుప్రజలకొరకై నేను పడిన కష్టముల
కు ప్రతిఫలముగా వారు నాయెడల చేసినద్రోహమునకై ప్రళ
యకాలపు దినమున దేవునియెదుట వారు తమ పాపములకు ఉత్తర
వాదు లగుదురు వారియొక్క పాపపుణ్యములను భగవంతుడే
ఆజ్ఞాపించునుగాక " (ప్రె. ప్రె)

కడప వార్తలు

రావుసాహెబు పి రామనరెడ్డిగారు మద్రాసు యూనివ
ర్సిటీ సెనేటు మెంబరుగా ఎన్నుకొనబడిరి

(ఒకవిలేఖరి)

రాజప్రతినిధియుపన్యాసమును గురించి నాయకులయభిప్రాయము

కేల్కార్, ఆనేగార్ల యసంతృప్తి

జిన్నాగారి యుత్సాహము

నూతనఢిల్లీ, జన 25:— రాజప్రతినిధిగారి యుపన్యాసమును గురించి తమ తాత్కాలికాభిప్రాయమును పార్టీనాయకులు తెలియజేయుచున్నారు.

అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధితో స్వతంత్రపక్ష నాయకులగు ఎం. ఏ. జిన్నాగారిట్లు పలికిరి:— "ఈ సమయమున నుపయోగించిన మాటలనే రాజప్రతినిధిగారు నుపయోగించియున్నారు. వారిని గురించిన యాలోచనలు ఫలించినవి. మన లోమనకు ఏకాభిప్రాయము సమకూరవలయునని వారు చెప్పుచున్న వక్కాణింపు నాకు సంతోషమును గలిగించినది."

కాని, సహకార ప్రతి సహకారవాదులు (రెస్పాన్సివిస్టు-అపరేటర్లు) వేరొక యభిప్రాయమును వెలిబుచ్చుచున్నారు. కేవలము లక్ష్యమును నిర్ణయించుటవలన నేదియును నెట్టిలాభమును సమకూరనేరదని వారి యభిప్రాయము.

కేల్కారుగారి యభిప్రాయము

రాజప్రతినిధి యుపన్యాసమును గురించి తమ యభిప్రాయమును దెలుపవలసినదిగా శ్రీయుత ఎన్. సీ. కేల్కారుగారిని ఫ్రీప్రెస్సు ప్రతినిధి కోరగా, వారిట్లు నుడివిరి:— "ఇంతకు ముందు రాజప్రతినిధిగారు గావించియుండిన ప్రకటన కన్నను వారి ప్రస్తుతోపన్యాసము భారతీయులకు కలిగించెడి మేలెద్దియును లేదు. కాని, యీయుపన్యాసమువలన ముఖ్యవిషయ మొకటి తేలుచున్నది. భారతజాతీయమహాసభవారు రౌండుటేబిలుసమావేశమును బహిష్కరింపవలయునని తీర్మానించియున్నను, ప్రభుత్వమువారు సమావేశమును జరిపితీరెదరని స్పష్టమయినది. లక్ష్యము నిర్ణయింపబడినను, అలక్ష్యము వెంటనే సమీపింపబడునని మనకు చెప్పబడియుండలేదు. అలక్ష్యమును జేరుటకు భారతీయులు స్వయంకృషిపైననే యాధారపడియుండవలసియుండునని రాజప్రతినిధిగారు పలుకుచున్నారు. కావున ఈయుపన్యాసమువలన [illegible] కల్గులాభ మెద్దియు లేదు. సంపూర్ణస్వాతంత్ర్యమును గురించి రాజప్రతినిధిగారు తమ యభిప్రాయమును వెలిబెట్టెదరని యందరు ననుకొన్నసంగతే. ఇక నిర్బంధవిధానము తప్పనిసరియే గాన, మనముందరమునందు సంక్షోభములపై యుండవలయును. కావున కొంతకాలమువరకు భారతదేశ రాజకీయరంగమున ఆదేశపు చరిత్రలో మార్పుచేయగల సంఘటనములు జరుగవలసియే యున్నవి.

అమూల్యావకాశమును పోగొట్టుకొనిరి

ఉపయోగించుకొనబడిన యవకాశములు, పోగొట్టుకొన్న యవకాశములు ఈ రెండును చేరి 'చరిత్ర' యని రాజప్రతినిధిగారు వక్కాణించుచున్నారు. మంచిది. సామ్యమార్గము నవలంబించి, భారతదేశమునకు యథార్థముగా తమకు సదుద్దేశ్యమున్నదని నిరూపించి, భారతీయుల సేవకు ప్రాపులుగా గల గొప్ప యవకాశమును బ్రిటిషు ప్రభుత్వమువారు పోగొట్టుకొనిరని ప్రపంచమునందలి మానవకోటి యంతయును నుడువరా?

ఆనేగారి యభిప్రాయము.

శ్రీ ఎం. ఎస్. ఆనే, ఎం. ఎల్. ఏ. గారు తమ యభిప్రాయము నీక్రింది విధముగా తెలిపిరి:— రాజప్రతినిధిగారి యుపన్యాసము అసంతుష్టికరముగా నుండుటయే కాక, నష్టకరముగను నున్నందులకు నాకు విచారముగా నున్నది. పోయిన అక్టోబరు నెలలో వారు గావించియుండిన ప్రకటనయొక్క యర్థమును వివరించుటలో రౌండుటేబిలు సమావేశముయొక్క యుద్దేశ్యమును, అది చర్చింపగల యంశములను వారు రిపోర్టులో యనుకొనబడిన వానికన్న స్వల్పములుగా నొనరించివైచిరి. పైగను, పెక్కురోజుల క్రితము [illegible] సమర్థించిన మాటలనే, అధినివేశ ప్రతిపత్తి లక్ష్యమైనను లభ్యమగునని వారు నుడివియున్నారు. ఇందులకు ఫలితముగా, రౌండుటేబిలు సమావేశము ద్వారా అధినివేశ ప్రతిపత్తిని వెంటనే పొందవలయునని మాత్రమే యాశించుచున్నటువంటియు, శీఘ్రముగ లభింపవలయునటువంటియు హైందవులు పలువురు ప్రభుత్వము నెడల విముఖులయ్యెదరు. రౌండుటేబిలు సమావేశమున కనుకూలముగు వాతావరణము నేర్పరచు నిమిత్తము రాజకీయ నిర్బంధితుల నందరను విడిచివేయుదురన్నను, రాజనీతిని యనుసరించి స్థైర్యముగా ప్రకటించుటమాని రాజప్రతినిధిగారు తమ యుపన్యాసములో నిర్బంధ ప్రయోగము జరుగునని యస్పష్టముగా హైందవుల భయపెట్టుచు, శాసనతిరస్కారమును శాసనవిరుద్ధమనియు, అక్రమమనియు ఖండించుచున్నారు.

"ఈబెదరింపులవలన దేశీయులు లొంగిపోజాలరు"

రాజప్రతినిధిగారి యీకఠోరవచనములకు దేశీయులు లొంగిపోవరనియే నానమ్మకము. విదేశీయుల పరిపాలననుండి తమ మాతృభూమిని విముక్తింపవలయునని తీర్మానించియున్న వారలీప్రపంచమునకు కఠినమైన జబాబొసంగుటయే సంభవించును. శాసనోల్లంఘనము నక్రమమయిన పద్ధతియే యనియు, నిరాయుధులగు ప్రజలు తమజన్మహక్కును సంపాదించుకొనుటలో నదియే శాసనసమ్మతమగు న్యాయ్యమనియు నాగరికతగల దేశములన్నిటియందును తలపబడుచున్నది.

ప్రభుత్వమువారి యుద్దేశ్య మీమార్గమున నెరవేరజాలదు

కావున, నిర్బంధవిధానమువలన మహోపద్రవము సంభవించుటయేగాక, రాజప్రతినిధిగారు తమకుకలదని నిర్వచించుచున్న లక్ష్యమునకే యీవిధానమువలన భంగము వాటిల్లగలదు"

జాతీయపక్షమువారి ప్రకటన

భారతశాసనసభయందలి జాతీయపక్షమువారీ క్రింది ప్రకటనను గావించియున్నారు:— "రాజప్రతినిధిగారు తమ యుపన్యాసములో గావించియున్న వ్యాఖ్యానమునకు ఫలితముగా, వారి ప్రకటనవలన తేలునదేమన అధినివేశ ప్రతిపత్తి ఎప్పటికో పొందబడెడి లక్ష్యము, అలక్ష్యమును చేరుట కన్ని సోపానములు గాంచి, ప్రయాణము చేయవలసియుండును. లక్ష్యమునకును, అలక్ష్యమును పొందుటకు వలయు కాలపరిమితికిని భేదమున్నదని రాజప్రతినిధిగారు నుడువుట విచారకరము. అధినివేశ ప్రతిపత్తి యనతికాలములోనే లభించునన్న యాశను బలపరచి, రౌండుటేబిలు సమావేశమునకు తగిన వాతావరణమును నెలకొల్పగల ప్రకటనయే యీనిమిషమున గావింపబడవలసియుండెను. ప్రస్తుతము మనల నెదుర్కొనుచున్న సమస్యలకు తగిన పరిష్కారము అధినివేశ ప్రతిపత్తిని త్వరలో స్థాపించుట యనదే యగునని మా యభిప్రాయము. ఈ సమయమున నిర్బంధవిధానమునకు గడంగుట కేవల మనుచితము. దేనిని బాపవలయునని యది యుద్దేశింపబడునో దానిని నయ్యది మరింత తీవ్రముగా నొనర్చివైచును.

సర్. తేజ్ బహాదూర్ సప్రూగారు

యీ క్రింది యభిప్రాయమును దెలిపిరి:— "మనలో మనకు ఐకమత్యము కుదురనిచో, అధినివేశ ప్రతిపత్తినిగూర్చిన మనకోర్కె లంగా ఫలించునని తలచుట మనయందలి యవివేకమే యగును. పనిగాని, ఐకమత్యమేర్పరుపబడవలయుననిన నయ్యది యీదేశమునందే జరుగవలయును గాని, రౌండుటేబిలు సమావేశ సమయమున గాదు"

రౌండుటేబిలు సమావేశములో వోట్లకక్కర యుండదని రాజప్రతినిధిగారు అభయ మొసంగినందులకు డాక్టరు సప్రూగారు తమ సంతోషమును వెలిబుచ్చుచున్నారు.

"ఐకమత్యము లేకుండ రౌండు టేబిలు సమావేశమునకు వెళ్లుట యవమానకరము"

అని భారతశాసనసభ కేంద్ర మహమ్మదీయ పక్షనాయకులగు సర్ జుల్ఫికర్ అలీఖాను గారు నుడివిరి. రాజప్రతినిధిగారి యుపన్యాసమునకు ఫలితముగా హిందూస్థానమందలి జాతులలో నైకమత్యము ప్రబలునని వా రభిప్రాయపడుచున్నారు.

ఐరోపియను పక్షనాయకుడు

ఐరోపియను పక్షనాయకులగు సర్ డార్సీ లిండ్సేగారు రాజప్రతినిధిగారి యుపన్యాసమును గూర్చి తమ యభిప్రాయమును దెలుపుచు, స్వపరిపాలనా లక్ష్యమును త్వరితముగా పొందుటకు నిర్మాణమార్గము నవలంబింపగోరువారికి ఇర్విను ప్రభుని ప్రార్థనలో గల మాటలవలన ద్విగుణీకృతశక్తి కలుగునని నుడివిరి. లక్ష్యమును ప్రకటించుటకును, దానిని పొందుటకు చాల భేదమున్నదని రాజప్రతినిధి నుడువుట మిక్కిలి ముఖ్యవిషయము. అలక్ష్యమును పొందుటకు గల యాటంకములను ముఖ్యముగా హిందూస్థానములో గలవని వారు నుడివియుండుటయు గమనింపదగినది. (అ. ప్రె. ఫ్రీ ప్రె)

తాడిగడప

ది 18-1-1930 వ తేదీ మంగళవారం బెజవాడ తాలూకా గ్రామ పంచాయతి గౌరవ నిర్మాతలగు మహారాజశ్రీ పెదప్రోలు సూర్యనారాయణరావుగారి యాజమాన్యమున మా గ్రామపంచాయతి ప్రథమ సమావేశంబును, బెజవాడ తాలూకా బోర్డు అధ్యక్షులును, ఆంధ్రపత్రికా విద్యాలయ పెద్దలు సభ్యులు నగు మ. రా. శ్రీ మాకినేని రామకోటయ్య చౌదరి బి. ఎ. బి. యల్. గారి యాజమాన్యమున సాయంకాలము గం. 2½ లకు పుస్తక భాండార ప్రారంభోత్సవంబును జరిగెను. ఏతత్సందర్భమున మ. రా. శ్రీ. ఆలపాటి రామనాథం చౌదరి బి. ఎ. బి. యల్. పర్వతనేని చినకామయ్య చౌదరి, దగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరి, ఎర్నేని సుబ్రహ్మణ్యం చౌదరి, గూడపాటి రామబ్రహ్మం చౌదరిగార్లు నుపన్యసించిరి.

(ఒక విలేఖరి)

సంపూర్ణస్వాతంత్ర్యోత్సవము

జపానులో భారతీయుల ఉత్సవముసల్పుట

టోకియో, జనవరి. 26:— జపానులో నివసించు భారతీయులు టోకియోలో సంపూర్ణస్వాతంత్ర్య మహోత్సవము నుత్సాహకరముగా జరిపిరి. (ఫ్రీ ప్రె)

బ్యాంకింగు విచారణసంఘము.— హెచ్. యం. హుక్దు ఐ. సి. యస్. గారు బ్యాంకింగు విచారణ సంఘాధ్యక్షులును కమిటీ యితర సభ్యులును నిన్న రాత్రి మధురకు వెళ్లిరి. కమిటీవారు మధురలో విచారణ ప్రారంభించెదరు.

రాకపోకలు:— రాజా సర్ వాసుదేవరాజా (కొల్లంగోడు) శ్రీయుత ప్రకాశంగార్లును నేటి యుదయమున మద్రాసుకు తిరిగివచ్చిరి.

జి. యస్. బాజ్పాయిగారు యిండియా ప్రభుత్వ విద్యాశాఖా సహాయకార్యదర్శి నేటియుదయమున ఢిల్లీనుండి మద్రాసుకు వచ్చిరి. వీరు సర్. కె. వి. రెడ్డిగారితో దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యవిషయమై సంప్రదించెదరు.

యఫ్. బి. ఇవాన్సు ఐ. సి. యస్. గారు నేటి యుదయమున మద్రాసుకు వచ్చిరి.

ఆర్. జి. గ్రీవుగారు నిన్న రాత్రి కొలంబోకు వెళ్లిరి.

భారతశాసనసభలో అపూర్వదృశ్యము

రాజప్రతినిధి యుపన్యసించినపుడు ప్రేక్షకప్రాంగణము ఖాళీగా నుండుట

నూతనఢిల్లీ, జన 25:— భారత శాసనసభలో రాజప్రతినిధిగా రుపన్యసించినపుడు గ్యాలరీలన్నియు ఖాళీగా నుండెను. ఇదివరకెన్నడు నిట్లు సంభవించియుండలేదు. కాని సభ్యులుమాత్రము పెక్కుమంది వచ్చియుండిరి. ముందు బెంచీలన్నియు సభ్యులతో నిండియుండెను. అధికారేతరులను, పక్షనాయకులను నగు శ్రీపండిత మాలవ్యా, ఎం. ఏ. జిన్నా, జయకర్, సర్ పురుషోత్తమదాస్ ఠాకూర్దాస్, సర్. జుల్ఫికర్ అలీఖాన్, సర్ డార్సీ లిండ్సే, సర్ అబ్దుల్ ఖయ్యూమ్ గార్లు హాజరయియుండిరి. వైస్రాయిగారు కూర్చుండు స్థలమున లార్డు హెయిల్ హామ్, హెయిల్ హాం ప్రభ్వి, వదరులెండు ప్రభువుగార్లు ఉపస్థితులయి యుండిరి. అధికారులస్థలమునకూడ ప్రజలో క్రిక్కిరిసియుండెను.

రాజప్రతినిధిగారు 25 నిమిషములసేపుపన్యసించిరి. ఉపన్యాసాంతమున నన్ని పక్షములకు జెందిన సభ్యులును కరతాళధ్వను లొనరించిరి.

రాజప్రతినిధి యుపన్యాసము నిరాడంబరముగా జరిగినది. అధ్యక్ష పటేలుగారిస్థానమున రాజప్రతినిధి కూర్చొనిరి. వారి కిరుప్రక్కలను, వేదికపై నధ్యక్షు లాసీనులయిరి. మామూలు ప్రకారముగనే రాజప్రతినిధి యనుచరులతో [illegible] భవనములోనికి ప్రవేశించెను.

ఉపన్యాసము ముగియగానే, సమావేశముకూడ ముగిసినది. ఆసమయమున రాజప్రతినిధిగారి యుపన్యాసముపై సభ్యులెవరును తమ యభిప్రాయముల దెలుప నిచ్చగింపలేదు.

(అ. ప్రె.)

బాపట్ల సబార్డినేటు జడ్జికోర్టులో

I. P. No. 42 Of 1929.

పిటీషనరు (ఋణగ్రస్తుడు):— సిరిపురపు చిన కొండయ్య కొమారుడు నరసయ్య, కమ్మకులం, భూస్థితిగలవారు, పేర్నమిట్ట, ఒంగోలు తాలూకా ఎదిరి.

రెస్పాండెంట్లు:— కొప్పరపు వెంకటకృష్ణా రావు వగైరా.

1920 సంవత్సరం 5 వ ఆక్టులోని 30 సెక్షను ననుసరించి పైపేరుగల పిటీషనరు 1930 సంవత్సరం జనవరి 17 వ తేదీ యీ కోర్టువారిచే ఋణగ్రస్తుడుగ తీర్మానించబడిరి. కాబట్టి సాము ఋణదాతలందరును తమ హక్కులను గుంటూరు అఫిషియల్ రిసీవరు గారి యెదుట ఋజువుపరచుకొనవలయును.

గడువుకాలము 17-1-30 మొదలు 9 మాసములవరకు.

సబ్ కోర్టు, బాపట్ల, 23-1-30.

ఎమ్. అనంతరావు,
అడిషనల్ సబార్డినేట్ జడ్జి.

నిజాము రాష్ట్రము

ప్రథమ ఆంధ్రమహాసభ-జోగిపేట

(ఈసభకు రాజ్యాంగవిషయములతో నెట్టిసంబంధము లేదు)

ప్రథమప్రకటనము

నిజాంరాష్ట్రీయులలోని ఆంధ్రుల యభివృద్ధికి ఆవశ్యకము లగు విషయములను గురించి ఆలోచించుటకు యీమహాసభను మెదకుజిల్లా జోగిపేటయందు ౧౩౩౯ ఫస్లి ౧ అర్థిబెహిస్తు ౧౩౩౯ ఫసలి (౪, ౫ మార్చి ౧౯౩౦) శుక్ల సంవత్సర ఫాల్గుణ శు॥ ౪, ౫ లు మంగళ బుధవారములయందు సమావేశపరుచుటకు నిశ్చయింపబడినది.

జోగిపేట హైదరాబాదునుండి వాడికి బోవు రైలుమార్గమున శంకర్పల్లి స్టేషనుకు ౨౨ మైళ్లదూరము. మరియు హైదరాబాదునుండి సంగారెడ్డిమీదుగా (౫౧) మైళ్లదూరమున నున్నది. ఇది ఆందోలుతాలూకాకు ప్రధానస్థలము

హైదరాబాదునుండియు శంకర్పల్లినుండియు మోటారుబస్సులు గలవు. హైదరాబాదునుండి 3 రూపాయలు. శంకర్పల్లినుండి రు౧-౨-౦ లు మోటారుచార్జి యగును.

ఆహ్వానసంఘమువారిచే ప్రతినిధులకు భోజనాది సదుపాయములు ఉచితముగా చేయబడును.

మహాసభయందు రాజ్యాంగవిషయములు కాని యితర ఆంధ్రాభివృద్ధికరము లగువిషయములు చర్చింపబడును. కనుక తీర్మానములుగాని సూచనలుగాని చేయదలచినవారు వ్రాసి ౧౩౩౯-౩౯ ఫసలీవరకు కార్యదర్శికి పంప ప్రార్థితులు. రాష్ట్రీయులలోని ఆంధ్రు లెవరైనను ప్రతినిధులుగా ప్రవేశించి మహాసభ కార్యములందు పాల్గొనవచ్చును. ప్రతినిధిరుసుము రూ. ౧ మాత్రమే. ఇతరులు ప్రేక్షకులుగా నుండి లాభమును పొందవచ్చును.

ఆహ్వానసంఘ కార్యస్థానము
జోగిపేట మెదకుజిల్లా
అనగాని వెంకటరావు (హైకోర్టువకీలు)
ఆహ్వానసంఘాధ్యక్షులు
గోపాల వెంకటరావు (హైకోర్టువకీలు)
కార్యదర్శి.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 787/25, E. P. 789/29

వాది:—సాము కామేశ్వరమ్మ,

౹ ౯ ౹

ప్రతివాదులు:—గరికపాటి లక్ష్మిదేవమ్మవగైరా

3వ ప్రతివాది గరికపాటి సాంబశివరావుకు యీ నెంబరు ప్రతివాదులతాలూకు తాకట్టు ఆస్తినిక్రయ షరతులు నిర్ణయము చేయుటకున్ను వాదపాటు పెట్టుకొనుటకున్ను దరఖాస్తుకున్ను ది 19-2-30 తేదికి వాయిదా వేసివున్నారు. కాబట్టి సదరు వాయిదాకు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలయును.

(స౯) డి. మంగిపతిరావు,
వాదితరఫు ప్లీడరు.

కావలెను

పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరుతాలూకాబోర్డు వీరియాలో నున్న యీమధ్య మంజూరింపబడిన రూరల్ డిస్పెన్సరీలో పనిచేయుటకు నెం 1కి 30-0-0 లు జీతముమీద మగ్గురు మంత్రసానులు కావలెను. నిండు యోగ్యతలు కలవారు మాత్రమే దరఖాస్తులు చేయవలెను. గవర్నమెంటువారు మంత్రసానులకు ఏర్పాటుచేసిన ట్రేనింగుకూడా వారివారి పనితనము చూచిన పిమ్మట యీయబడును. దరఖాస్తులో వారి వారి యోగ్యతలు, వారికి యిదివరలోనున్న అనుభవము, వయస్సు, కులము మొదలైనవి విశదముగా తెలుపవలెను. దరఖాస్తులు ది 31-1-30 తేదీ సాయంకాలములోపుగా యీదిగువ చిరునామాకు చేరవలెను.

1 ప్లాన్లు
2 కుండుగోలను
3 ధరాఖాస్తుగూడెం } బందా వెంకన్నపంతులు,
ప్రెసిడెంటు,
ఏలూరు తాలూకాబోర్డు.



పూర్ణ స్వరాజ్య దినోత్సవము:— ఊరేగింపు చెన్నపురి వీధులగుండ వెడలుట. (ప్రె. ఫో. బ్యూ)



పూర్ణస్వరాజ్యదినోత్సవము

ఆంధ్ర కాంగ్రెసు సంఘపక్షమున హైకోర్టు బీచిలో జరిగిన మహాసభకు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహించిరి. సభకు వచ్చినవారిలో శ్రీ. రామదాసుపంతులు, ఆవంట రుక్మిణమ్మ, వి. ఎల్. శాస్త్రి, కమ్మిసెట్టి దుర్గా బాయమ్మ, దువ్వూరి వెంకటగిరిరావు, హరిహరశర్మగార్లు మున్నగువారు గలరు (ప్రె. ఫో. బ్యూ.)

విదేశవార్తలు

సైమనుకమిషను సిఫార్సు

"డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రికా సూచనలు ఎంతయు నిరాధారములు"

(రూటరు)

లండను, జనవరి 26:— భారత రాజ్యాంగ విధాన విచారణ సంఘ కార్యాలయమునకు వచ్చిన డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రికా సూచనలు నిజమేనా యని యడుగ నప్పటి బాధ్యత వహించక కేవలము కల్పింపబడినవనియు పూర్తిగ నిరాధారము లనియు సైమన్ కమిషను కార్యాలయమువారు చెప్పిరి.

నౌకాదళ నిర్ణయసభ

(వైర్లెస్)

లండను, జనవరి 27:— నేను నౌకాదళ సభా కార్యక్రమము తెలియదన్నను ప్రతినిధులు "మరల సమావేశమగునిదాకా" గడచిన రోజులలో తాము సంప్రదించుకొన్న విషయములను కూర్చి మరల పర్యాలోచించిరి. తమ యభిప్రాయములను ఆప్రకారము ప్రకటించుకొనుటకై ఆలోచించిరి సభలో చర్చించుటకు సరియగు కార్యక్రమమును తయారుచేయుటకు తీసికొన్న కాలము వృథా గాలేదనిరి.

మక్డొనాల్డుగారు జపాను ప్రతినిధులకు చెకర్సులో విందొసగిరి పగలు స్టిమ్సనుగారు ఇతర నాయకులు మక్డొనాల్డుగారిని సందర్శించిరి.

రేపు ఉదయము 10 ఉవ్వునింపు వీధిలో ప్రధానప్రతినిధులు సమావేశమగుదురు.

సభా ప్రారంభమైన దాదిగ వ్యవహారములంతయు ఉత్సాహముగ నున్నదనియు ముందడుగువేయుటకు తోడ్పడుచున్నదనియు విషయముల నివేదికలు ఉత్సాహకరముగ నున్నదనియు స్టిమ్సన్ గారనిరి.

ప్రారంభమున చేయవలసిన పని చాలనేర్పు తీసికొనవలెను ముందు చేయవలసిన కార్యములన్నిటిని చేయవలెనని మైమ్సన్ సూచించుచున్నారు ఇటలీ బ్రిటీషు ప్రతినిధులు కలుసుకొని మాటాడిరి. ఇదంతయు రహస్యముగ జరిగినది. ఫ్రాన్సు ప్రతినిధులు కలుసుకొనిరి. రాత్రి టార్డు గారితో కలుసుకొని యాలోచించిరి.

'సర్ ఫ్రాంక్ ఫాంట్క్సిగారు డొమినియను కార్యాలయమునకు పర్మనెంటుగ నియామింపబడిరి.

భారతీయుల సంపూర్ణస్వరాజ్యతీర్మానము

సెనటరు బ్లేనుగారి తీర్మానము

యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వ విదేశాంగ సంఘమువారికి పంపబడెను

చాలమంది ప్రముఖులగు వర్గములవారి ప్రబలమగు ప్రాపును బడయుచున్నది

వీరు ఈ తీర్మానమును బట్టుకొని బ్రిటను ఆయుధవిసర్జనోద్దేశ్యమును విశ్వసింపరాదని ప్రచారము సల్పుచున్నారు

లిబర్టీపత్రిక ప్రత్యేకవిలేఖరి

వాషింగ్టన్, జనవరి 23:—భారతీయుల సంపూర్ణస్వరాజ్యతీర్మానమును అమెరికా గుర్తింపవలెనని సెనెటరు బ్లేనుగారు దెచ్చిన తీర్మానమును అమెరికా ప్రభుత్వ విదేశాంగ సంఘమువారికి పంపిరి. దీనికి ప్రముఖులగు వర్గములవారు ప్రబలమగు ప్రాపును ఇచ్చుచున్నారు. వీరు ఈ తీర్మానము నూతగగొని బ్రిటను ఆయుధ విసర్జన ఉద్దేశ్యము నెవరును విశ్వసింపరాదని ప్రచారమును సల్పుచున్నారు. సెనటరు బ్లేనుగారి తీర్మానము ఈ రూపమున నున్నది.

"భారతీయులు తమంతట తాము సక్రమవిధానముతో కూడుకొన్న స్వపరిపాలనావలంబనమునకు గడంగుచున్నారు. ఇది ప్రజామోదమును బడసినది. వారు జాతీయస్వాతంత్ర్యమును గోరుచున్నారు. కాన మన రిపబ్లికు ప్రభుత్వమునకు కారణభూతమైన స్వాతంత్ర్యసమరమును యునైటెడ్ స్టేట్సు సెనటువారు మరచిపోక దానిని గుర్తించి భారతీయులు సంపూర్ణస్వాతంత్ర్యసంరంభమున వారికి విజయమును గోరుచు తోడ్పడుటకు తీర్మానింపవలెను. ఈ విషయమై ప్రెసిడెంటు హూవరుగారు త్వరలోనే భారతదేశ సంపూర్ణస్వరాజ్యమును గుర్తించుట అవసరమని గ్రహించి త్వరలోనే దానిని గుర్తించుటకు పూనుకొన్నచో, వారికి సెనటువారు శాస్త్రసమ్మతమగు చేయూత నొసగుటకు బాస చేయవలెను."

ఆయుధవిసర్జన సంఘమువారును ఇతరసంఘములవారును నౌకాదళములను పెంచి కట్టుటకు బ్రిటనే మూలకారణమని నమ్మువారు సెనటరులు అందరిలోను ఈతీర్మానమును పురస్కరించుకొని చురుకుగ ప్రచారమును బ్రిటనుకు ప్రతికూలముగ జేయుచున్నారు. కాని ఈతీర్మానము కొంతకాలము వరకు కమిటీస్టేజిలోనే యుండునట.

ఇర్విను ప్రభుని ప్రసంగము

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

(రూటరు)

లండను, జనవరి 27:— రాజప్రతినిధి యొపన్యాసము నుపూర్తిగ ప్రకటింపుటకేగాక వ్యాఖ్యలుగూడ జరిగెను. రాజప్రతినిధి ఉపన్యాసముతో కూడుకొన్న ధోరణిని ఆమోదించుచున్నవని సాంప్రదాయక కాంగ్రెసుకున్న మోసపత్రికను గూడ ఆధారణీయందు దెలియజేసెరనుచున్నవి.

డెయిలీ క్రానికలు పత్రిక ఇట్లు వాకొనుచున్నది— పటుంజన వాదమును వాక్కించి ఇవ్వని దానిని బ్రిటనును భయ పెట్టిన ఇచ్చునవుకొనుట ఘోరముగు తప్పు. భారతదేశము స్వపరిపాలనము నకు అర్హతను గాంచినదన్నంత వరకు స్వపరిపాలనమును పెంపొందజేయుటకు సామ్రాజ్య ప్రభుత్వమువారును, ఇండియా ప్రభుత్వమువారును తమ ధర్మమును నిర్వహించవలసియున్నది ప్రభుత్వమును భయపెట్టి తమ కార్యక్రమమును సాధించుకొనజాలమువారిని సహింపరు. శాంతిని కలత పెట్టకుండ పట్టుసలుపజాలవలసియున్నది.

మరికొన్ని పత్రికలు అతివాదులపైన సర్వము దీనికొనవలెననుచున్నవి.

అంతర్జాతీయ న్యాయస్థానము

బ్రిటను

(వైర్లెస్)

లండను, జన 26:—బ్రిటను తిన తగవులను హేగులోనున్న శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానసభకు పంపవలెనను ఒడంబడికను కామన్సుసభవారు గ్రంథపరచవలెనను తీర్మానమును ప్రకటించిరి. అయ్యది అంగీకరింపబడు ననియు లేబరుగారు గూడ తప్పుగాయు గ్రంథపరచు నడుచున్నారు.



మదరాసు సేవాసదనమును గవర్నరుగారి సతి లేడీ బయటిక్సుస్టాన్లీగారు సందర్శించుట. (ప్రె. ఫో. బ్యూ.)



బ్రాహ్మసమాజ శత సంవత్సరవార్షికోత్సవము చెన్నపురిలో నిటీవల జరిగెను. పీఠికాపురాణీగారు అధ్యక్షత వహించెను.

రాజధానీ కళాశాలా వార్షికోత్సవము



గత శుక్రవారమునాడు చెన్నపురి రాజధానీకళాశాలా వార్షికోత్సవము న్యాయమూర్తి కుమారస్వామిశాస్త్రిగారి యధ్యక్షతను జరిగెను. పైపటములో, అధ్యక్షులును, సర్ సీ. పీ. రామస్వామి అయ్యర్, ప్రిన్సిపాలు స్టేతుగార్లును గలరు. (ప్రె. ఫో. బ్యూ.)



జపానులో జరుగనున్న ప్రపంచపు ఇంజనీరింగు కాంగ్రెసుకు పోవుచున్న అమెరికా ప్రతినిధులు చెన్నపురికి విచ్చేసిరి. ఎడమనుండి కుడివైపునకు—టర్నరుసతి, కెలియముకర్న, హార్డింజకర్న, హార్డింజి సతి గార్లు. (ప్రె. ఫో. బ్యూ.)

మద్రాసు శాసనసభ్యులగు నారాయణ నంబూద్రిపాడ్ గారు కత్తితో పొడవబడుట

ఈ ఘోరకార్యము తనఅల్లుడే చేసెను

నిన్న ప్రాతఃకాలము పగసువాకం గంగాధరేశ్వరన్ కోవెలవీధియందున్న జంబులాలిల్లా యనుభవనమున ఒకఘోర కృత్యము జరిగెను. నారాయణ నంబూద్రిపాడ్ ఎం. ఎల్. సి. గారిని తన స్వంత అల్లుడగు కే. అచ్యుతమీనన్ అనునతడు కత్తితో పొడిచి తీవ్రగాయములను కలిగించెను. ఈ అచ్యుతమీనన్ అనునతడు మద్రాసు విశ్వవిద్యాలయ పట్టభద్రుడు, ఈతడు రిజిష్ట్రేషను ఇన్‌స్పెక్టరు జనరలు ఆఫీసునందు గుమాస్తాగానున్నాడు. నంబూద్రీ పాడ్ గారియొక్క భవనమునుండి వచ్చిన ఆర్తనాదమును దారిని పోవువారు విని వెంటనే యాభవనమునకు వెళ్ళిరి. భవనముయొక్క తలుపులు బంధింపబడియుండెను. అప్పుడు వచ్చిన దారిని పోవువారును, ఒక పోలీసు ఉద్యోగియును తలుపులను విరుగగొట్టి లోనికి ప్రవేశించిరి. అంతట నారాయణ నంబూద్రీ పాడ్ గారిని తన అల్లుడగు అచ్యుతమీనన్ కత్తితో పొడుచుట వీరు గాంచిరి. నంబూద్రీ పాడ్ గారికి తీవ్రగాయములు తగిలియుండి రక్తము ప్రవాహముగా పోవుచుండెను. వీరు తక్షణమే జనరలు ఆసుపత్రికి గొంపోబడిరి. ఆసుపత్రియందు వీరు నెమ్మదిపడయుచున్నారని తెలియుచున్నది. ఈ విషయము పోలీసువారు విని ఘోరకృత్యము జరిగిన స్థలమునకు వచ్చి కే. అచ్యుతమీనన్ గారిని అరెస్టు గావించిరి. నంబూద్రీ పాడ్ గారికిని తన అల్లునకును ఏదో మనస్పర్థలు యీ ఘోరకార్యమునకు కారణభూతము లాయెనని తెలియుచున్నది. ఈ విషయమున పోలీసువారు విచారణ గావించుచున్నారు. నంబూద్రీ పాడ్ గారికి 29 గాయములు తగిలెను.

అసెంబ్లీ అభ్యర్థిత్వము విషయమై టి. రంగాచారిగారి ప్రకటన

ఈ సంవత్సరము అతుకున సామ్రాజ్య శాసనసభకు జరుగు ఎలెక్షను జరుగునటుల నిశ్చయముగా తెలియుటచే టి. రంగాచారిగారు ప్రస్తుతమున యస్. శ్రీనివాస అయ్యంగారుగారు రాజీనామా నిచ్చుటచే ఖాళీపడిన స్థానమునకు జరుగు ఎలెక్షనునందు అభ్యర్థిగా నిలుచుటలేదని తెలుపుచున్నారు.

రాజమహేంద్రవరము ఆర్ట్సుకళాశాల దినోత్సవము

రాజమహేంద్రవరము ఆర్ట్సుకళాశాల దినోత్సవము రాబోవు ఫిబ్రవరి 16వ తేదీని జరుగును. ఈ కళాశాల పూర్వవిద్యార్థులు, అభిమానులును కళాశాల దినోత్సవము జయప్రదము గావించుటకు తోడ్పడవలెనని కోరుచున్నామని కళాశాల దినోత్సవ కార్యదర్శి వ్రాయుచున్నారు.

భారత సైనికుడు మనోహర్ సింగుగారు 26 తేదీని లండనుకు సాయంకాలము 8-60 గంటలకు చేరిరి.

పర్లాకిమిడి

శ్రీమందసా రాజావారు

రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారిని

ప్రశంసించుట

జనవరి 23.— ఈనెల 18 వ తేదిని శ్రీమందసా రాజావారు రావుసాహేబుగారింటికి విచ్చేసిరి. ఆంధ్రభాషా విశారదులును, గొప్పమేధాసంపన్నులును అగు పంతులు గారితో చాలాసేపు ప్రసంగించిరి. తెలుగుభాషాసేవను, ప్రత్యేకముగ సవరభాషకు వారొనర్చిన మహోపకారమును మిక్కిలి కొనియాడిరి. వాస్తవముగా పంతులుగారిని గన్న ఆంధ్రమాత ధన్య. గంజాం మండలాంధ్రులైనను గర్వపడుటకు పంతులుగారే కారణము. వయోవృద్ధులయ్యు నేటి కిని గనసియును. శ్రీ రాజావారు వీరి అభివృద్ధి ఆశించుమనుటలో ఏకీభవించని వారుండరు. కళాపోషకులగు మందసా రాజాధీశ్వరుల దృష్టి వీరిని ఆకర్షించుటలో అతిశయోక్తి లేదు. దివానుతో గానితెచ్చిన ఇరువుర సవరలతో మున్నటించుటకు పంతులుగారి కుమారులగు జి. వి. సీతాపతి ఓ.ఏ. ఎల్.టి. గారిని రాజావారు కోరిరి. సీతాపతిగారట్లు ప్రసంగించి కొన్ని విషయముల సంగ్రహించిరి. శ్రీ రాజావారు తమ సంస్థానములో సవర బాలురకై పాఠశాల నెలకొల్పదలచియున్నారని ప్రతీతి.

(స్వకీయవిలేఖరి)

పెదపులిపాకలంక దొమ్మికేసులు

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జనవరి 25:— పెదపులిపాకలంక దొమ్మికేసుల రెండింటిలో బెజవాడ డిప్యూటీ మేజస్ట్రేటు గారు 19 మంది ముద్దాయీలను చార్జీ చేసినారు. ఈ కేసులను గూర్చి క్లుప్తముగ యీదిగువ వివరించుచున్నాను.

నార్త్ బెస్టు వల్లూరు జమీందారు గారికి పెదపులిపాక గ్రామమువద్ద సుమారు 300 యకరముల లంకభూమి కలదు. ఈభూమి దొండపాడు గ్రామ కాపురస్థుల దావరి హరినీడు గారికి ఆనేక ఆయనకు కవులుకు యియ్యబడెను. కవులు అయిన భూమిని స్వాధీనపర్చుకొనుటకై జమీందారుగారు ప్రయత్నించెను. రైతాయతీ హక్కు గలదని హరినీడు గారు ఆటంకపరిచెను. జమీందారుగారు భూమిని స్వాధీనమును చేసికొనుటకై బెజవాడ సబుకోర్టులో వ్యాజ్యమువేసి తామే రైతాయతుగ వుందునటుల కోర్టునుండి ఉత్తరువును పొందెను. సబుకోర్టులో జమీందారుకు వ్యతిరేకముగ తీర్పు చెప్పబడెను. అంతటితో రైతుల ఖాతా తప్పెను. భూమి హరినీడు గారికి స్వాధీనమయ్యెను. మరల జిల్లా కోర్టులో జమీందారు గారు అప్పీలు చేసి తిరిగి రైతాయతుగ నుండుటకుల ఉత్తరువును పొందెను. రైతాయతు హక్కుతో భూమిని స్వాధీనము చేసికొన ప్రయత్నించెను. అందులకు అడ్డు వచ్చెను. తరువాత 1929 మే నెలలో దొమ్మి జరిగెను. జమీందారు గారికి అనుకూలముగ 144 సెక్షన్ ప్రకారం మేజస్ట్రేటు వ్యవహారము జరిగెను. విచారణచేసి పోలీసువారు హరినీడు మీదను ఇంకను అర్హులగు ముద్దాయీల మీదను చార్జీషీటును దాఖలు చేసిరి. హరినీడు గారు పెట్టిన రిపోర్టు అబద్ధమని పోలీసువారు కొట్టివేసిరి.

పిమ్మట రైతాయతు తేలాకు 27 మందిమీద హరినీడు గారు క్రిమినల్ కేసును పెట్టెను.

1929 మే నెలనుండి ఈ రెండు కేసులు బెజవాడ డిప్యూటీ మేజస్ట్రేటు కోర్టులో విచారింపబడుచున్నవి. పోలీసు వారు హరినీడు గారిమీద పెట్టిన కేసులో 18 మంది సాక్షులు విచారింపబడిరి. హరినీడు గారు పెట్టిన కేసులో 19 మంది సాక్షులు విచారింపబడిరి. పోలీసువారి కేసులో మేజస్ట్రేటుగారు 7 మంది ముద్దాయీలను చార్జీ చేసిరి. హరినీడు గారు పెట్టిన కేసులో 28 మందిలో 12 మందిని చార్జీ చేసెను. ఇంకను ప్రాసిక్యూషను నిమిత్తం 5-2-30 తేదీకి ఈ రెండు కేసులు వాయిదా వేయబడెను.

హరినీడు గారి పక్షమున కె. డి. కామ్బుల్, పొలుకుపల్లి వెంకటప్పయ్య, గద్దె పనుంగు వీరరాఘవరావుగార్లు, జమీందారుగారి పక్షమున కార్లేరు స్కూల్ హెడ్ వెంకటేశ్వర రావుగారు, డా వెంకట్రామయ్య, కేసరి శ్రీ రామమున్ప్రసాద రావుగారలు వకీళ్లుగ నుండి రెండు కేసులలో పనిచేయుచున్నారు.

జమీందారుగారి మీదను, ఆయన తాలూకు 25 మంది మీదను, పోలీసు సబుఇన్స్పెక్టరుగారి మీదను సూపరీంటు డిస్ట్రిక్టు మేజస్ట్రేటు కోర్టులో హరినీడుగారు బందిపోటు మున్నగు నేరముల చేసిరని క్రిమినల్ కేసును పెట్టినారు. ఈకేసు ఫిబ్రవరి 3, 4 తేదీలకు వాయిదా వేయబడినది. ఆ వకీళ్లే యీ కేసులో కూడా పనిచేయుచున్నారు.

కృష్ణాజిల్లాలో నూటికి రు 30-12-0 వంతున కొన్ని భూములకు రీసెటిల్‌మెంటు పన్ను

పంటకాల్వలవెంట ప్రవహింపబడుచున్న నీటిపారుదల ననుబట్టి, ప్రతిగ్రామభూములకును, క్లాసుగారీ పద్ధతులతో నీటిపారుదల క్లాసుల నేర్పరచి, మొదటిక్లాసు నీటిపారుదలభూమికి ఎక్కువ పన్నులు వేటనును, రెండవక్లాసు నీటిపారుదలభూమికి, మొదటిక్లాసు నీటిపారుదల భూమి పన్నులకంటె, ఒక రూపాయి పన్నులు తక్కువగను, మూడవక్లాసు నీటిపారుదలభూమికి రెండవక్లాసు నీటిపారుదలభూమి పన్నులకంటె మరియొక రూపాయి తక్కువపన్నులతోను గత సెటిల్‌మెంటుకందు పన్నులు వేసియుండిరి. ఆ పన్నులకెల్లను పైన నూటికి రు 18-12-0 వంతున రీసెటిల్‌మెంటు పన్ను రహితుల కంటగట్టుటకు సెటిల్‌మెంటు ఆఫీసరు ప్రభుత్వమునకు నివేదికనంపి అంతటితో తనివి తీరక మరికొంతపన్ను రహితులమీద వేయదలంచి నీటిపారుదల క్లాసులనుబట్టి గత సెటిల్‌మెంటులో, పన్నులు వేసియున్న కొన్నిక్లాసుల నీటిపారుదల భూములకు ఆనకట్ట ఆరదుకుల తలుపుల నీటిప్రవాహమునుంచి నీటిపారుదల వృద్ధిచేయబడియున్నదని, తక్కువ నీటిపారుదలక్లాసుభూములను, ఎక్కువ నీటిపారుదలక్లాసు భూముల క్రింద చేర్చించి, నూటికి రు 12-0-0 పన్నెండు రూపాయల వంతున మరికొంత సెటిల్‌మెంటుపన్ను పెంచబడియున్నట్లు తెలియుచున్నది. అట్లు పన్నులు పెంచుటకు కృష్ణాజిల్లాభూముల నీటిపారుదల అభివృద్ధికి ప్రభుత్వమువారు ఏమి పనులు నుపోనరించియుండిరి? ప్రాంత్యపు ఆనకట్ట మూసినుకల తలుపు లెవల్ నీటి ప్రవాహమును నేర్పరచియున్న నీటిపారుదల విస్తారము పనులకంటె అరదుకల ఆనకట్ట తలుపు లెవల్ నీటిపారుదల నిర్మాణమునకు నూతనపనులేమి ఏర్పరచియుండిరి? చిన్నవిగానున్న పంటకాల్వలను పెద్దవిగా చేయించి నీటి ప్రవాహమును ఎక్కువగా నడిపించుచుండిరా? పెద్ద భూములను కాల్వల వెంబడ కట్టించి పంటకాల్వలకట్టలు వృద్ధిచేయించి సాగుబడిభూములకు చాలినంతపంటభూములను రహితులకు నేర్పరచియుండిరా? అట్టి ప్రాకస్త్యములు ఆరదుకుల ఆనకట్ట తలుపుల నీటి ప్రవాహమును బట్టి నేర్పరచక అడవిగాచిన వెన్నెల చందమున నీటి ప్రవాహము వంతయు పమ్మడము మాయనేసి పూర్వమువలెనే నీటి పారుదల వృద్ధిచేసితిమని, పన్నులు పెంచుట ఎట్లు జరుగును? ఆయిదారు సంవత్సరములనుంచి అధికవర్షములు కురియుచుండుటచేత జిల్లాభూముల సాగుబడి పరిస్థితి ప్రస్తుతం పెట్టనైనదిగాని వర్షములు తక్కువనైన దొంపల పూర్వపు పద్ధతిలో—బి. క్లాసులు నేర్పడగలవు. జిల్లా భూముల సాగుబడి పరిస్థితులట్లుండగా, రెండు రకములతో సెటిల్‌మెంటు పన్ను నూటికి రు 30-12-0 వంతున రహితులమీద వేసియున్న యెడల రహితులెట్లు సహింపగలరు? సెటిల్‌మెంటు పన్నులు పెంచకుండుటకు మండలినాయకులగు గౌరవనీయులుగారి పద్దకేగి కృష్ణాజిల్లా నీటిపారుదల పరిస్థితులను గౌరవనీయుల గారికి తెలియపరచి మండలి రహితులను పన్నుల భారములోనుంచి దరికి తీర్చుదురని కోరుచుంటిని.

గొందపాడు. యర్లగడ్డ రాజా విజయరామయ్య

కావలెను

శ్రీ కొత్తాం యెస్టేటుకు అనుభవము గలిగిన రెవిన్యూ శిస్తా రేజరు కావలసియున్నది.

ఈ దిగువ చిరునామాకు వారివారి క్వాలిఫికేషనులతో ది 15-2-1930 సం॥రం లోపల దరఖాస్తులు పంపవలెను.

కె. సోమనాథం,

దివాన్ కొత్తాం యెస్టేటు, తుని (తూర్పుగోదావరి జిల్లా)

పత్రికా స్వీకారము

విమోచనం (తమిళ పత్రిక)

సంపాదకులు—శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు, గాంధీఆశ్రమం, తిరుచ్చెంగోడు సేలంజిల్లా

పై మాసపత్రికయొక్క పొంగలు సంచికను కృతజ్ఞతతో స్వీకరించితిమి. విమోచనం పత్రిక మద్యపాననిషేధ ప్రచారమును గావించుటకొరకై ప్రకటింపబడుచున్నది. సుప్రసిద్ధ దేశభక్తులగు శ్రీ రాజగోపాలాచార్యులుగారీపత్రికకు సంపాదకులుగాన, పత్రికయందలి ప్రతివాక్యమును యథార్థమై యొప్పుచున్నది. మద్యపానమువలన దేశమునకు గలుగుచున్న యరిష్టముల నిరూపించి, యాదుర్వ్యసనమును రూపుమాపవలయునని పోరుటయే సంపాదకుల యాదర్శము.

పొంగలు సంచికలో చక్కని చిత్రములు గలవు. వీదవాండ్రే దుర్వ్యసనమునకు పాలై తమ జీవితముల నెట్లు నిరాశమొనరించుకొనుచున్నదియు చిన్ని చిన్ని కథల మూలకముగ బోధింపబడుచున్నవి. ఈకథలు జీవితానుభవములకు సరిపోయినవై, భావగర్భితములై యొప్పుచున్నవి. త్రాగుడు వలన భారత ప్రభుత్వమునకు లభించుచున్న యాదాయము మద్యపాననిషేధమువలన మాయమైనను, సరిపోలినాన్యాయమును గ్రహించి, యాలోటు నుపరిపూర్తి చేయు నెట్లను విధమును 'కేమినేయుట' యనువ్యాసమున సూచింపబడియున్నది. ఈ సంచికలో నొసంగబడిన భారత ప్రభుత్వ యాదాయవ్యయ పట్టిక సుబోధకమై యొప్పుచున్నది.

సైలికదుకూలధముగ మన్నందువలన, తమిళ నాడు వంటలి పాఠకులీపత్రికను రచ్చించి, ఈపవిత్ర కార్యమునకు తోడ్పాడ మొసంగెదరుగాక యనికోరెదము.

ఆంధ్రదేశమందును నిటువంటి మాసపత్రిక యొకటి నెలకొనుట మిక్కిలి యావశ్యకము.

నోటీసు

బెజవాడ గాంధినగరములో నివేశనస్థలములు

పుయ్యూరు యెస్టేటువారికి చెందిన పూరుహూపురుమున్న నివేశనస్థలము సుమారు గజ 8-0 లు సుమారు 510 గజముల చొప్పున హీనైన లాట్లుగా ది 30-1-30 తేదినుండి ప్రతిదినం ఉదయం 7 ఘంటలనుండి 11 ఘంటలవరకు, సాయంత్రము 4 గంటలనుండి 6 ఘంటలవరకు పూరుహూపురములో వేలం వేయబడును.

ముఖ్యగమనిక:— ఇంకను వివరములు తెలిసికొన గోరువారు, దేవరకొండ కృష్ణమూర్తిగారు, పూలబావివీధి బెజవాడ వద్ద తెలిసికొనవచ్చును.

పుయ్యూరు యెస్టేటు, } అంగర లక్ష్మీపతిరావు,
సూ॥ తి ది ను. } పెర్సనల్ అసిస్టెంటు.

2–వ ఆంధ్రరాష్ట్ర అర్చక మహాసభ

భీమవరములో శ్రీమాన్ డి. హెచ్. వి. రంగాచార్యులుగారి అధ్యక్షోపన్యాసము

(శుక్రవారం తరువాయి)

సన్నదులు–దానపత్రములు–శాసనములు

దాతలిచ్చిన సన్నదులు, దానపత్రములు, శాసనములు, ఆగమములను అనుసరించియే యున్నవి. నిదర్శనార్థము కొన్నింటిని మనవిచేయుచున్నాను. కలహాతే శ్రీనారాయణ మహీపాలదేవేన ప్రతిష్ఠాపితస్య భగవతః శ్రీభట్టారకస్య పాశుపతాచార్యపరిషద్భ్యః పూజా, బలి, శయన, ఆసన, స్నాన జీర్ణ పరిష్కారార్థం ముకుటిగ్రామః పరిహృతసర్వపీడః అకించిత్ప్రగ్రాహ్యః ఆచంద్రార్కక్షితి సమకాలం యావత్ అస్మాభిః పుణ్యాయ ప్రదత్తః అని శ్రీభట్టారక మహేశ్వర శాసనికృత్యమందు కోటనగరమందు నారాయణమహీపాలునిచే ప్రతిష్ఠచేయబడిన పరమేశ్వరుని యొక్కయు, పాశుపతాచార్య పరిషత్తు యొక్కయు, పూజాబలి పడకలు ఆసనములు నైవేద్య సహాయము కొరకు, ముకుటి గ్రామము పన్నుల నన్నిటిని పరిగ్రహించి ఆచంద్రార్కము పుణ్యసంపత్తికై శాసనము వ్రాయించి శివభట్టారకునకు యివ్వబడెనని శాసనములోని అర్థము. వేరొక శాసనమును మనవిచేయుచున్నాను. స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 1440 అగు నేటి బహుధాన్యనామ సంవత్సర వైశాఖ శు 15 లు శ్రీమద్రాజాధిరాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ కృష్ణమహారాయలు పృథ్వీరాజ్యము చేయుచుండగాను, అకపాని చొక్కరాజులంగారికి మ్మూర్తి, పెద్దమ్మంగారు కోటపకలనాథ లింగానకు యిచ్చిన భూదాన ధర్మశాసనము శ్రీకృష్ణ మహాదేవమహాదేవరయులు మాకున్న ఘండికోట సీమలో పుంబటి కొన్న పాలించి నవధరించిన కోకట గ్రామమందున్న పతి శ్వర దేవుని నైవేద్యానకున్ను దీపారాధనకున్ను ముమ్మరాజు కుంటకు దక్షిణం, శాంతమిట్ట స్థలానకు నైరుతీమూలను, వాగుకు వుత్తరాన ... న్ను ఆదికుంట చాకంవారి కుంటకు ఉత్తరమున ... న్ను పుట్టియం చేను 2కి ఖ 3కి నైవేద్యానకు సమర్పించిన చేను ఖ 1, దేవుని సన్నిధిని నందదీపాలు 2కి సమర్పించిన చేను ఖ 1 పుట్టియం చేను ఖ 2 యీ యిరుపుట్టి చేనున్నూ సర్వమాన్యంగాను కృష్ణాతీరమందున బెజవాడ ఎల్లిఖార్జున దేవుని సన్నిధిని, సోమగ్రహణ పుణ్యకాలమందున హిరణ్యోదకదానధారాపూర్వకముగాను ధారవోసి యిస్తిమి. ఆచంద్రార్క స్థాయిగా అనుభవించేది. వేరొక శాసనమును మనవిచేయుచున్నాను. ప్రజోత్పత్తి సంవత్సర మాఘ శు 10 గురువారము, కోలాన స్వస్తిశ్రీ సర్వలోక శ్రీశ్రీ ... మహారాజైన శ్రీ మధుకర్ణ మహారాజులంగారు, నువ్వులి అక్కపాంచాలికి యిచ్చిన పట్టా నీవు శ్రీ శ్రీముఖలింగ నాయకులకు పూజ చేసేటందుకును, ధూపదీపనైవేద్యాలు చెల్లింపగలందులకున్ను, ముఖలింగ గ్రామము నీకు సర్వమాన్యముగా యిస్తిమి గనుక నీవు స్వామివారికి షోడశోపచారములునడుపుచూ నీవు పుత్ర పౌత్ర పారంపర్యాభివృద్ధిగాను వచ్చిన ఫలములను అనుభవిస్తూ బ్రదికేది. ఇంకను ఇట్టి శాసనములు దానపత్రములు పెక్కుగాగలవు. విస్తర భీతిచే వీటినికరించి యింతటు విరమించుచున్నాను.

ఈనాం స్టేటుమెంట్లు

ప్రభుత్వమువారివల్ల తయారుచేయబడిన ఈనాం స్టేటుమెంట్లను గురించి కొంత మనవి చేయవలసియున్నది. హక్కుదార్లవల్ల స్టేటుమెంట్లను తీసుకొనమని ఈనాంరూల్సు చెప్పుచున్నది. అర్చకుల స్వాధీనభుక్తములలో నున్న భూములకు అర్చకులు హక్కుదార్లగ లేంటచే ట్రస్టీలను వదలి అర్చకులవల్ల స్టేటుమెంట్లను తీసికొనినారు. హక్కుదార్లు స్వామివార్లుగా లేనిచోట, అర్చకుల వదలి ట్రస్టీలవల్ల స్టేటుమెంట్లను తీసికొన్నారు. అర్చకుల భూములు అయినందుకు ఇదొక ప్రబల నిదర్శనము.

స్టేటుమెంట్ల ప్రియాంబులు హెడ్డింగులో, ఈనాందార్లు శ్రీ స్వామివారికి అర్చకులు ఫలానావారు వ్రాయించిన స్టేటుమెంటు అని వ్రాయబడియున్నది, హక్కుదార్లు గానివారిని ఈనాందార్లుగ వ్రాయరు. వ్రాయుట కవకాశములు లేవు. అర్చకులు హక్కుదార్లు అయినందుకు ఇది వేరొక నిదర్శనము. స్టేటుమెంట్ల యొక్క 18 వ కలము ఈనాందార్లయొద్ద నుండు దస్తావేజుల వివరములు తెల్పును. వరకు రామప్రీతి యైనట్లు కొందరర్చకులు, ప్రస్తుతము హాజరుచేయలేమని కొందరర్చకులు, చెప్పినట్లు యీ 18 కలములో వ్రాయబడియున్నది. అర్చకులకు యిచ్చినభూము లేగాకున్న అర్చకులు ఇట్లుగా చెప్ప అవకాశములుండవు ఇందుచే కూడా అర్చకులభూములే యని స్పష్టమగుచున్నది. ఈనాము లర్థమైనవివరములను వరకులను ఆరవకలము తెలుపును,

నిత్యనైవేద్య దీపారాధనలకనియూ ధూపదీప నైవేద్యములకనియూ ఆరవకలములో వ్రాయబడియున్నది ఇందుచే కూడా అర్చకుల భూములేయని స్పష్టమగుచున్నది అర్చకులభూములకు, నిత్యనైవేద్యదీపారాధనభూము లనియు, ధూపదీప నైవేద్యభూము లనియూ, నామాంతరములు గలవని ప్రప్రథమమున మనవిచేసియున్నాను. ఇందుకు హైకోర్టుతీర్పులుకూడా యుండియున్నవి. ఎప్పుడైతే ధూపదీప నైవేద్యమునకు యిచ్చినట్లు చెప్పబడియుండునో అట్టిదానిలో అర్చక నౌకరీని చేసినందులకు అర్చకునకు వేతనము కలిసియుండునినియు, నిత్యపూజకగు ఖర్చుపోను మిగిలినదంతయు అనుభవించుటకు అర్చకుడే అర్హుడు హక్కుదారు డనియు, అర్చకుని ఇతరకార్యములకు వినియోగింప అవసరము లేదనియు, 1921-వ సంవత్సరం 168-వ నంబరు కేసు హైకోర్టువారు తీర్మానించియున్నారు. దాతల యుద్దేశ్యము కూడా యిదేవిధము. అనుభవభుక్తములుకూడా యిదేవిధము ఆగమసిద్ధాంతమును అనుసరించియున్నవి. అర్చక ఈనాము లని ఈనాం స్టేటుమెంట్లవల్ల గూడా స్పష్టమగుచున్నది.

ఈనాం రిజిష్టర్లు

ఈనాం రిజిష్టర్ల గురించి కొంత మనవిచేయవలసి యున్నది.

ఈనాం రిజిష్టర్లు స్టేటుమెంట్లనుబట్టి తయారుచేయబడినవి ఈ రిజిష్టర్లయొక్క 2-వ కలము. ఈనాము యేతరగతికి చెందినదని తెల్పును. సాధారణముగా రిజిష్టర్లు అన్నింటిలో యీ కలములో దేవాదాయమని వ్రాసియుండును. దేవాదాయమని వ్రాయుట దేవాలయపు భూమలని తెలుపుటకు కాదు. దేవాదాయ మనియు, ధర్మ దేవాదాయమనియు, నౌకరీ అనియు, వశబంధ మనియు, ఖైరాతీ అనియు ఈనాములు అయిదు తరగతులు. దేవాలయపు ఉద్యోగస్థులకు, నౌకర్లకు, దేవాలయములకు యిచ్చిన భూములు దేవాదాయముల తరగతి. మఠములకు, సత్రములకు, చెరువులకు యిచ్చిన యీనాములు ధర్మాదాయముల తరగతి చాకలి, మంగలి, ... గ్రామనౌకర్లకు యిచ్చిన ఈనాములు, నౌకరీతరగతి. ఇదేవిధముగా మిగతా తరగతు లుండును. దేవాదాయమని వ్రాసినంతమాత్రమున దేవాలయ భూములని చెప్పుటకు అవకాశములు లేవు. 1928 వ సంవత్సరపు ఆల్ ఇండియా రిపోర్టు లోని మద్రాసు 353 వ పేజి చూచిన విశదపడగలదు. ఇందువకరించి హైకోర్టు తీర్పు కూడా వేరొకదానిని మనవిచేయుచున్నాను. 1920 వ సంవత్సరం 59 వ నంబరు కేసులో జస్టిస్ ... దేవదాయమగాద్లు దేవాదాయముగను, దేవుని ... నట్లుగను ఈనాం రిజిష్టరులో వ్రాసియున్నను, అర్చకభూములే గాని, దేవాలయభూములు గావని తీర్మానించినారు. ఈనాముయొక్క వివరమును అనగా నౌకరీకైనది లేక ఇష్టమునదైనది ఈనాంరిజిష్టరు యొక్క 8 వ కలము తెలుపును. చూచినంతవరకు స్వామి నిత్యపూజ కనియు, పూజ జరుపుతూ వున్నదనియు, నిత్యనైవేద్యమున కనియు, నౌకరీ జరుగుచున్నదనియు, 8 వ కలములో వ్రాయబడియున్నది. ఇందుచే అర్చకుల భూములే యని స్పష్టమగుచున్నది. దేవాలయ సంరక్షణ కని కొన్ని రిజిష్టర్లలో వ్రాసియుండవచ్చును! చూచియుండ లేదు. ఒకవేళ అట్లుగా వ్రాసియున్న అవధనమును బట్టి అర్చక ఈనాములే యగుచున్నది. దేవాలయ సంరక్షణకు అనగా దేవాలయమునకు ఆచార్యపురుషుని వలన చేయబడు నౌకరీ సంరక్షణకని హైకోర్టువారు తీర్మానించినారు. 2 లా, 1కి 232 వ పేజిలో తెలియవగును. సంరక్షణ అను పదమునకు గాపరియ్యగు హిందూ మహమ్మదన్ యండోమెంట్సు అను గ్రంథము యొక్క 77-78 వ పేజీలలో అనుభవస్థ ప్రాధాన్యమని చెప్పియున్నది. ఈనాముగా యుండుట ఎంతవరకో ఈనాం రిజిష్టరుయొక్క 10 వ కలము తెల్పును. నౌకరీ ... జరుగుచున్నంతవరకని ఈ కలములో వ్రాయబడియున్నది ఇందుచే కూడ అర్చక ఈనాములేయని స్పష్టమగుచున్నది. 13 వ కలము ప్రతి గృహీతపేరును తెలియజేయును. ఈ 1-8 వ కలములో స్వామివారి పేరు యుండును. అర్చకుల భూములు స్వామివారి పేరులో యుండుట ఆగమశాస్త్రబద్ధమని యిదివరకే మనవిచేసి యున్నాను. ఈనాం రూల్సుకూడా ఆగమశాస్త్రమును అనుసరించియే యున్నది. అట్టి రూల్సునుకూడా మనవిచేయుచున్నాను. మతసంబంధమైన, ధర్మసంబంధమైన కట్టడములు అనగా దేవస్థానములు, మసీదులు, విద్యాశాలలు, సత్రములు, సర్వజనోపయోగములైన కట్టడములు, వీటి సంరక్షణార్థమై యివ్వబడ్డ యీనాములన్ను వాటిలోని నౌకరీనిమిత్తము యివ్వబడ్డ యీనాములన్ను సదరు దేవస్థానములు వగైరాలపేర నమోదైయున్నను సరే, లేదా వాటిలో నౌకరీచేయువారిపేర నమోదైయున్నను సరే ప్రకృతమువందు ఏవరిపేర జరుగుతూ వున్నదో వారి పేరనున్న వారి తదనంతర పు కర్తలపేరున్నూ జరిగించుతూ రావలసినదని 8 వ నిబంధన చెప్పుచున్నది. దీనినిబట్టి నౌకరీ ఈనాములు నౌకరీదార్ల పేర్లనుకూడా యుండవలెనని స్పష్టమగుచున్నది. హక్కుదార్ల వివరములు ఈనాంరిజిష్టరు యొక్క 16 మొదలు 20 వరకు యుండు కలములు తెల్పును ఈ కలములలో అర్చకులపేర్లు వ్రాయబడియున్నవి. ఇందుచేకూడా అర్చక ఈనాములేయని స్పష్టమగుచున్నది. డిప్యూటీ కలెక్టరువారి శిఫార్సును, 21 వ కలము తెల్పును. ఈ 21 వ కలములో నౌకరీ చక్కగా జరుగుచున్నంతవరకు ఈనాముగా ఖాయపర్చవలసినదని శిఫార్సుచేసినట్లు వ్రాయబడియున్నది. ఇదేవిధముగా 22 వ కలములో ఈనాంకమీషనరుగారు ఖాయపరచినారు, ఈనాం రిజిష్టర్లుకూడా అర్చక ఈనాములేయని చాటుచున్నవి, చెప్పుచున్నవి. (సశేషము)

శాసనసభా ప్రవేశసమస్య

శ్రీ ప్రకాశం, రామదాసుపంతులుగార్ల వాదములు

లాహోరు కాంగ్రెసు నిర్ణయములపై దేశమందంతటను తీవ్రమగు వాదోపవాదములు జరుగుచున్నవి. అసహాయోద్యమమందు మొదలుండి నెచ్చిన ఆంధ్రనాయకులలో కూడ నీతీర్మానములను, అందు ముఖ్యముగా శాసనసభా బహిష్కారసమస్యను గూర్చి అభిప్రాయభేదము [illegible] కాకినాడ పురమందు జరిగిన ఆంధ్రరాష్ట్ర సంఘ సమావేశమునందు స్పష్టమగుచున్నది. అసహాయోద్యమారంభమందే తమ న్యాయవాదవృత్తిని విడనాడి, దేశవిమోచనమునకై అహోరాత్రములు కృషినంనవ లేక సేవచేయుచు ఆంధ్రనాయకులలో ప్రముఖులైన శ్రీయుత ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారును, అసహాయోద్యమ దినములందు కాంగ్రెసు కార్యక్రమమున పాల్గొనక పోయినను, స్వరాజ్య పక్ష స్థాపనానంతరము కాంగ్రెసు సంఘమునందే యధాశక్తి దేశసేవ సల్పిన జేమువరపు రామదాసు పంతులుగారును నేడు కాంగ్రెసు నిర్ణయములకు ప్రతికూలముగ స్వతంత్రముగా శాసనసభా ప్రవేశమునకు గడంగ సమర్థించి, తద్వారా ఆంధ్రదేశమున కాంగ్రెసు ఐకమత్యమును, కాంగ్రెసు బలమును తగ్గుటకు బాధ్యులైనందులకు, విచారింపని వారుండరు. వీరట్టి భిన్నాభిప్రాయమును వెలిబుచ్చినప్పుడు వీరి సదుద్దేశము లెంతమాత్రమును సంశయింప తగినది కాకపోయినను వీరు తమ యీ మార్పునకు గల కారణములను కొంతవరకు విమర్శించినచో వీరి యెడల నాకుగల భక్తి భావమునకెంత మాత్రమును భంగకరము కాదని నమ్ముచున్నాను.

ఆంధ్రరాష్ట్ర సంఘసభయందు జరిగిన యుపన్యాసములలో శ్రీ ప్రకాశం, రామదాసు పంతులుగార్ల ఉపన్యాసములే స్వరాజ్యపత్రికా విలేఖరిచే స్వరాజ్య, హిందూ పత్రికలందు ప్రాముఖ్యముగా ప్రచురింపబడినవి, ఆ విలేఖరి వ్రాతలనాధారము చేసికొనియే పంతులుగార్ల ఉపన్యాసము లెంతవరకు సహేతుకమైనవో, ఎంతవరకు అనుసరణీయములో, సంగ్రహముగనైనను, సవిమర్శకముగా విచారింతము. "కాంగ్రెసువాదులు స్వతంత్రముగా శాసనసభా ప్రవేశమొనర్ప గలుగునట్లు అ. భా. కాంగ్రెసు సంఘమువారనుమతి యొసంగవలసినదిగ" శ్రీ ప్రకాశంపంతులుగారే తీర్మానము నుపపాదించిరి.

శ్రీ ప్రకాశం పంతులుగారు తమ వాదమున కనుకూలముగా ముందు "శాసనసభా బహిష్కారమునకు దేశములో నిప్పుడు తగిన వాతావరణము లేక సంసిద్ధత లేదని సూచించిరి. దేశము సంసిద్ధముగా నున్నదా లేదాయను విషయమై అభిప్రాయభేదము లుండుట సహజమే. అట్టి సంసిద్ధత లేక అనుకూలపరిస్థితులు కలిగినపక్షమున శాసనసభా ప్రవేశముకంటెను బహిష్కరణమే అనుసరణీయమని పంతులుగారి సమ్మతమని యేగదా సూచింపబడుచున్నది. అట్లయినచో దేశమునందట్టి అనుకూల వాతావరణమును కల్పించుటకు వీరు అవలంబించు విధానమెయ్యది? ప్రజలయొక్కయు, ప్రజానాయకులయొక్కయు స్వప్రయత్నము లేనిచో దేశమం దనుకూల పరిస్థితులెట్లు కలుగును? అసహాయోద్యమారంభ దశలలో సైతము గాంధిమహాత్ముడు మహోద్యమమును సర్వతోముఖముగ ప్రవేశపెట్టుటకుగాని, శాసనసభా బహిష్కారమును ప్రబోధించుటకుగాని [illegible] దేశము [illegible] అసహాయోద్యమ ప్రచార ఫలితముగనేకదా అనేకులు హిమపర్వతాంతము స్వరాజ్యమంత్రము సర్వత్ర వ్యాపించినది. నాడు స్వరాజ్యోద్యమమునిగాని, ప్రభుత్వమునగాని భీతిల్లనివారలు దుగనుండిరి ప్రజలయందు, ముఖ్యముగా జనసామాన్యమందు యిప్పటికి కలిగియున్న రాజకీయప్రబోధము, ప్రభుత్వమువారియెడ కొంత మాత్రపు ఏవగింపు, వారి పట్ల వారికిగల అసహనము, కేవలము అన్యాయకృత్యములపై గలిగిన ప్రేమాధిక్యత, నిగ్రహశక్తి, కష్టసహిష్ణుత్వములు, నేడుమనదేశమునందు [illegible] ఖులగు సర్. ఫిరోజి సేత్నా ప్రభృతు లిప్పటివలె ప్రభుత్వమును ధిక్కరించి మాటాడగలిగిరా? ఇంతయేల? స్వరాజ్యమనుపదమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము, ఆదియు బ్రిటిషువారితో నెట్టి సంబంధము నుండరాదని సంపూర్ణ స్వపరిపాలనగా నిర్వచనము గావించుటకు ఏకోటి అడ్డుపెట్టిన కాంగ్రెసు నాయకులు లాహోరులో అమోదింపబడినప్పుడైన దేశమందు గాలి ఎట్లు వీచుచున్నదో తెలియదా! శాసనసభా బహిష్కారమునకు దేశము సంసిద్ధముగ లేనిచో జతీంద్రనాధుని మహోన్నతత్యాగము, మీరటు కేసులు, లాహోరు కుట్రకేసులు, సమీపమునందు శ్రీ బాలు మూర్తి వంటి పూర్ణయ్యగారలు నిర్బంధములకు గురి కానెందు కలదు! ఆత్మవిశ్వాసముతో పనిచేయువారికి సర్వదా దేశము సంసిద్ధమైయుండగలదు. ఈ సత్యమును విస్మరించి, విరామములేక పల్లవింపజేయుదు ప్రకాశంపంతులుగారిచే నిర్వహింపబడు "స్వరాజ్య" పత్రికారాజము నాయకత్వము వహించియుండవలెను.

"ఆర్థికవిచారణ సంఘము"

శ్రీ పంతులుగారు తమ యభిప్రాయము నలవరచుటకు మరొక వాదమును సూచించిరి. కృష్ణా గోదావరి మండలముల ఆర్థికవిచారణకై యనధికార సభ్యుల సంఘమును నియమించుకొనగలందులకై బార్డోలీవన్నుల నిరాకరణోద్యమమై తెరవిజయమువలె సాధారణ యాంటిననగా శ్రీ పంతులుగారు పలికిరి. చరిత్రప్రసిద్ధ మగు బార్డోలీ విజయమువలన దేశమందంతట నెక్కువ మగు ప్రబోధము కలుగుటయు నెన్ను పరిప్రభుత్వము విశేషమును గన్నరచుటయు నిక్కువమే. కాని బార్డోలీ యుద్యమవిజయమునకు శాసనసభా ప్రవేశమే కారణమా? బార్డోలీ తాలూకాయందు వర్తులు వల్లభభాయి పటేలు గారును, వారి యనుచరులును గావించిన అద్భుత ప్రచారము, నిర్మాణ కార్యక్రమమే కారణమా? ఆంధ్రదేశమును బార్డోలీగ తయారుచేయవలె నననీ బార్డోలీ పటేలువలె ఆంధ్రదేశమునకు వర్తులైన పంతులుగారు వనుమగట్టి దేశమునందు పనిచేయవలయునే గాని, శాసనసభలలో [illegible] అదియుగుం గాక దేశమునం దేమూలనో యొక బార్డోలీ తాలూకాయందు నడచిన యుద్యమవిజయమువలననే యీ భారత దేశమున కింకటి నైతికబలము చేకూరగా ఆంధ్రదేశమునందే అట్టి యుద్యమమును నడిపిన నింకను ఎంతటి బలము దేశమునకు సమకూరునో యూహింప దగదా! బార్డోలీయందు దనుసరింపబడిన మార్గముననే భారతజాతి యేనాటికైనను తన గమ్యస్థానమును చేరవలసియున్నదను విశ్వాసము శ్రీ పంతులుగారును, వారి స్వరాజ్య పత్రికయు పలుమారు ప్రకటించియున్నప్పుడు, అప్రధానమగు నీశాసనసభా పర్యటనము నింతటితో ముగించి ప్రధానమగు శాంతసమర పర్వమునందు ప్రవేశించుట యుక్తియుక్తము గాదా?

నెన్నపూరి ప్రభుత్వమువారు అనధికార సంఘమును నియమించి, వారి నివేదిక వెలువడునంతవరకు అదనపు పన్నువసూళ్లను నిలిపియుంచినందులకే యింతటిసంతృప్తిని గన్నరచునప్పుడు జస్టిసు మితవాద ప్రభృతులు ద్వంద్వ పరిపాలనవలన కలుగుబాధ్యతలచే మురియుటలో ఆశ్చర్యమేముండును! ఒకటివెంట నొకటిగ యిట్టి కోరికలను పొందుకొందమని తృప్తిచెందు నెడల ద్వంద్వ ప్రభుత్వముతో మొదలిడి మెట్టుమెట్టుగా మెల్లగా నెప్పటికో స్వరాజ్య సాధనమును చేయగోరుదము వారికిని వీరికిని గల యంతరమంతగా లేదనుకొనవచ్చును. యథోచిత సహకారవాదులను (Responsive co-operators) విడనాడుటకు పంతులుగారివంటి కాంగ్రెసు నాయకుల కవకాశమెట్లు కలిగెను? శాసనసభా ప్రవేశమునకై మొట్టమొదట కాంగ్రెసులో పోరాడిన స్వరాజ్యపక్ష సంస్థాపకులగు దేశబంధు దాసుగారు సైతము శాసనసభలందు చేరి ప్రభుత్వమును స్తంభింప చేయవలెననిరే గాని యిట్టి స్వల్పకోరికల కొరకై కాలయాపన చేయవలెనని యుద్దేశించిరా? నేడు శాసనసభలంటియుండుటయును కాంగ్రెసుపై తిరగబడిన వారిలో ఒక్క తేని దేశబంధు దాసుగారి విధానమునే తాము ననుసరించుచున్నామను"వారి వాదము నిరాధారము అర్థవిహీనము."

"రైతుల క్షేమమును కోరి మనము పనిచేయుచున్నామని ప్రకటించుకొందుము. ఈ సమయమున శాసనసభల బహిష్కరించుట జనసామాన్యమునకు నేవ చేయుటయా?" యని శ్రీ పంతులుగారు ప్రశ్నించుచున్నారు. శాసనసభల మెంబరులు నింతవరకు కాంగ్రెసు పేరిటగావించిన స్వరాజ్య కృషియంతయు సామాన్యజన క్షేమమును పాటించిగాదని యభిప్రాయమా? శాసనసభల ద్వారానే జనసామాన్యమునకు నిజము క్షేమంగాకలదని శంకించు పక్షమున శాసనసభల్లో కాంగ్రెసువారి కార్యక్రమమునందు శ్రీ పంతులుగారికి విశ్వాసముండు నెట్లు సంభవించును? దేశము దాసులకు సిద్ధముగా లేదనువాద మేల?

న్యాయవాదులు కోర్టులలో చేరి ధనార్జన చేయుచుండ శాసనసభలను మాత్రము బహిష్కరింపమని కోరుట న్యాయము గాదని శ్రీ పంతులుగారనుచున్నారు. శాసనసభలకును, న్యాయస్థానములకును గల సామ్యమేమి? కాంగ్రెసు పేరిట గదా కాంగ్రెసువారు శాసనసభల కేగిరి? కాంగ్రెసులక్ష్యమగు స్వరాజ్యమును సంపాదించుటకు గదా శాసనసభాప్రవేశ మొనర్చినది? న్యాయవాదుల లక్ష్యము ధనార్జనయే గాని స్వరాజ్యసాధన కాదుగదా! కావున శాసనసభలందు విశ్వాసము గోల్పోయిన కాంగ్రెసు [illegible] నెట్టి పరీక్షయును లేదు. అత్యధికసంఖ్యాకులచే కోరబడి, తీర్మానింపబడినపిదప కాంగ్రెసు ఆదేశమునకు భిన్నముగా నడచిన అజ్ఞాతిక్రమణమే యగునుగాని మరొకటి కానేరదు. కాంగ్రెసు తీర్మానించుటకు ముందెవరట్టి యభిప్రాయములు గలిగియున్నను కాంగ్రెసుతీర్మానించినపిదప రణరంగమున సైనికులవలె అజ్ఞలనుసరించు సైనికులవలె ఒకేరీతిగా పనిచేయవలయునని నేర్పదగిన శ్రీ పంతులుగారి స్వరాజ్యపత్రికా రాజ్యమే మహోత్కృష్టమగు ఉపదేశము గావించియుండలేదా! నెట్టి యుపదేశమునకు భిన్నముగా శ్రీ పంతులుగారు స్వతంత్రముగా తాము అసెంబ్లీ ఎన్నికకు నిలబెడుటకు స్వపదవ్యాఘాతము కాదుగదా?

"పంతులుగారి సవాలు"

శ్రీ ప్రకాశం పంతులుగారు రటుపిమ్మట తమ యొపన్యాసమందు శాంతికపూర్వము గన్నరతో పరిగణించిన కాంగ్రెసు నాయకులపై కొన్ని వ్యక్తిపరములగు ఆరోపణల గావించిరి. వీని ఔదార్యము తెరమరుగనుండువారికే తెల్లమై నను నిజమేనని యూహింతము. ఇట్టి పంకుచితభావములకు, ఇట్టిపరిస్థితికి కారణ మేమి? 6 సంవత్సరములుగా అకాపీగా టు నిలయము లగు శాసనసంస్థలలోని అపవిత్రవాయువుల పీల్చుచయే కారణమని నానమ్మకము. అరు కేలలకే వారు పీర్చినచో ఆరు దీర్ఘ సంవత్సరముల సంపర్క మూలకపోవునా? కమిటీలేమి, డిప్యుటేషనులేమి, కమిషనులేమి, వీని ననుసరించియుండెడి అలవెన్సులేమి, పలుకుబడులేమి, ఉన్నతాధికారుల క్రీగంటి చూపులేమి, కరస్పర్శలేమి, మంత్రిపదవాంఛలేమి, అధ్యక్షపీఠములకై అన్యోన్యవైరములేమి యినియన్నియు ఇంకెన్నియో సంపర్క దోషజనకములు గావా? దేశస్వాతంత్ర్యమునకై పాటుబట్టెడి వారిప్పుడు ప్రాక్టీసును వీడి, వాటినుండి వచ్చే దీక్షతో సుఖముననది ఎరుంగక కష్టించుచు మహాత్యాగముతో పని చేయుచున్నారు. ప్రకాశం పంతులుగారు స్వల్పకాలపు సంపర్క దోషమువలనే దేశముకొరకై, కాంగ్రెసు ప్రతిష్ఠను యోచించి అసెంబ్లీ సభను వదలజాల మనుటకం టెను ఈశాసనసభావ్యామోహమునకు ప్రబలనిదర్శనము వేరేమలదునా? అట్టి స్థితిలో శ్రీ పంతులుగారు కాంగ్రెసు బహిష్కరణవాదులపై విమర్శలందు తమకు ప్రతికూలప్రచారము చేయవలసినదిగా సవాలు చేయుటలో వింత ఏమియు నుండజాలదు.

కట్టకడకు శ్రీ పంతులుగారు మరొక వింత వాదమును ప్రకటించిరి. కాంగ్రెసు శాసనసభాప్రవేశమును కనుగొనియుంచి నప్పుడు గాంధిమహాత్ముడు తనకా కార్యక్రమమందు నమ్మకము లేదని ఖద్దరు ఉద్యమమును మాత్రమే నిర్వహించుటకు స్వతంత్రత కలిగియుండ శాసనసభల కరుగుటకు అట్టి స్వాతంత్ర్యము లేదు యొసంగబడరాదని ప్రశ్నించిరి. గాంధిమహాత్ముడు శాసనసభలలో ప్రవేశింపలేదు గాని కాంగ్రెసు ఆదేశము ననుసరించి ప్రతికూలముగా శాసనసభా ప్రవేశ ప్రతికూల ప్రచారమును గావించియుండలేదు.

శ్రీ పంతులుగారిట్లుగాక కాంగ్రెసు శాసనసభల బహిష్కరింపవలసినదిగ స్పష్టముగ తీర్మానించియుండ, అందులకు వ్యతిరేకముగ శాసనసభలయందు చేర నుంకించుచున్నారు. ఇప్పుడిది కాంగ్రెసు అజ్ఞోల్లంఘన మెట్లు గాకుండును?

శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు శాసనసభా ప్రవేశవాదమును సమర్థించుటకై శాసనసభలవలన దేశమునకు కలిగిన లాభములను, వానిని బహిష్కరించుటవలన కలిగెడి నష్టములను గొంతలను గొంతలుగ వర్ణించుటయందు విపక్షయ మేమియు లేదు. వీరు కాంగ్రెసులో చేరిన నాడి శాసనసభా ప్రవేశపక్షమునందే యుండి పనిచేసిరి. బహిష్కార కార్యక్రమమందు వీ రెన్నడుగాని విశ్వాసము ప్రకటించి యుండలేదు. కావున కాంగ్రెసు శాసనసభల బహిష్కరించినందుకు వీరిట్లు విచారమును వెలిబుచ్చుట సహజము. ఈ తీర్మానమువలన కాంగ్రెసునందలి వమ్ములకు పైకొలగినదనియు, జాతీయవాదులతో ద్వాటు తెంపు కనియు వీరు భీతిని ప్రకటించిరి. లేదు లాహోర్ విర్ణయములవలన కాంగ్రెసునకు ఓడిపోవుటవలన కలిగిన మంచితప్ప అత్యధికముగా స్వరాజ్యమునకు ధ్రువతారవంటి కాంగ్రెసునందు చేరినవారే గాని బహిష్కరణవాదులు గారు. అట్లుగాక పూర్వము శాసనసభా ప్రవేశమునకు ముఖ్య కారకులై, అయ్యదు నిర్ణయాలలో ప్రముఖులైన వారి జామ్ కర్ప్రభృతులు, దేశభక్త ప్రభృతులు, సంపూర్ణ బహిష్కార కార్యక్రమమును కైకొన్నారు. తీవ్రమగు త్యాగపూరితమగు కార్యక్రమము దేనికై ఆయా దేశమునందు ప్రవేశపెట్టనప్పుడు నిజముగ యోధులే రణరంగమున నిలువ జాలరు. వారిని వంకలు చెప్పి తిరస్కరించుట ఎరుకమాలినవారే.

కాంగ్రెసువారు శాసనసభలందుండి సైమను సంఘమువారి నిర్ణయముల నాక్షేపించవలసిన యవసరము గలదని శ్రీ రామదాసు పంతులుగారు హెచ్చరించుచున్నారు. కాంగ్రెసువారందరును శాసనసభలందుండి సైమను సంఘనిరాకరణము నెంతమాత్రము నివారింపగలరు? అదియటుండగా వీరు సంపూర్ణముగా త్రోసివేసిన శాసనముల నిన్నింటిని, ప్రభుత్వమువారు తమ అసాధారణపు అధికారములతో పునరుద్ధరించుటలేదా? కేవలము ప్రయోజనము ప్రయోజనములేనట్టి ప్రచారించిన ప్రస్తుతము కాంగ్రెసువారు శాసనసభలనుండి వెలికివచ్చిన పిమ్మట వారల ఎన్నికలందెవరో కొందరు స్వతంత్రులు సభలలోనికి జనిరని వాలించిరేమి? వీరికి పూర్వమువలె పెత్తన బలము లేదుగదా? జాతీయవాదులకును వీరికిని ఆశ్చర్యమగు విమర్శలలోను పొత్తుకుదురుట అసంభవముగదా? ఇటుల దేశమునందు వీరు కాంగ్రెసును బలపరచినవారుగాని కాంగ్రెసు ప్రతిష్ఠకు గావించినవారుగా ఎన్నడు శాసనసభలయందైనను తగినరీతిగ పనిచేయుట సంభవముగా కేవలము కలుగ కోరదగిన వాదము.

ఒకమనవి

మరియొక విశేష మేమన కాంగ్రెసునందు ప్రాధాన్యతగల నాయకులే బహిష్కరణోద్యమమున, స్వతంత్రపక్షము విట్లు దిగజారుచు తమ విభేదముల మూలమున కాంగ్రెసు విక్రమమును స్వల్పపరచినచో ప్రభుత్వమువారీ యుద్యమమును వణచుట కెంతమాత్రము సంకోచింపజాలరు. మన బలహీనత మన విభేదములే వారికి చేయూత నొసంగ గలవు. అప్పుడే వంగదేశమున త్రి పుర సు ని గ్రంధములకు పలువురు ప్రముఖులు గురియగుచున్నారు. స్వాతంత్ర్యోద్యమమును అణచుటకును ప్రభుత్వమువారు కృతనిశ్చయులై పటుల సూచనలు తెలుపుచునే యున్నవి. రాజప్రతినిధిగా రప్పుడే శాసనోల్లంఘనవాది యుద్యమములను విరోధించి, లా-అర్దరులను కాపాడుటకు తగినపద్దతుల గైకొందుమని తెలిపియుంచుటకు మొదలుపెట్టిరి. ఇంతటనైనను మన నాయకులు తమ విభేదముల సమయకేవి గాని గాంధిమహాత్ముని నాయకత్వమున రాగల మహోద్యమమందు చేతులుగలిపి పనిచేసినచో ప్రజలెల్లరును, ముఖ్యముగా యువజనులు వారి ననుసరించి దాస్యవిమోచనకై ఎట్టిత్యాగమును గావించుటకైనను సంసిద్ధులు కాగలరు.

(సీ. వెం. శే.)

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 27-వ తేది సోమవారము

1. ధాన్యములు			
బియ్యములు ...			
మొదటిరకం ... ,, ర 45 కిలో ...	,, 13 8 0	13 4 0
నెల్లూరిది ,, డిటో 43	,, 13 8 0	14 0 0
... ,, డిటో 46	,, 16 0 0	17 0 0
... రా. 164 ... 1-కి	,, 11 0 0	13 0 0
... ,,	,, 19 0 0	20 0 0
2. ధాన్యము పప్పులు			
కందులు ... 1-కి ర 205	,, 16 0 0	10 7 0
పెసలు ,, డిటో	,, 17 0 0	19 0 0
సెనగలు ,, డిటో	,, 14 0 0	16 0 0
మినుములు ,, డిటో	,, 17 8 0	18 0 0
ఉలవలు ,, ర 195	,, 8 4 0	8 8 0
3. నూనెవస్తువులు			
నువ్వులనూనె ... 1-కి	,, 110 0 0	118 0 0
కొబ్బరి ... 1-కి	,, 14 0 0	19 0 0
... వెనక్కడ్డు ... 1-కి	,, 40 0 0	41-0-0
... ... 1-కి రూ.95	... 90	
ఆముదము ... 1-కి	99 0 0	102 0 0
4. చిల్లరవస్తువులు			
... ... 1-కి	100 0 0	105 0 0
... ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) ... 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, ... 1-కి	38 0 0	43 0 0
గుంటూరు ... ... 1-కి	రూ 40	45
బెల్లము ... 1-కి	రూ 38 0 0	49 0 0
... ... 1-కి	,, 28 15 0	24 3 0
చింతపండు ... 1-కి	,, 38 0 0	38 0 0
5. ఇనుము			
కట్టారకం ... 1-కి	,, 30 0 0	31 0 0
...	,, 24 0 0	26 0 0
...	,, 34 0 0	30 0 0
6. నూలు			
నెం 20 ...	రూ	7 12 0
నెం 6 ,, ...	,,	4 9 0
నెం 24 ,, ...	,,	5 10 6
నెం 40 ... 10 ...	,,	10 0 0
నెం 30½ ...	,,	6 14 0
నెం 40 ...	,,	8 14 0
నెం 6 ...	,,	4 8 0
44 ...	,,	5 2 6
7. లోహములు			
... 100 ... 1-కి	రూ 49 10 0	రూ 53 3 0
... ... 1-కి	,, 21 13 0	23 0 0
... 1-కి		18 6 0
... ... 1-కి	,, 244 0 0	246-0-0
... ... 1-కి	,, 329-0-0	331-0-0
8. రంగులు			
... ...		
... 1-... 300 ...		రూ 47 0 0
,, ... 1 ...		1 10 0
,, 14 ...		1 10 6
,, 28 ...		3 9 0
,, 56 ...		1 8 6
,, 1 ...		1 8 0
... (...)		8 4 0
... 3 ...		1 0 0
... 4		1 2 0

Printed and published by K Nageswara Rao, Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Cherty Street, Madras